శ్రీరస్తు

లవకుశ.

ఇది

శతావధానుల మాణిక్యశర్మగారిచే

రచియింపఁబడినది.

1000 ప్రతులు.

కోటమర్తి చినరఘుపతిరావుగారిచే

కాశీనాథ ముద్రాక్షరశాల యందు

ముద్రింపఁబడి

కె. యల్. యస్. సోమయాజులుగారిచే

ప్రకటింపఁబడియెను.

1923

దీని వెల 1-0-0.]

లవకుశ నాటకమున వచ్చుపాత్రల వివరము.

పురుషులు.

1. రాముడు.
2. అష్టావక్రుడు.
3. లక్ష్మణుడు.
4. భద్రుడు.
5. వాల్మీకి.
6. కుశుడు.
7. లవుడు.
8. భరతుడు.
9. శత్రుఘ్నుడు.
10. వశిష్ఠుడు.
11. ఈశ్వరుడు.
12. బ్రహ్మ.
13. భటుడు.
14. ఆంజనేయులు.
15. మహాంకాళిగాడు.
16. నూకాలుగాడు.
17. వాల్మీకిశిష్యుడు.
18. రుచికుడు.

స్త్రీలు.

1. వియోగదేవత.
2. సీత.
3. కళిక.
4. కృష్ణవేణి.

శ్రీరస్తు

లవకుశ.

చ. సకలసుఖంబులందుచు నిశేజంబు నెఱుఁగని మూఢులన్న నిం
దకుఁ భయమంది గర్భభర శేణంబున దక్షినజానకిన్ భయా
నకవనమందు డించి మునినాథులసత్కృప దండ్రిమించు బు
త్రకులనుగన్న భార్యను ముకుందంబున నేలిన రాము నెంచెదన్.

(నాంద్యంతమునఁ బూవులను సభమీఁదజల్లి)

సూత్రధారుఁడు—ఓహో! సకలశాస్త్రపారంగతులైన విదగ్ధ జనములచే నీసద స్సెట్లు శోభిల్లుచున్నదో. ఈమహాత్ములకు హృదయ రంజకమానటుల నొక్కరూపకమును బ్రదర్శించెదనుగాక (తెరవంక జూచి) ఓసీ! నాట్యలతా! ఒకసారియిటురమ్ము (ఆలోచించి) ఆ యేమిది! పలుకకున్న దే! నా భార్య నటి యెందుబోయియున్నది చెప్పుమా! ఓసీ రంగవల్లీ! ఏమి పలుకకున్నావు, యిప్పుడెందైన పనితగిలినదా యేమి!

నటి—(ప్రవేశించి) నాథా! యిదేవచ్చితి. ఆజ్ఞయేదో తెలుపుఁడు.

సూత్ర—ఓసీ నేను తొలుతపిలువగనే రాకపోయితివి. యెందుఁబోయి యెవరితో ముచ్చటించుచున్నావు. నీచర్యజూడ నాకను మానమగుచున్నది.

నటి—నేను వేఱొకపనిచేయుచుంటిని. ఆసమయమున మీరు పిలచితిరి. మీకు గోపమువచ్చునని భయపడి వేగవచ్చితి. ఇంతలోనె

యింతయనుమానమా! మగవారితమమనసును తామెనమ్మలేక ఆడు వారిపైనపవాదమారోపించి యధికారమును సేయుచుందురు.

సూత్రి—ఓసీ! మీస్త్రీలనునమ్మరాదు. శనగలదనుచు మినుములనివాదించెదరు. తప్పక నీపై నాకనుమానమే కలిగినది. ఏమి చెప్పెదవు.

నటి—నాథా! మీరిట్లు నాపై నిష్కారణ మనుమానించిన నేమిసేయుదును.

కం. అడవులదోలినదోలుడు
పడివడిపెనుమంటలోనఁ బడనో యుఁడు మీ
యడుగులసాక్షిగ నెఱుగను
చెడుగుపనులనమ్మవలయుఁ జిత్తమునందున్.

సూత్రి—భామినీ! మీస్త్రీలుపావకానులచే బరీక్షసేయఁదగి నవారు కానివాగ్మాత్రమున విశ్వసింపఁదగినవారుకారు.

నటి—ప్రాణేశ్వర! మీరునమ్మకున్న నేనేమిసేయుదానను. ఆనాఁడు లంకాపురచిరనివాసినియని తలంచి కేవలలోకమాత్రమైనసీతా మహాదేవినిఁగూర్చియే లోకులపవాద మొనరించినప్పుడు నాలెక్కయుం డునా! కావున మీరునన్నెన్ని పరీక్షలు చేసినను సరియేసిద్ధముగనున్న దాన నదియునాకు శ్రేయస్సునకనియే తలంచెదను. ఏమందురా.

గీ. మంచియో చెడ్డయోకాని మాట మీద
బడినయప్పుడు సత్యంబు ప్రబలునట్లు
చేసికొనవలె మృషయని చిత్తమందు
దలచి యశ్రద్ధచేసిన నిలచునఘము.

సూత్రి—అట్లులైన సరియే. రాముడు సీతను పరీక్షించినట్లే నేనునిన్నుఁబరీక్షచేసెద. కావున నేఁడు లవకుశ యను నుత్తరరామచరిత్రము నేయాడుదము. నీవుసీతాభూమికనుదాల్చిరమ్ము.

నటి—ఆర్యా! అట్టులైన నేకవి రచించిననాటకమును బ్రదర్శించుదమో తెలుపుఁడు.

సూత్రి—సంపూర్ణమహాభారతము సంపూర్ణరామాయణము శ్రీకృష్ణలీల మొదలగున నేకరూపకముల రచించి ప్రజానురాగమునం గాంచిన బ్రహ్మశ్రీ చక్రావధానుల మాణిక్యశర్మగారు రచించిన లవకుశ నాటకమును బ్రదర్శించుదము. కావున వేగ ఋతువర్ణనమును సేయుము.

నటి—చిత్తమట్టులే యభినుతించెదను

గీ. పుష్పితాశోకభూజంబు పొంత రామ
చంద్రితో గ్రీడసల్పెడు సకియ సీత
కంఠసుస్వర మనగల కంఠ మొకడు
పాడుచున్నది మధుమాస వాసరముల.

సూత్రి—చెలీ! చక్కగ భాషితివి కరమ్ము. పోవుదము.

(ఇద్దరునిష్క్రమించెదరు)

ఇది ప్రస్తావన

లవకుశ.

ప్రథమాంకము.

రంగము :—పుష్పోద్యానము.

[సీతారాములు ప్రవేశించెదరు]

రాము—దేవీ! జానకీ! దానివైపుజూడుమా!

చ. కలయగఁజూచి కొట్టకొనఁ గ్రాలెడు కోకిలతోడ నొప్పి వ
ర్తులమగు గున్నమావియదెఁ తోఁచెడుగాంచితె! మీఁదజందనం
బలదిన చైత్రలక్ష్మికుచ ఁ మట్టులమించుచునుండె నద్దిరా!
జలజభవప్రకల్పిత నిసర్గమనోహర మెంచశక్యమే.

సీత—ప్రాణేశ్వర! మీచేతఁ జక్కఁగవర్ణింపబడిన యీవనలక్ష్మి గర్భవతిసుఁడీ

రాము—ఔనదిసత్యమే. కోకిలాంగన వృక్షశిఖరాగ్రమునసుండుటచే నేనాసార్థక్యమును వ్యక్తీకరింపలేకపోయితిని. గర్భవతివగుటచే స్వానుభవము గనుక నీకాయూహచప్పునస్ఫురించినది. గర్భిణీస్త్రీలకది లక్షణమేకదా.

సీత—ప్రాణేశ్వరా! నేనట్టిఫలమును గాంచినపిమ్మట గదా ఆనందింపవలసినది.

రాము—ప్రియురాల! దైవమే యనుగ్రహింపగలఁడు. (చల్లగాలి సుఖముననుభవించి) అహా! దేవీ! యీగంధవహుఁడుమంగళశంసనమును జేయుచున్నాఁడుసుమీ.

చం. విరిసిన పుష్పమంజరుల విశ్రుత సౌరభమానియాని పు
ష్కరిణులశీకరంబులను చక్కఁగగైకొనిమించి సౌఖ్యసం
భరితమెలర్పఁగా మలయ మారుతుఁడల్లనవీచుచున్ శుభం
కరమగునీమనోరథము సత్ శకునంబును దీర్చెఁగంటివే.

సీత—ప్రాణేశ్వరా! నేనిదివఱకనేక కష్టములనలసియున్నదాననగుటచే నాకీశకునంబులన నమ్మకము లేదు. ఏమందురా!

చ. అడవుల కేఁగునాఁడు మరు దాఁగమనంబు సుసౌఖ్యమంచు బెం
పడఁగి ప్రదక్షిణార్చుల హు తాశనుఁడున్వెలుగొందె నాపదల్
తొడరవటంచు నెంచితిని దుష్టుఁడు రావణు చేతఁజిక్కి యా
వడువున గష్టముల్పడమె; బ్రహ్మవినిర్ణయ మెట్లుతప్పునా.

రాము—సాధ్వీ! అదిమనకు సుశకునమే యేమందువా.

కం. మనకార్యము రాక్షససం
హననంబైనందువలన నటుజరిగెఁగదా
వనితా! మనమాతరికా
ననకష్టము బడకవచ్చు నా! సుకృతంబుల్.

సీత—ఔనదినిజమే. ఆయంశమునటుంచుఁడు.

గీ. పరభృతంబులు హాయిగాఁ బాడుచుండ
శ్రుతులవేయుచు భసలసం తతులుదిరుఁగ
వలరుసెజ్జలగల్పింప నగకులంబు
జెలగి విహరింత మీవన సీమలందు.

రాము—అటులెచేయుదమురమ్ము. ప్రేయసీ! యీ వ్రేలుచున్న పూగుత్తినివిరచి నీకంచబంధమునలంకరింతునా!

సీత—వద్దు. వద్దు. నాకుబ్రియమైన యాగుళుచ్ఛమును విరచిన మీచేత నాశికను గోయించుకొనిన శూర్పణఖవలె మనలతామతల్లిక

గూడ శోభావిహీనయగును కదా! అగుటవలన నాయానందమునకు గొంతభంగము కలుగును.

రాము—అదినిజమే. అట్లయిన వేరొకపుష్పమును నీతురుమునం దురిమెదను (అట్లుచేసి) ప్రియురాలా! నీవిప్పుడు కేవలము వసంతలక్ష్మివలె నొప్పుచున్నావు సుమీ!

సీత—ప్రాణేశ్వర!

గీ. నయనపుష్పంబులును ముఖ । నళినములగ
నీలమేఘచ్ఛవులకోడఁ । గాలుమీరు
కేవలము చైత్రరూపంబు । గలిగి వెలయఁగ
నేనికవసంతలక్ష్మినే । క్రమ్మియుదురు.

రాము—ప్రేయసీ! అదియు నిజమే కాని

గీ. బలమధికమైనంటచే బెరుగు । తలలు కల్గి
ముదముగొల్పెడు నీమ్రోల్కి । మ్రొక్కెదను
నాఁడు నీవు లక్షింపఁగ । గోడనుమ్ము
నూరుతలలనుగల రావ । ణువిధమునఁ.

సీత—(రోషముతోఁ రామునిజూచి తలవంచి యూరకొనును.)

రాము—ప్రేయసీ! ఏమియుబలుకవు (మోమెత్తును.)

సీత—(చేయి తీసివైచును.)

రాము—దేవీ కోపమువచ్చినదా!

సీత—శరీరమును దహించుమాటలకుఁ గోపమేల?

రాము—చెలీ! యిందు నీకుఁగోపము రావలసిన యవసరము లేదు. అనేకశీర్షయగుటచే నీమత్తి మొక్కనట్లుపోల్చితిని.

సీత—ఆర్యా!

ఉ. మాయలమారికైక బ్రతి । మాలి దశాస్యునిరూపు గోడపై
వ్రాయఁగదమ్మచూతునని । ప్రార్థనసేయగ నేనెఱుఁగన

మ్మాయని వానిఁ బ్రేలొకఁడు మాత్రము వ్రాసితి నంతసేపు త
త్కాయముఁ బూర్తిచేసెనది తప్పుగ నన్నిటులాడఁ జెల్లునే.

రాము—ప్రాణవల్లభీ! అశతకంఠ రావణుని కైకవ్రాసినదని యెఱుంగనా! ప్రాణమువచ్చి మరలవిజృంభించిన నాశతకంఠుని నీవు త్రుంచుట నెఱుంగనా! కోపగింపకుము.

కం. పరిహాసంబొనరించితిఁ
దరుణీ! సకి యింతకిఁ గదగునే నాపై
గరుణింపు మెట్టులైనను
చుర చుర మనుచూడ్కిఁ గోలఁ జొన్పగతగునా!

సీత—దేవా! అరిఁగక సప్రియ

గీ. మాటిమాటికి మేలపుమాటలాడి
నన్నునుడికించునావు న్యాయమగునె
హృదయమెట్లున్నఁ బైమాట లీవిధముగఁ
బలుకనభిమానముండదే పడతికెపుడు.

రాము—ప్రియురాల! నేనివిషయమున నపచారము నే చేసితిని.

ఉ. నిమ్మనుబాహుపాశముల నిర్దయతన్ ననుగట్టివైచి కాం
చీమణిచేత నాయొడలు ఛిద్రముకానటుగొట్టి పంపుమా
భామిని! యెన్నఁడిట్టిబుజు వాక్యములాడను వాడఁగాను నీ
మోమునువిచ్చిచూచి నను ముచ్చటదీరగ నేలుకొంగదే.

సీత—ఓ స్వకార్యధురంధర! రామచంద్ర!

చ. అనసరమైనచో బురుషు లాత్మల నెన్నఁడులేని ప్రేమలన్
దవులఁగఁజేసికొంచు నెలఁతా! యికనాబ్రతుకెల్లనీవె కా
వవె! యనివేడుచుందురు [illegible] పైని కృతార్థతఁజెంది కాంతలన్
లవమును ప్రేమనెంచక గులాములపోలికఁ జూచువారెకా.

కావున మీమాటల కెవ్వరు సంతసింతురు.

రాము—ప్రియురాల! అంతమాత్రమునకింత కోపమా! పోనిమ్ము తప్పే చేసితినిగాక.

ఉ. తప్పుక్షమింపుమంటి నెగకే తాళికినీగతి నంటినంటి ని
న్నెప్పుడు నీవిధానవచికే యీషను నెమ్మదినై పుమాటినో
కప్పురగంధి! యీస్మరవికారమునోరువమోముదామరన్
విప్పి మనోరథంబును లకే భింగంగంజేయనె పుష్పకేయ్యాలన్.

కావున సుప్రసన్నురాలవుకమ్ము. నాజనని కౌసల్యాదేవియు మాసోదరి శాంతయు దాము సవనమహోత్సవమునకై పోవునప్పుడు గర్భవతివైయెనజానకి యేదికోరిన నాయమునభీష్టమును దీర్చుమని చెప్పినారు. కావున నీయభీష్టమును దెలిపెదవేని నెరవేర్చెదను.

సీత—ప్రాణేశ్వర! మీవంటిమహాత్ముని కిల్లాలనైన నాయభీష్టములకు గొఱంతియున్నదా! మీచరణసేవతప్ప నాకు వేఱుకోరికయేలేదు.

రాము—అదిసరియే. గర్భవతులకు గొంకేలుమండు. అదిగాక వేఱుకోరిక యున్న దెలుపుము.

సీత—జీవితేశ్వర! ప్రాయమువచ్చిన దాది మునిపత్నులతో సహవాసముచేసియుండుటచే మరలవారితో గొన్నిదినములు ముచ్చటగా గాలముగడుపవలెననియున్నది. అంతకుమించ వేఱుకోరికలేదు.

రాము—జీవితేశ్వరి! అందులకు సందియమేమి. ఉల్లోకకోర్కె నెరవేర్చెదరమ్ము. కొంతసేపాకేళావనినిజేరి విహరించి పిమ్మటం బురిలోనికిం బోవుదము. (ఇద్దరును నిష్క్రమించెదరు.)

2 వ రంగము—పుష్పవనప్రాంతము

వియోగదేవత—(ప్రవేశించి) జంతుహింసఁజేసి బ్రతుకవలసిన సింహవ్యాఘ్రాదులకు గోరులుంచినట్లే వియోగమును కలుగఁజేసి అందువలన సతీపతులకుఁ గలిగిన శోకరసమును ద్రావుచు బ్రతుకవలసిన నాకు సంకల్పసిద్ధిఁ గలుగు వరంబొకటి పరమేశ్వరుఁడు ప్రసాదించి యున్నాడు. అందుచే నా పట్టిన వెల్లబంగారమును ముట్టిన ముత్యమునగుచున్నది. సంయోగదేవతయైన నాచెల్లెలు వియోగదేవతనైన నేను చెప్పిన ట్లెల్లను నడచుచుండవలయును. కావున నేతలంచికొనిన నెంత ప్రేమానురాగముగల దంపతులనైన నెడబాసి చెరియొకయూరనుండఁబడవైచి కన్నీళ్లు విడిపించుచుందును. అప్పుడుకాని నాయాకలి తీరదు. నిరంతరము కన్నీళ్లవల్లనే నేను జీవింతును. కానినాకు వేరుతిండిలేకపోలేదా! మాచెల్లెలు సంయోగదేవత తలంచికొనిన నెట్టిదుస్సాధ్యమైన అంతఃపురములోనున్న గూడుచాటునైనను గహనములలోనున్న మగనాలికైన గలగలగా. అంతమాత్రముననే అత్యంతప్రేమను పూర్ణముగ కల్పించుటకు కలదుకదా. నాచెల్లెలికి విటకాడైన వలరాజు !! ఉట్టి వ్యాపకము యథకముగుట కేడనే పెరుగుటవిరుగుటకొరకేయని నేనా దంపతులనావహించి వియోగమునుఁ గలుగఁజేసి యెడబాటు నేర్పించుచు నావైపునుండి మగవారి కన్నీళ్లను యీవైపునుండి ఆడుదానికన్నీళ్లను ఆచేతో యీచేతో యీచేతో ఆచేతో అందిపుచ్చుకొనుచు నొక్కుచు క్కునైన గిలిందఁబడకుండఁ ద్రాగుచుండెదను. కాని మధ్యమధ్య పరుల యుచ్ఛిష్టిగాంచి యోర్వలేని వెకవనాకొడుకులు మాకేలాయమ్మా అని యేడ్చుచుండఁ జాలిఁదలఁచి వీరలకును యిదే బ్రతుకుగదా! అని మెచ్చినాలుగేసు కన్నీళ్లచుక్కలా దేవిడిగొట్టుముండకొడుకుల మొగాన చారవైచుచుందును. సీతారాములకామధ్య వియోగమునుఁ గలుగఁజేసి పదునాలుగేండ్లుందరని యేడ్పించి హాయిగా బ్రతికినాను. సీతారాము

లేకమైన తరువాత మిగులుచచ్చిన రాక్షసాంగనలకన్నీళ్ళు గొన్నాళ్ళు దాగిలినికాని ఆమొండిముండలాయేడ్పునుగూడమాని చావగామిగిలి నచచ్చువెధవలతోఁగూడి సుఖపడుచున్నారు. ఇకనేనెట్లు బ్రతికెదమరా యని ఆలోచించి పరమనీచులకన్నీళ్ళు తాగుటకాపోవక సీతారాములను యేడ్పించి బ్రతుకఁదలఁచి ఆమధ్యానొకనాఁడు రావణుని రూపమును గోడపైవ్రాయుమని కైకచేనడిగించితిని. కాని యాజానకివాని చరణాంగుష్ఠముతప్పనాతఁడెట్లుండునో యెరుంగనని కాలివ్రేలుమాత్రమే వ్రాసినది. తరువాత నాప్రభావమువలనఁ గైకచేదక్కినరూపమును పూర్తిచేయించితిని. అంతనారాముఁడునచ్చి యిదేమనని భార్య రావణునిరూపము నట్లువ్రాసినదనియు వానిపైమనసు తగిలెనేమో యనియుగైకచే బలికించితిని. తరువాత నాప్రీతిమనాప్రభావమువలన బాణముకలిగి రామునిపై విజృంభింప రాముడాశ్చర్యపడి సీతనడుగ మహాత్మా! నేనేపాపమెఱుంగననియె. అంత శ్రీరాముఁడు అట్లైననీవే వానిని వధింపుమన రాముని చేతిశరశరాసనముల నందికొని యాశక్తి కంఠరావణునిసంహరించి స్వామీ కైకమూఁబరావణాకారము గోడపై వ్రాయుమనవానికాలి వ్రేలుతప్పనే నన్యమెఱుంగనని అంతయువ్రాసితిని. కైకమూఁబ తరువాతఆకారము వ్రాసినదట. ప్రాణమెట్లువచ్చెనో నాకుఁ దెలియదు. అంగుష్ఠమును వ్రాసిన నపచారమును మన్నింపుఁడని ప్రార్థించ రాముఁడిష్టపడెను. అందుచేవారి నివిడదీయుట కప్పుడునుప్పడినదికాదు. కాని యెట్లైన నారొట్టివిరిగి నేతిదొప్పలోఁబడినది. ఏమందురా! అసురులకభయంబొసగిన భృగుపత్నిని నారాయణుండు శిరచ్ఛేదముఁజేసి దనుజులఁ దునుమాడెను. అందుపై భృగువు కోపించి నిర్ధాక్షిణ్యంబున నాపత్నినిఁజంపి నాకు భార్యావియోగదశకలిగించితివికావున నీవును భార్యావియోగ దశననుభవించుమని విష్ణుని శపించెను. ఆవిష్ణువేయిప్పుడు రాక్షససంహారణార్థమై రాముఁడైపుట్టినాఁడు. కనుక అరణ్యావాసవియో-

గ దశకాక మరల భార్యావియోగదుఃఖము రాముఁడనుభవింపవలసి యున్నది కావున జానకిపై నపవాదమును జనులలో విస్తరింపఁజేసి రామునినుండి సీతనెడబాపి వనములపాలుచేసి యిద్దరినియేడ్పించి వారి వారి కన్నీళ్ళకాలువలలో జలకమాడుచు హాయిగాద్రాగుచు బ్రతుకు దానను. నేనికపోయి సీతపై నపవాదమును విస్తరింపఁజేసెదనుగాక. (నిష్క్రమించును.)

లవకుశ.

ద్వితీయాంకము.

రంగము అయోధ్యాపురవీధి.

(కళికయను చాకలిది ప్రవేశించును)

కళికి — నా గ్రహచారం కాకపోతే! ఆపొగరబోతుకాపోతు మాగాడిద కాళ్ళిరగ్గొట్టాలా? యీమైలగుడ్డలమూటలన్నీ నానెత్తిమీద మజాలా! ఎక్కడా కాపోడి వొంగసేరు? ఎక్కడం మాసాకలోల్ల గాడ్దెడలు మేసేసోటు? మాగాడిదెల్లి పిరగసేరు మేసిందంట! కాయిడిబద్ద తీసుకొని కాలిరగమొడిశాడంట. ఈదిమొదలీదిలోని మైలగుడ్డల మూటలు మోయలేక సచ్చిపోతున్నాను నా మారాజా! అదిసరిగుండా, కూంతాలస్సమైతే మారాజా నాముక్కు దుష్టకర్రితీసుకొని సోడి దంటుశానిస్ట్టు సచ్చేనాప్పు బతికే బతుకూ యెరక్కుండా శాత్తాషు గుండా! యింక మాఅత్తమ్మున్నాది. మూరుమందిని నులిమిన మూకాలమ్మో అబద్దంలేమ. ఆయమ్మ కతిమేకాని కామోలు కాళ్ళురెండూ మడిమోయినాయి. లేకుంటే రాజా నన్ను సిఫురుకట్టదెబ్బలుకొట్టకుండా వూరుకోనేదేనా. ఆజూంకారము ఆపెతాపము ఆపెబుత్తము ఆహూోరు ఆగబగబమే మారాణీకైనా వున్నదా! ఆఅగ్గికాడ నోనుకాగా కాపురం చేస్తున్నాగాని మరోతె సచ్చిపోదూ! నోనేమన్నా అంటే నాపతిరర్రి తాదరమానికి లోటగుతాదని నోరుమూసుకొంటాను. ఓలమ్మో! నోనాచ్చిసాలాసేప్పైంది. నోనెర్రిగానుంటానని నామగనికి నామీద ఊ, అనుమానం నోనింటికెల్లగానేఅటుసూసియిటుసూసి జుట్టునలిగిందే యేమట్ట మాసిందేయె అని ఊ పరీచ్ఛలెక్కతీస్తాడు. ఆమీద అత్తమ్మ ఓచమి

దేస్తావ్. ఆజాయిని నాకు కావాలిసినన్ని కాయిడీమద్దదెబ్బలు. అచలే యీాబకుచోడుగందా. నామగడు ఆపైని తెల్లసిల్లుతాగితే ఒల్లెఱురగడు. మారాజా! నామరిదోడున్నాడు. బాబూ ఆడుజూదగాడు. నేలేకుండా చూసి వుద్దోగత్తులియి మంచిమంచి జరీగుడ్డలుంటె అయికాసేసి జూద మాడుతాడు. లెక్కపెకారంఅప్పగించలేక నోనుసచ్చిపోదాను. యీాలా టికాపురంసేయలేక మాడిపోతున్నా. మారాజా! నాలోనే యేంయే డిస్తేయేముంది మీరంతా ఆక్చేపాంరా తీర్చేవారా. తీర్తే అదుగోనీకూ ఆడికీ రంకులంజాఅని మెడగుళ్ళిరగ మొడుస్తాడు కాని మతిమాలిననా మగడల్లా అన్నాడని రంకుదాననుకొనెరుసుండీ. నాగొప్పనోనుచెప్పుకో నడంకాదు. యీారపతివ్రతను అనిపేరుమొశాను. ఏమనుకొన్నారో చాకలి కలి కంటె పోకిరీలంజకొడుకులంతా యేంసీవాళ్లేస్తానో అనినేనీ యీాది నోస్తూంటే ఆయీాదిని పారిపోతారు. ఓలి బోబో నామగడొస్తు న్నాడు. పొద్దోయిందనికామోసు. (బట్టలమూట నెత్తికొనును)

(మహంకాలి నూకాలు కర్రలతో బ్రవేశించును)

మహం—ఒలేయి! ఓలి కలికీ!! ఆగు. ఆగు. నీతస్సాజెంపా! ఎక్కడికే యెల్తావు.

కళిక—ఇంటికెల్తున్నా.

మహం—ఓరింటికి.

కళిక—మనింటికే.

మహం—ఏంటి మనమంటూన్నావు. సంపేస్తా. యింతసేపేమొగుడుతో ఊసులాడుసున్నావు.

కళి—అయ్యోదేముడా! అగ్గింతోగు నోనాలంటిపని సేయుగా యేనాడైనా సూశావా!

మహం—ఛీ! యెదవలంజ సెప్పుయెవడితోనున్నావో? లేకుంటే సంపేస్తా ఆ! ఆచచ్చెదవననుకొన్నావా యేంటి (కొట్టును)

కళిక—ఓలమ్మారాజో! కొట్టకు దేవుడో!! నీకుంపుణ్యముంటుం దయ్యా !!! నోనేపాపమెరుగను సామి! (ఏడ్చును)

నూకా—(మహాంకాళిని పట్టుకొని) మహాంకాళి నీకిదెంయి కేటు కాలమురా! పగడంవంటి పడుచుపిల్లని ఆలాకొట్టుతావు.

మహా—ఓరీ మొదవ. నీబుద్ధికూడా మారిపోయిందంటరా. నా ఆలినిసూస్తే నీసిగ్గోయ్యా.

నూకా—అదేందిరోయి ఆలాగంటున్నావోయి.

మహా—ఏలాగనమన్నావు. నాఆలి నీకళ్ళకు పగడంవంటి పడుసుపిల్లై గాదా? నీకళ్ళుకూడా కాలిపోయినాయిరా.

నూకా—ఛీ ఛీ మొదవా ఆలాఅనకా. నాకుసెల్లెలు. నేరంలేందే కొట్టొద్దన్నాను.

మహా—ఇదిగో అద్దే నేబద్దన్నది. అడ్డమైన లంజకొడుకూ ఆడదానుబచ్చె మే.

కళిక—ఇదిగో నేను సత్తెప్రమానాగా సూరునిసాచ్చిగా నోనే దోసముయెరుగను. మారాజా నన్నుసాపకు.

మహా—అయితే యెజామానియె మట్టలకొచ్చావు. యేయేసోట దిరిగావు. సంసారికిది లచ్చనమేనా. లంజాచావు. (కొట్టును) చావు.

కళిక—ఓయి మారాజా సంపకు. నోనేపాపమెరుగను. అగ్గిముట్టుతా. సందార్నిమునుకుతా. పాముచుబడదా. నోనేదోసముయెరుగను.

మహా—ఛీ! లంజా! యికనీయిచ్చొచ్చిన కాడికిపో. నీసేతికూడునోమతిన్ను. పోయెక్కడికి మోతావో. నాబట్టలన్నీ ఒప్పగించిపో. మాదరచోదా. (కొట్టును)

భద్రుడు—(ప్రవేశించి) ఓరిచాకలి అదేమిరా దానినట్లుకొట్టెదవు.

ద్వితీయాంకము

మహాం—బాబూ పొద్దుపొక పేల బట్టలప్పగించావొత్తానని వైలు దేరొచ్చేసింది. ఇప్పుడు జాముపొద్దెక్కిందిగదా. యింతయిరగ బొటులో ఆడిత్రోటీ యింటిత్రోటీ యెర్రిగా నుంటానని యిచ్చకాలు మచ్చికలు ఆడుసుంటేవోను సైస్తానా. దీని సేతికూడు తింటానా. నాగతినాదె. దీనిగతి దీనిదే. యీలంజ నేలతానా బాబూ.

కరక—మారాజా! అగ్గిముట్టుకొని పెమానం సేస్తా బాబూ నా నేదోసమూ యెరుగను.

భర్తి—ఓసీ దీనివలన దోషమున్నట్లుగుపడదు. కొట్టకవోలు కొనుము.

మహా—పోపోనయ్యా కబురుసెప్పావు. అన్నాళ్ళులంకలోను న్న సీతామ్మను యెర్రిరాముడుకాగా యేలుకొన్నాడు. కాని నోనేల తానుకొన్నానా యేంటి? పో! పో!

భర్తి—(చెవులుమూసుకొని) పాపము శమించుగాక!! ఓరీనోరు మూయుము. ఇకనొక్కసారి ఆమాటబలికితివేని నీనాలుక గోసెదను. (కత్తిదీయును)

మహా—మారాజా! దండాలు రచ్చించును. (నమస్కరించును)

భర్తి—ఓరీ నీవు నోరెత్తక మాయింటికిరమ్ము. మీతగవులు నేదీర్చెదను.

మహాం—శిత్తం బాబయ్యా (అందరు నిష్క్రమించెదరు)

---

2 రంగము సభాభవనము.

(రాముడు అష్టావక్రుడును ప్రవేశించెదరు).

రాము—ఆర్యా! అష్టావక్రమునీంద్రా!! మా బావ ఋష్యశృంగుడును మాసోదరి శాంతమ్మయు విఘ్నము లేకుండ యజ్ఞమును బూర్తి చేసినారా!

అష్టా—రామచంద్రా! ఆదంపతులయజ్ఞమమోఘముగా జరిగినది.

రాము—ఆర్యా! ఆమహోత్సవసమయమున మమ్ము నేమైనం దలంచినారా.

అష్టా—రామచంద్రా! నీవంటి మహాత్ము నేలతలంపకుందురు. మా చెల్లెలు వైదేహి గర్భవతి యగుటచే నామెసహాయార్థము పంపబడిన రామచంద్రుడును రాలేదని పలుసార్లు తలంచిరి. మఱియు మా చెల్లెలు సీత వీరమాతయగునని దీవించినానని చెప్పుమనియెను.

రాము—అట్టులైన మహాత్ములచే ననుగ్రహింపబడితిని.

గీ. అనృతమాడని మునిచంద్రు ♦ డనినపలుకు
భావిఫలసూచకంబయి ♦ పరిఢవిల్లు
నారునూరైనగాని యా ♦ ర్యవరులనిన
మాటజెల్లగవలెను ము ♦ మ్మాటికి లరు.

అష్టా—అంతియేకాదు. గర్భవతియగుజానకి యేదికోరినను ముఖ్యముగ నెరవేర్పుమని యరుంధతీదేవియు మీతల్లులును సోదరి శాంతమ్మయు మీతో బరిపరివిధముల జెప్పుమనిరి.

రాము—వారియానతి శిరసావహించెదను.

అష్టా—మీబావగారు దేవియైన సీతమ్మతో నిట్లు చెప్పుమనియె. ఓపలేనిదానవగుటచే నిన్ను దానొనరించు జన్నమునకై తీసికొనిరాలేదనియు బుత్రినెత్తుకొనిన నిన్ను ద్వరలో వచ్చి చూచి సంతోషింతుననియు జెప్పుమనియె.

రాము—భగవంతుని యాశీర్వచనమున నట్లేయగుగాక.

అష్టా—కులగురువైన వశిష్టునివాక్యముల నాలకింపుము.

గీ. జన్నమునుగనంగ ♦ జనినవారెల్లరు
వసుధ నేలక్రొత్త ♦ వాడవీవు
పిల్లతనము, ప్రజల ♦ జల్లగనవలె
సద్యశోధనంబె ♦ శాశ్వతంబు.

రాము—మహాత్ములైన గురువులమాట నతిక్రమింతునా.

గీ. ఆత్మసౌఖ్యంబు పోయిన నఖిలకష్ట
ములకు బాల్పడినను కల్మి దొలఁగినను
ప్రియసతీమణి వైదేహి విడచినను
జనుల సంతోషపఱచెద మునులు మెచ్చ.

అష్టా—అశ్లీలము ప్రతిహతమగుగాక! రామచంద్ర!! అట్టివాడవగుటకనే నీవు రఘుకులదీపకుడవని ఖ్యాతినిగాంచినావు. నీకు భద్రమగుగాక నేనుపోయివచ్చెదను. శెలవొసంగుడు.

రాము—చిత్తము. పూజ్యులకు నావందనసహస్రములని చెప్పుడు.

అష్టా—చిత్తము (నిష్క్రమించును)

భద్రుడు—(ప్రవేశించి తిరిగి పోవఁబ్రయత్నించును)

రాము—ఓయి భద్రుడా! వచ్చి తిరిగిపోయెద వేల? రమ్ము.

భద్రు—మహారాజ! రామభద్ర—(సందేహించుచు) జయము. జయము.

రాము—ఓయి! సందేహింపకుము. నీవు మాతండ్రిగారి యనుచరుడవగుటచే రామభద్రా యనిపిలచినను తప్పులేదు. సకలదేశముల సంచరించివచ్చితివికదా! విశేషములేమి.

భద్రు—(తనలో) అక్కటా! నేనెంత పాపుడను. లోకమాతయైన జానకీదేవిపైబడిన లోకాపవాదమును నానోటనుండి వెలువడవలసి వచ్చెనుగదా. చెప్పిన ప్రమాదమును చెప్పకున్న నపవాదమును రాజద్రోహమును ఘటిల్లును. ఎట్లైన జెప్పియే తీరవలెను. (ప్రకాశముగ) దేవా! రామచంద్ర!! రామరాజ్యము దశరథరాజ్యమును మఱపించుచున్నదని పౌరులును జానపదులును పలువిధముల స్తోత్రము సేయుచున్నారు.

రాము—ఓయీ! నిన్ను స్తోత్రముల మాటనడుగలేదు. ఎప్పటి కేదియుచితమో యట్లు కాలానుగుణ్యముగ స్తోత్రము సేయుట పౌరులకు

సహజముగా నాయందేదైన దోషమారోపించినారేమో యెఱింగించితివే
ని దానిని సవరించుకొనెదను.

భద్రు—మహారాజా (కన్నులనీరు పెట్టుకొనును)

రాము—భద్రుడా! మాటచెప్పుటకు ముందుగనే దుఃఖపడి
యెద వేల? అదేదో చెప్పరానిదైనను సందేహింపక చెప్పివేయుము.

భద్రు—దేవా! ఏమనిచెప్పుదును (చెవిలోనేదియో చెప్పును)

రాము—(నిట్టూర్పుతో) అన్నన్నా!! యీమాటనాహృదయ
మునకు వజ్రాయుధపు పోటువలెనున్నదికదా హాజానకీ! (మూర్ఛిల్లును)

భద్రు—అక్కటా! యీమహారాజును నాపాపిష్టిమాటచే గూ
ల్చితినికదా! దేవా! రామచంద్ర! ఊరడిల్లుమూరడిల్లుము.

రాము—(లేచి) హా! సర్వేశ్వరా!!

గీ. ఆలి యొరుపాటుమాటడ నెప్పటాము
వహ్నిలోదోసినిర్మల నరచినాము
కర్మవశమున గొల్లింటి కలుషమనవి
సంతరింపక క్రమముగ నలముకొనియె.

హాజగదీశ్వర! లోకబాంధవ! యేలుతు నేనాతయనుమానించితి
నో అంతకు బదిరెట్లాలపవాద విస్తరిల్లినది. ఓసర్వసాక్షులార! ఓప్రభాకర
నిశాకరాదిగ్రహసంచయములార! భూమ్యాకాశాది పంచభూతంబులా
ర! ఎవరెంతదాచినను మీకెఱుగని యంశము భూమిలోనుండదుకదా!
నాయర్ధాంగియందు దోషమున్నదో లేదో మీకెఱుంగరా? ఆనాడగ్ని
ప్రవేశమును సేయింపజూతాశనుడు స్వయముగ జానకినిదెచ్చి యీమె
భువనపావని నిర్దోషి యని నన్నేలుకొనుమని చెప్పుచుండమీకెఱుంగ
రా! ఇతరుని వశమున గొలదికాలమున్నదని ప్రజలామెను దోషిగా
భావించుటధర్మమా! మీరందరు లోకులకిదితగదని బుద్ధిచెప్పరాదా!
అక్కటా! యికేమిసేయుదు? నాకేదిదిక్కు? ఓఆకాశమా! నీవైన నీర
వ్వసేయువాండ్రి నోరుమూయింపరాదా!

(తెరలో) "లోకులు సత్యమెఱిగిపలుకరు. అయినను లోకాపవాదమును ప్రాజ్ఞులు తొలగించికొందురు" ఏమీ! లోకాపవాదమును తీర్చికొనుటయే యుక్తమనుచున్నారా! అదియే వేదవిహితమైనచో నటులే చేసెదను. ఓహో! పరమేష్ఠి! వివిధాంశములకొకమార్గము లేదా!

సీ. శృతులకంటెనునధిక శుద్ధిగాంచెనే
ఘనగాకిలోకుల పలుకులిపుడు
అనలునికంటెను హ్యాపతికంటెను
సత్యముచెలుపునే జనులనుడులు
పంచభూతముల సాక్ష్యముకన్న మిన్నయే
పామరజనుల దుర్భాషణములు
సాయమీస్త్రీలవాక్య సరిశిక్షించెనే
కలుషంబులాడు లోకులపలుకులు
గీ. ఇట్టివిధమైనధర్మంబు దేలకలిగె
నికశృతులేల? శిక్షయేల? యిరుడదేల?
పంచభూతములేల? యీ పలుగులాడు
మాటలేధర్మశాస్త్రమై మహినివెలయు!

కావున జానకిని విడచివైచెదను!

భద్రు—స్వామీ యీకాకులకూతలకా లోకమాతను సీతను విడుచుట!

రాము—భద్రుడా! లోకాపవాదము కడుచెడ్డది. దానిని ధర్మశాస్త్రములుసైత మధిగమింపజాలవు. కావున నీకీవదంతిమాపుకొనుటకు ప్రయత్నింపవలసినదే. కావున నీవుపోయి మాలక్ష్మణునిటకు దోడ్కొనిరమ్ము. పొమ్ము.

భద్రు—అన్నన్నా! ఎంతగతిపట్టినదిదైవమా! స్వామి! మీకెఱుంగని ధర్మములు లేవుకదా.

రాము—భద్రా! ప్రాణములుపోయినకట్టైను ధర్మముదేల నీవు నేచెప్పినట్లుచేయుము.

భద్రు—చిత్తము (నిష్క్రమించును.)

రాము—హా రామా! ఎంతసిగ్గుమాలినవాడవురా.

సీ. నీదైతపై నప । వాదమున్నదటంచు
విని నంత ప్రాణము । ల్విడువ వేల ?
నీమనోహరి సీత । నీతిలేనిదటంచు
జనులాడ వినియును । చావ వేల ?
నీప్రాణపద ధర । ణీకుమారిక గన్వ
పాలుగా నసువుల । బాయ వేల ?
నీభార్య సీత దు । ర్నీతిపరులనోట
బడ మేనిపైగాంతు । బడగ నేల ?

గీ. సిగ్గులేదొకో ? సతుల । శ్రీ దలపవో ?
జ్ఞానమానాభిమానముల్ । కలుగవొకో ?
మొండిప్రాణాలునీమేని । నుండిపోవొ
రాముడా !! చెప్పుమాయథా । ర్థంబుగాను

హాజానకీ! నీకెంతగతిపట్టుచున్నదే ఆహా! సీతా! మన్మనః ప్రీతా!

గీ. నీకతంబున జనులుసు । శ్లోకులైరి
నీ యెడలవారిమాటలా । నీతిదప్పె
లోకములనెల్ల నేలెడు । నీకె యకట
కష్టములువచ్చునన వింత । కాదెసీత

లక్ష్మణుడు—(ప్రవేశించి) అన్నయ్యా ! మీముఖారవిందము శోభావిహీనమై కనుపట్టుచున్నదే! ఏమికారణము

రాము—తమ్ముడా ! లక్ష్మణ ! ఈరామునకింక శోభయను మాట పుట్టదోయి.

చం. అలరులు లేనిచెట్టువలె కాంతులులేని ప్రభాకరుడనా
కళలదొలంగినట్టి నిశికాంతుడనంగను వీతతేజుఁడా
జ్వాలనునిభంగి ప్రాణపద వస్తువు బాయగనున్న నాకు శో
భలుసుఖముల్ ముదంబుసుధృవంబుగ జొప్పడు నయ్యలక్ష్మణా!

లక్ష్మ——ఆహా! అన్నయ్యా! ఇదేమి విపరీతవాక్యములాడుచున్నావు. సీతాసావిత్రి సవిత్రులకు దేహకాంతులు స్వభావసిద్ధములైనట్టులే నిశోభ అనుపమానమై ప్రకాశించుగాక! మీరింతదైన్యముతో బలుకుటకు నాకుగారణముకాన రాకున్నది. వేగ జెప్పుమా

రాము——హా తమ్ముడా! చెప్పుట కేమున్నదోయి. వినుము.

చ. పలుకులు గన్న సేతురవి భావముతో జనకాత్మజాత న
గ్నుల బడద్రోసి దివ్యులు మును ల్పరిశుద్ధయటంచుమెచ్చి పూ
వ్వులగురిసియంగ జేకొనను పుణ్యయటంచును నట్టిదాని లో
కులు కలుషాత్మురాలనుచు గొంకక యాడిచేసెదమ్ముడా!

లక్ష్మ——ఏమీ! అలాగునా! (క్రోధముతో) ఓరోరి యవీక వాచాటలార మహాపాపులార!

ఉ. ఎవ్వతెసత్ప్రభావమహిమ నీ సచరాచరకోటిపుట్టెనో
యెవ్వతెచల్లగాగనిన నాతియులక్ష్మి జెలంగుచుండురో
యెవ్వతె తీవ్రతగ్గనిన నెల్లజగంబులుమాడి పోవునో
యవ్వనజాక్షి సీత కలుషాత్మ యనాగను నోరుక్రొవ్వనే

రాము——తమ్ముడా! లోకులపై నేలయాగ్రహించెదవు. ఇదినా ప్రారబ్ధముసుమి!

గీ. ధరణి యే దేవి గనిపవి త్రతనుగాంచె
వహ్నియేసతిస్పృశియింప ధన్యమయ్యె
నట్టిసుచరిత్ర సీతకే యపయశమట
కటకటా నిప్పునీళ్లను గడగవలసె

లక్ష్మ—అన్నయ్యా! ఆపాపాత్ములపై నాగ్రహము జెందకుండ బూజింప వలయునా!

ఉ. ఏకలుషాత్ములేకృపను । లేశమలింగితమింతలేక సు
శ్లోకను లోకమాతను వ । సుంధరపుత్రిక పాపియాచు బ
ల్గాకులరీతిబల్కిరొ చ । లంబునవారల మస్తకంబుల
న్నీకరవాలధార వధి । యించెదొ లించెద నామొరవ్వలన్

రాము—తమ్ముడా! శాంతింపుము. లోకులకంత దూరదృష్టితో బనిలేదు.

గీ. అనృతమైనను లోకోక్తి । ననుసరించి
మనముచరియింపవలెను కా । వునను సీత
నడవులకు బంపివేయుటె । యవసరంబు
భార్యయనిలోన సంకోచ । పడగరాదు

లక్ష్మ—హాతల్లి! వైదేహీ! నీకెంతదురవస్థ పుట్టినదమ్మా!

ఉ. మొన్నటిదాక నాకటికి । బొమ్మకుచు గంటికి నిద్రలేకయు
న్నన్నటిపుత్రికారసువన సీమరఘూత్తమ ప్రాణనాథ! ఆ
పన్నశరణ్యా నాచెరను । బాపవెయుమను దల్లడిల్లు నీ
కన్నుల నీరుదైపకృప । నిట్టుల గ్రిమ్మర బ్రాప్తమయ్యెనే

హాలోకమాతా! సీతా! నీకుమరలవనవాసమా! హావినజాల !! వినజాల !! మనజాల !! (ఏడ్చును)

రాము—తమ్ముడా! ఎందులకేడ్చెదవోయి. దైవనిర్ణయ మెవ్వరికైన దాటతరమా.

లక్ష్మ—అన్నయ్యా! పరేంగితములేని పామరజనుల పలుగుకూతల బాటించేసి ఆదశరథవంశభవనదీపికను ఆపుణ్యశీలను మరలగానల పాలుసేతువా! అయ్యో! యిదెక్కడిధర్మము. పలుగాకులమాటలనను సరించి ప్రవర్తించినవారికి జీవయాత్రదుర్లభముకదా! భయపడి యో

కన్నుకుట్టియో శ్వానమఱచినదని సామ్రాజ్యభూషణమైన మణికిరీటము ను దీసియవలపారవైచెదరా. ధర్మాధర్మములు లేవా? ఉచితానుచితములు లేవా? జగత్ప్రసిద్ధమైన అగ్నిప్రవేశముగాంచి హుతాశనాదిదివ్యులచేతను సంయమీంద్రులచేతను గగనవాణిచేతను జానకిపరిశుద్ధురాలు పుణ్యశీల అనిసన్నుతులుగాంచలేదా. ఈకాకులకూతల కర్థముచేసి పాటింతువా అన్నయ్యా.

గీ. అగ్నిహోత్రమునకుజడక లంకెనన్న
నాత్మవిశ్వాసపాత్రమో కలంకెసుమ్ము
సీతకీనిందయనుచు వకచింపరాదు
మాటనమ్ముటనీవెఱ్ఱి కమారుమన్న.

రాము—తమ్ముడా! ఎందులకీ పామరత్వము. ఈవిషయమున నేనేమొక తెలివితక్కువపని చేసియున్నాను. ఏమందువా? లంకలో జానకి అగ్నిప్రవేశమైనను అయోధ్యకువచ్చిన పిమ్మట నానారాజమండలిని ఆహ్వానముజేసి పౌరులసమక్షమున మరలనగ్నిప్రవేశముగాంచిన లోకులీనిందను వేయలేకపోదురు. ఆలంకలో అగ్నిప్రవేశమేజరిగినదో యేమిజరిగెనో పౌరులంతదూరదృష్టితో నాలోచించుటకవసరమేమున్నది. చిరకాలము సీతరావణునిసన్నిధనుండెగదా! ఆరావణుడతిదుష్టుడుకదా! అపవిత్రురాలుకాకున్నదాయని యొక్కటేఆలోచించినారుకాని లోకులు తొలుతజరిగినపరీక్ష విషయమాలోచింపరు. మనవంశకీర్తి యిక్ష్వాకున పూర్వమునుండియు నిష్కళంకమైనది. అట్టికీర్తిని రావణుడెత్తికొనిపోయినభార్యను రాముడు తెచ్చియేలుకొనుచున్నాడని అపకీర్తినిగడించి నేను కళంకముచేసినవాడనగుదును. కావున నీయపవాదమాయువరకు నేను జానకిని—(ఏడ్చును).

లక్ష్మ—(అన్ననుపట్టుకొని)అన్నయ్యా! ఊరడిల్లుము

రాము—(విచారముతో)హాభగవతీ అరుంధతీదేవి! భగవాను

లార! వశిష్ఠవిశ్వామిత్రులార! దేవివసుంధరా! ఓజనకమహారాజా! తల్లీ కౌసల్యాదేవీ! ఆత్మతుల్యుఁడా హనుమంతా! ప్రియసఖా సుగ్రీవమహోపకారీ విభీషణా! త్రిజటా సీతాప్రియసఖీ యీరామహతకుఁడుమిమ్ము దరవంచించినాఁడు. యేమంముఁబామీరెల్లరుకష్టించిచేసినపనికి యీరాముఁడు మరల విఘాతము సేయుచున్నాఁడు. యేదేవినిమీరు మనఃపూర్వకముగ లోకమాతయని తలంచితిరో యాసాధ్వి సీతనిప్పు డడవులపాలు సేయుచున్నాను. హా మైథిలి సీతా (మూర్ఛబడును.)

లక్ష్మ—అన్నయ్యా! లెమ్ము మనము దుఃఖములకొఱకె పుట్టితిమికాని సుఖములకొఱకుగాదు. విచారింపకుము లెమ్ము.

రాము—(స్మృతికలిగిలేచి) హాతమ్ముఁడా! యీస్త్రీహంతకునకుదిరిగిప్రాణములు వచ్చినట్లుల చేసితివిరా! హావ్యర్థుఁడను కదా

గీ. ఇఁకుమలను కొఱంత లేకుండఁ గుడుపుకొఱకె
సీతపాలిఁటి మృత్యువై చెలఁగునాఁడు
మొండిప్రాణములీమేని నుండిపోక
మరల జేరును నాదైన దుఃతమునను

తమ్ముఁడా! సీతయందలి ప్రేమానుబంధమును బూర్తిగాద్రెంచి వేసికొన్నాను. కఠినతముఁడనైతిని. నాహృదయమునునులోహముగమార్చి వేసితిని. కావున నీవు రేపటియుదయముననే సీతనుగొంపోయి వాల్మీకి మున్యాశ్రమసమీపభూమిని విడచిరమ్ము. యింతకుమున్నే జానకీతపోవనముల జూడఁగోరికయున్నదని నన్నుఁగోరినది. ఆకారణము గూడ సమంజసముగనుండును.

లక్ష్మ—హాసర్వజ్ఞే (క్రిందఁజతికిలబడి)

ఉ. ఎంతటికౄరకర్ముఁడనో యీగతిబుణ్యచరిత్రసీత దు
ర్వాంతభయంకరాటవుల యందునఁడింపుమటంచు రామభూ
కాంతుఁడు నన్ను నేర్పఱచె గట్టా! సహింపఁగఁజాలనిట్టి లీ
హాంతకసిద్ధమౌను హృదయంబుదహించెను వహ్ని లేక యే

అన్నయ్యా నీవెంతచెప్పినను అట్టిదారుణకర్మను నేనెడిగట్టజాల. నన్ను రక్షించి యీకర్మనుమానుము. పరమపావనియైన సీత కేడ కళంక మేడ, దురాత్ములపలుగుకూతలబాటించి నిండుచూలాలిని వనముల పాలు సేతువా

రాము.—తమ్ముడా! రాజ్యభారమును వహించి ధర్మాధర్మముల బరిశీలించు నేనే యీరవ్వకు దలయొగ్గిన దుర్గతులు కలుగవా! కావున నామాట విని నడవుల విడిచిరమ్ము. ప్రజల యనుమతిని రాజ్యము సేయు టుచితము. ప్రజలకంటె భార్య యెక్కువదికాదు. ఈ మనస్తాపము సహింపలేక సీత ప్రాణములఁ విడచుగాక! అపకీర్తినందుట మన వంశజులకు మేలుకాదు. నీవు దయారసమును విడచి యెట్లులైన విడచిరమ్ము. పొమ్ము.

లక్ష్మ.—హా! హతాశుడను అదృష్టహీనుడను కదా! ఓయీ హనుమంత ప్రియసఖ.

ఉ. రావణు శక్తిచేత రణరంగమునన్ బడి చావకుండ సం
జీవిని దెచ్చి క్రమ్మర సజీవితుగా నొనరించినాడ వో
పావని! యిప్పు డీగతిని భవ్యచరిత్రను సీత గానలన్
బో విడనాడు హంతకుడ మూలమునై తిని నీకతంబునన్.

అన్నయ్యా! నేనట్టి భయంకరకృత్యము సేయజాల. మీరామాట బలుకగనే నాదేహమునుండి ప్రాణములే పోయినవి. మీరీవిషయమై కొంచెము నిదానించుడు. రాముడు మహాసాధ్విని జానకిని నిండుచూలాలి నడవుల పాలుచేసిన కఠినుడని యందురు.

రాము.—తమ్ముడా! నాయందు విశ్వాసము కలదేని నాయాజ్ఞ నెరవేర్పుము. లేకున్న లోకులు నన్నెంత నిందించినను నేనే పోయి విడిచివచ్చెదను. నాకిక వేయిమాటల జెప్పకుము. నే నిప్పుడు కఠినమునే వహించినాను.

లక్ష్మ.—చిత్తము. (ఇద్దరు నిష్క్రమించెదరు.)

లవకుశ.

తృతీయాంకము.

రంగము—అరణ్యము.

[సీతా లక్ష్మణులు ప్రవేశించెదరు.]

లక్ష్మ—(తనలో) అన్నన్నా! రానున్న యాపద సుంతయుఁ నెఱుంగక యీవైదేహి తపోవనములఁ జూడఁబోవుచున్నానని యెంతో సంతోషించుచున్నదో?

సీత—లక్ష్మణా! పరమపూజ్యులైన మహర్షుల సందర్శనమునకు బోవుచున్నను నీ ముఖమండలమున దైన్యమే యొప్పుచున్నది కదా! కారణమేమోయి. లక్ష్మణా! సురవధార్థమై పోయిన శత్రుఘ్నున కేదేని కీడు మూడలేదు కద!

లక్ష్మ—అమ్మా! శత్రుఘ్నుడు క్షేమముగనే యున్నవాఁడు.

సీత—నాయనా! లక్ష్మణా! మనము బయలుదేరినది మొదలు దుశ్శకునములే పొడకట్టుచున్నవి. అందువలన నామనసు చలించుచున్నదోయి. అల్లదే చూచితివా?

చ. పతినిడనాడ గన్నుగవ ఁ బాష్పజలంబుల గార్చి యేడ్చు మో
 పితవలె జక్రవాకి వగ ఁ జే దపియించుచు జెల్లు బుట్టలన్
 మతిచెడి దిక్కుకై యరయు ఁ మాడ్కి జరింపగ జొచ్చె దీని దు
 స్థితి దిలకింప నామనసు ఁ జిందర వందర యయ్యె లక్ష్మణా.

అన్నన్నా పూజ్యుల సందర్శనమునకు బోవునప్పు డిట్టి యమంగళములు కనులబడరాదు కదా!

లక్ష్మ—అదియేకదా ! సృష్టిలోని వైచిత్ర్యము. ఇది దివ్యతేజోమయంబైన పవలుకదా? యని సంతోషించెదము. కాని నాలుగు గడియలలో కష్టమున కాకరమైన కారుచీకటి యలముకొనునని యాలోచించముకదా! ఆపత్సముద్రమున మునింగియున్నపుడు సుఖ మెప్పుడు వచ్చునా యని తపింతుము. కాని సుఖపడుచున్న వేళ అయ్యో కష్టమువచ్చునేమో యని భయపడము. అది ప్రాపంచిక స్వభావము.

సీ. ఆచోట సంప్రాప్తమైన । సుఖంబునఁ
గేరుచు జెలలాడు । కీరగములు
నీవంక ఫలసిద్ధి । భావించి మోదించు
చును తారుచుండెడి । వన మృగములు
నాచాయదము బట్ట । గాచిన మృగముల
గనకుండ దిరుగు పి । కవ్రజంబు
సీతావుసను గొప్ప । మేత జిక్కె-నటంచు
గరి కుంభముల జించు । హరికులంబు

గీ. ఈవిధిని బ్రస్తుత సుఖాను । భావములను
సంచరించుటయే కాని । సకల జీవ
కోట్లు రానున్న యాపద । కొఱకు సుంత
యైన జింతింప రాత్మ న । జ్ఞానముసను.

సీత—లక్ష్మణా! నీవాక్యముల కర్థము లేకపోలేదు. కాని నాకు మాత్రము తెలియుటలేదు. నాయనా! నీ ముఖమండలంబు ప్రళయకాలోన్ముఖ మేఘమండలంబు చాడ్పున నాకు మిక్కిలి భయమును గలిగించుచున్నది. నీ విచారమునకు గారణ మెఱింగించి నాకొందల పాటు మాన్పుము.

లక్ష్మ—(తనలో) హా! లక్ష్మణా ! హాతక ! యెంత ఘాతకుండవురా! ఇపుడీ వైదేహి కేమని ప్రత్యుత్తర మీయగలవు. ఆరామచం·

దుర్రింపు నిన్ను నొంటిగ ఘోరవిపినంబుల డించిరమ్మని చెప్పెదవా? అక్కటా! యీఘోరవార్త నామె చెవులవేసి ఆమహాసాధ్విని మూర్ఛిల్లఁజేసెదవా? ప్రాణముల దీసెదవా? అయ్యయ్యో! గొప్ప సంకటము వచ్చెను కదా!

సీత—మరదీ లక్ష్మణా! ఏమి అట్లు సందేహించెదవు. నీలో నీవేదియో తలపోసికొనుచున్నావు. ఆసందేహమేమో నాకు జెప్పవా? నాడు పుష్పోద్యానమున మీయన్నగారిని నేను తపోవనముఁ జూచు నభిలాషకలదని చెప్పినప్పుడు తానుకూడవచ్చెదనని చెప్పి యిప్పుడు నీచేత నన్ను బంపించుటయు మధ్యమార్గంబున దుశ్శకునములగుటయు గారణము దెలుఁపక నీవు విచారించుటయు జూడ గొండవిరిగి నాతలమీఁదబడినట్లు కొందలపడుచున్నదాన. అన్నా లక్ష్మణా నీవునిజమును జెప్పుమా యెవ్వరి కాపద మూడినది.

లక్ష్మ—తల్లీ! అన్యులకైన నేనిట్లు చింతిల్లుదునా? (కన్నుల నీరిడును.)

సీత—అన్నన్నా లక్ష్మణా! నీవైఖరిఁ జూడ నాకు మిక్కిలి భయమగుచున్నది కదా!

చ. విసుగక సర్వ సౌఖ్యముల ఽ వీడి వనంబుల నన్నఁగొల్చు నా
డసురులచే విపద్దశల ఽ నందుచు రావణుశక్తి రొమ్మునన్
గసగస దూరునాఁ డిటుల ఽ గన్నుల నశ్రుల నింపవైతి వో
యసదృశ విక్రమాఢ్య నిజ ఽ మానతి నీయగదన్న లక్ష్మణా.

నాయనా పలుకవేమి?

లక్ష్మ—అమ్మా! జనకరాజనందని యీదురాత్ముఁ డేమనిచెప్ప గలడు.

ఉ. నమ్మినవారి కుత్తుకలు ఽ నంజక కోయఁదలంచు పాపి, దా
ష్ట్యమ్మున భూమిపై బ్రతుకు ఽ నట్టి మహా కలుషావతారి పేరి

మమ్మున మీకు మేల్ జరుపు మానిరి వచ్చి మహావిపత్సము
ద్రమ్మున ముంపనున్న నను దగ్ధము సేయుము శాపవాక్యులన్.

సీత—ఔరా! ఏమీ! నీ మాటలచే నాకు బ్రపంచకమే తలక్రిందగుచున్నదే! నాయనా! లక్ష్మణ! నన్నెందులకు దోడ్కొని వచ్చితివో నిజము చెప్పరాదా! ఏల సందేహించెదవు.

లక్ష్మ—అమ్మా! ఏమని చెప్పుదును.

గీ. హృదయభల్లములౌ మాట లెట్లు వినగ
నేర్తువో తల్లి వచియింప నేరనమ్మ
దనుజవశయైన సీతను దగుదునంచు
రాఘవుం డేలుకొనెనను రవ్వ కలిగె.

సీత—అయ్యో లక్ష్మణ! ఆరవ్వచే నానాథుండు నన్ను జంపుమని నాజ్ఞనిచ్చెనా? అడవుల విడచిరమ్మని యానతిచ్చెనా?

లక్ష్మ—అడవుల విడచిరమ్మని.

సీత—హా! రామచంద్ర! (మూర్ఛబడును.)

లక్ష్మ—అన్నన్నా! నేనెంతటి దుర్మార్గుడను.

గీ. భువనముల మాత యీసీత భూమిజాత
హంతకుండ నయి యీమాట యనెడు భల్ల
మునను గూల్చితి ననుబోలు మూఢ జనుఁడు
బ్రాణహంతకుఁ డగువాఁడు పృథ్విఁ గలఁడె.

పట్టుతప్పి పుడమినొరిగిన బంగరుబొమ్మవలె వ్రాలిన నీ లోకమాతను సేదదీర్తునా! లేక యిదే సమయమని కఠినాత్ముఁడనై లేచి పోవుదునా! పోవు టుచితముకాదు. (సమీపించి) తల్లీ వైదేహీ! కర్మానుభవము ననుభవింపక తప్పదు. ఊరడిల్లుము లెమ్ము.

సీత—(లేచి) అన్నా లక్ష్మణా!

గీ. పంచభూతము లేమయ్యె భాస్కరుండు
నమృత కిరణుండు గ్రహము లేమయ్యెనయ్య
సురలు హాహా యనుచు మింట విరులు గురియ
నగ్నిలో జొచ్చి పరిశుద్ధి నందలేదె.

లక్ష్మ—అమ్మా! జానకీదేవి!

గీ. అందరున్నారు నీమూర్తి ననుసరించి
యగ్ని దేవుండె పరిశుద్ధి నందెననుచు
బల్కినా రిప్పుడీయప వాద పొడమె
దానిమాపగ నెవ్వరి తరము తల్లీ.

కావున నిదియు బ్రాక్తన కర్మవశమున బొడమినది. కాని నీయం దే దోషమును లేదు.

సీత—అక్కటా! ఈయప యశోసాగరము నే నెట్లీదుదానను. ఇట్టి చెడునింద దలదాల్చి జీవించుటకంటె మరణమే సుఖముగనుండును కదా! అయ్యా లక్ష్మణ! నాకు మతిలేక యడుగుచున్నదానను. క్షమింపుము. యేమూల వెలుంగని మూఢులైన లోకులనిన మాటయే నాధర్మశాస్త్రము. వేదవిహితముగ నన్నగ్నిలో దోసి పరిశుద్ధురాలని పుణ్యాత్ములందరు స్తుతించినవాక్యము లన్నియు మట్టిగలసిపోయెనవా! యిది మీకందఱకు ధర్మమని తోచెనా! యిక ధర్మశాస్త్రముల ప్రయోజనమేమి. లోకులాడిన మాటయు బాడినది పాటయేనా! నా కెఱింగింపుమా.

లక్ష్మ—తల్లీ యీమాటలన్నియు మా అన్నగారినే యడిగితిని. లోకాపవాద భరించుట దుర్భరమనియు బత్ని మోహంబునం జేసి యపవాదమును గణింపకున్న దనమూలమున రవివంశమునకు గళంకము వచ్చుననియు నీవుతపోవనముల జూడనిచ్చయున్నదని చెప్పుటచేతను నిన్నీయరణ్యంబున విడచిరమ్మని యానతిచ్చెను.

సీత—హా సర్వేశ్వర! నీ సంకల్పములు దురవగాహములు కదా!

ఉ. ఈవెలుగంగలేని కృతు ♦ లీమహిలో నుదయించునయ్యా! నే
నావిధి లంకలోన న ♦ సురావళిచే నపవిత్రనైతినో
పావన తన్మలంగితినో ♦ స్వాంతమునందున నీకుదోచదే
పావకు కీలలం దురికి ♦ భవ్యతగాంచుట రిత్తపోయెనే.

ఇదియంతయు నాపురాకృత కర్మపరిపాకముకాని వేఱులేదు. లక్ష్మణా! తలపరాని యీ యపవాదశిరమున బెట్టుకొని పురమున నుండుటకంటె నడవులనుంట మేలేకాని యీరవ్వ తలచినపుడెల్ల నాగుండెలు పగిలిపోవును. కావున నేను వ్యర్థమైన జీవనమును భరింపజాల. నన్ను నీ కరవాలమున దుదముట్టించి పొమ్మా.

లక్ష్మ—హా పాపము భరింపజాల తల్లీ నీ వట్లనకుము.

సీత—అయ్యో లక్ష్మణా!

ఉ. జానకి సాధ్వియంచు బలు ♦ సారులు లోకులు సన్నుతింప నా
మానసమందు బొంగుచు న ♦ మానుషవైభవమందు నేను నీ
జాన పదాళిలోవినగ ♦ జాలని యీచెడునిందపుట్టె నిం
కేను జగంబునందు దల ♦ నేక్రియనెత్తి చరింతు లక్ష్మణా.

లక్ష్మ—తల్లీ! విచారింపకుము. అసత్యమెట్లు పుట్టినదో నట్లే యచిరకాలమున నీ యపవాదము హరించును. నీవే మరల సుఖప్రసవమై రామచంద్రుని జేరగలవు.

ఉ. నీవు మహాపతివ్రతవు ♦ నీవలనన్ జగతీ సతీమణుల్
పావనులైరి నీ సుగుణ ♦ వైభవము న్నుతియింప శక్యమే!
యేవిధినిందప్రాకెనటు ♦ లే హరియించు గ్రమక్రమంబుగా
శ్రీ వెలయంగ బుత్రగని ♦ చేరెదవీవు మహాత్మురామునిన్.

సీత—అయ్యో లక్ష్మణ! నన్నోదార్చుటకుగాక యీ ఘోర

మృగ సంకులారణ్యంబున నేను బ్రసవించుటయు నా యపవాదము హరించుటయు బుత్రునెత్తికొని రామచంద్రుని జేరుటయు దటస్థమగు నా. హా! నమ్మజాల. నమ్మజాల. కలలోనివార్త కదా నాయనా! నే నిడుముల పాలైతినని విచారములేదుకాని మీ అన్నగారు నాయం దలి ప్రేమచే నిద్రాహారములు మాని కృశింతురని నేనుభయపడు చున్నాను. నావలన నామహాత్మునకుగూడ మనస్తాపము కలుగును కదా. లక్ష్మణా! ఇక నెందుల కీయడియాస. నన్ను విడచి పొమ్ము. మీ యన్నగారి యాజ్ఞ జెల్లించుము.

గీ. తొల్లి నే సతిపతులం దు । దుడుకుజేసి
నె వ్వగలబెట్టి యెడబాపి । నట్టివానొ
అందుకు శతాధికంబు । ననుభవింప
కుండ, నాకిక దప్పునే । యుర్విలోన.

లక్ష్మ—హా తల్లీ! లోకపావని రామమయజీవితా!

సీ. భయదార్భటులచేత । బ్రబలు నీ మృగములు
చెలికత్తెలా నీకు । సీతమాంబ
పలుకంటకంబులు గల । కొండచరియలే
మణిమయశాలలే । మాత! నీకు
కడుభయం బొనరించు । గహనము ల్విహరించు
పూపుదోటలే నీకు । భూమిపుత్రి!
క్రూరజలగ్రాహ । కోటితో వెలసెడు
నిర్ఝరుల్ కొలకులే । నీకు దల్లి.

గీ. పటుతరములైన నీరెయొంటి । పణుగురాళ్ళ
చలువరేరాల యరుగులే । జనని నీకు
నక్కటా! యిట్టిభీషణ । మైనచోట
నెట్టులొంటిగ జరియింతు । వేడిదిక్కు. (శోకించును.)

సీత—అన్నా లక్ష్మణ! నీవు పురుషుండవు. ధైర్యశాలివి. నీవే యిట్లు నన్నుగూర్చి విలపించుచుండ గేవల మనుభవింపగల నాపాటు లేమికావలయును.

చ. అడలకుమన్న సోదరుని ఽ యానతిజేయగదన్న నన్ను నీ
యడవుల వీడుమన్న హృద ఽ యంబున నిర్దయుబూనుమన్న న
న్నిడుమల బొందుమంచు లిఖ ఽ యింపగ నెవ్వరుబ్రోతురన్న యీ
పుడమి కుమారికష్టముల ఽ బొందుట కేసుమి! జన్మమెత్తుటల్.

లక్ష్మ—హా పరమేశ్వరా! వన్నిందులకా నీవు పుట్టించినది.

గీ. రఘుకులారణ్య సీమకు ఽ రాజలేఖ
నిండుచూలాలి నబలను ఽ నీతిమాలి
ఘోరమృగసంకులంబైన ఽ గారుటడవి
విడచి దయమాలి యేగతి ఽ వెడలువాడ.

సీత—లక్ష్మణా! అన్నగారి శాసనము లంఘ్యంబు కదా!

ఉ. ఎన్నగరాని ప్రేమమున ఽ నెల్లపుడున్ నను నేలునట్టి మీ
యన్నదయన్ దొలంగి ఖలు ఽ లాడిన కల్లలనమ్మి నన్ను నీ
తెన్నున ఘోరశిక్షల వి ఽ ధించునె యా రఘురాము మాటలన్
దిన్నగ వింటివో వినవొ ఽ తెల్పవె యిన్ గనుమయ్య లక్ష్మణా!

లక్ష్మ—అమ్మా! ఆ మహాత్ముని మాటలలో సుంతయవకాశమున్న నీవిధానము మాన్పింపకుందునా!

చ. వలదని యెంతచెప్పిన ల ఽ వంబును నా నుడులాలకింపక
ప్పలుగుల కూతలన్ దలచి ఽ పల్మరుసీతను ఘోరకాననం
బులఁ విడనాడి రమ్మనిరొ ఽ మోహముచే నటు సేయకుండినన్
గులము కళంకమౌననుచు ఽ నొక్కివచించె నికేమిసేయుదున్.

సీత—అక్కటా! ఎట్టికాలవైపరీత్యము తటస్థమైనది లక్ష్మణా!

గీ. మూఢజనులమాట ॥ మూలంబుగాదన
మనసు రాయిచేసి ॥ కొననె! యకట
ఆ ప్రియానురాగ ॥ మా ప్రసన్నతదయ
నాథుడెట్లు మరచి ॥ నాడొ మదిని.

లక్ష్మ—తల్లీ! ఆ రామమూర్తి యవన్నియు మఱచుట లేదు- యీ పిడుగువంటివార్తను వినినది మొదలు సర్వప్రపంచమును మరచి-

గీ. కాల్వలై పారు నశ్రువుల్ ॥ కరముచేత
దుడిచికొంచును మదిబొంగు ॥ దుఃఖమునను
గద్గదికచేత వ్యాక్యంబు ॥ కానిమాట
లాడు బీగతినసుబాపు ॥ మనియె దల్లి.

సీత—లక్ష్మణా! అట్టి నిందపాలైన నేను జనపదంబుల నుం డుట కర్హురాలనుకాను. కాని నేను తపోవనంబుల కేగ.

చ. పతిని వయస్యుల న్విడచి ॥ భామకొ! యీగతి నొంటి గానన
స్థితి కరుదెంచుటేలని బు ॥ షిప్రవరుల్మునిపత్నులాడగా
ధృతి వహించియేకరణి ॥ దెల్పుదు నాపదనెట్లు ద్రోతునే
గతి వెడలించుదాన దృటి ॥ కాల మహోయుగ వేళ లక్ష్మణా.

లక్ష్మ—(మాఱిప్పుడి శోకించుచు.)

సీత—అక్కటా! నాదైన్యము చూడలేక బయల వ్రాసిన ప్రతిమవలె నామఱది మాఱిప్పుడి యెట్లు నిలచినాడో అన్నా లక్ష్మణా! విచారింపక నీ యన్నగారి యాజ్ఞను నెరవేర్చికొని పొమ్ము. శోకించిన లాభము లేదు.

లక్ష్మ—అమ్మా జానకీ!

గీ. పెంచిన శుకంబు బావురు ॥ పిల్లి వాత
బెట్టినట్టుల నిన్ను నీ ॥ బెట్టిదంపు

టడవిమృగముల పా ల్జేసి యక్కటకట
నెట్టులేగుదు నమ్మ మ హీశునూరి.

సీత—నాయనా లక్ష్మణ! నా పురాకృతకర్మకు నీవేమి చేసెదవు. నీవు నీ యన్నగారి యాజ్ఞకు బాత్రుడవు కావలదా! కాని లక్ష్మణా!

గీ. అకట యెప్పుడైన నాపద లారునయ్య
రాముఁ డెప్పుడైన నను బ్రోవ రమ్మను నొకొ
కలుఁగు నే బంధువులఁ జూచు కలిమి నాకు
నాదరింతురె! తొల్లిటి యట్ల నన్ను.

లక్ష్మ—అమ్మా! వెర్రిదానవుసుమి! నిన్నేలయాదరింపరు. కాలవశంబున నీయాపద కలిగినదికాని కొలదికాలమున నీయారడి యంతరింపదా. నీవు నిష్కళంకవని కొనియాడి నిన్నాదరింపరా.

సీత—లక్ష్మణా! కోకాలః కోధర్మః అని యిప్పటికింత యైనది కదా! ముందికనేమి జరుగునో యెవ్వ రెఱుంగుదురు. ప్రసవపు సమయమున రాజకాంతల గౌరవములేక యడవుల పాలైతినికదా! భీకర జంతువులలో నేను సుఖప్రసవమగుటయు నపవాద మంతరించుటయునా! ఇదంతయు వెర్రిమాట. నేను వనవాసభీతికి జడిసి రామచంద్రు నపవాదపాల్సేయుట ధర్మంబు కాదు. నన్నింక విడచిపొమ్ము. మఱియు నా నాథున కనేకవందనము లర్పించినాననిపలుకుము. యీ భీకర మృగములపాలై పంచత్వమునందినను మఱియొక జన్మయందైన తన పాదము లాశ్రయించెద జేకొనుమని చెప్పుము మఱియు.

గీ. అత్తలకు మ్రొక్కినానని యనగదయ్య
బంధువుల నడిగితినటంచు బలుకుమయ్య
మదిని శ్రీరామ పదభక్తి మఱువననుమి
అపయశము మీకు రాకుండ నఱిగితనుమి.

లక్ష్మ—హా తల్లీ! లోకపావని నిన్ని ఘోరాటవుల నెట్లు విడచిపోవుదునమ్మా. అయ్యో! నామేనెల్ల వడంకుచున్నది. అన్నన్నా యన్నగారియాజ్ఞ మీరరాదుకదా!

సీ. విపినవీథుల సీత * విడచిపోవుచునుంటి
దాపసాంగనలార! * దయనుగనరె
ఝిల్లీ మృగములార * సీతను మీమ్రోల
బెట్టి పోవుచునుంటి * ప్రేమగనరె
వనదైవతములార * వనజాక్షి వైదేహి
గాచి రక్షింపరే * కరుణతోడ
జీవనస్పతులార * యో నగోత్తములార
రక్షింపరేమీరు * రామురామ

గీ. నిండుజాలాలి నీసీత * నిండుదయను
గాంచుచుండరె హరులార * కరిణులార
కొలకులార మహానదీ * కులములార
బ్రోచుచుండరె ప్రేమ నీ * భూమిసుతను.

తల్లీ! నిన్ను విడచిపోవుచున్నాను. శలవిమ్మా. (ప్రదక్షిణము సేయును.)

సీత—సౌమిత్రీ! దయయుంచుము.

లక్ష్మ—తల్లీ! రామాజ్ఞకు బద్ధుఁడనై యిట్టి ఘోరకార్యమును జేయుచున్నాను. క్షమింపుము. మహాక్రూరుఁడను. అమ్మా వైదేహీ! నీకివే వందనములు. పోవుచున్నాను. (నిష్క్రమించును.)

సీత—అక్కటా! మరది లక్ష్మణుఁడు నన్ని ఘోరకాంతారమున విడచిపోవలేక కన్నులనీరు వెట్టుకొనుచు మరల మరల దిరిగి చూచుచు నెట్లు పోవుచున్నాడో. అన్నన్నా! నా జీవితచరిత్ర మద్భుతముకదా! పరిణయమైనది మొదలు వనవాసమనిపదునాల్గేఁడులును పిమ్మట సుఖపడితిమికదా! ఫల మందనున్నదికదా! యను నంతలో గ్రిమ్మర నర

ణ్యావాసముసంభవించెనే. అక్కటా! నాకింకేది దిక్కు. నీ భీకరారణ్యంబున బ్రోచువా రెవ్వరు. ఓహో! జానకీ నీకిట రక్షకులు కావలయునా! ఎంత పిచ్చిదానవు. సర్వజగములకును రక్షకుడైన శ్రీరామచంద్రుడే నిన్ను విపినభూములవిడచి నిన్నింకబ్రోచువా రెవ్వరు. నీవు కడు మందభాగ్యురాలవు. నీకు బుట్టినది మొద లేదో విచారమె-యేమందువా!

చ. శివునిధనస్సు నెక్కిడు ప్రి సిద్ధునికై వగ కొన్నినాళ్ళు రా
ఘవుడది పూర్తిజేసి సరిగా సుఖమిచ్చెడు వేళ భీకరా
టవి బదునాలుగేండ్లు వన టన్ దపియించి గృహంబుజేర నా
ధవుఁ డపవాదభీతి గృప దాల్పక గానల పాలుజేసెఁగా.

యీ విధముగ బ్రాయమువచ్చినదాది నాకు గష్టములేకాని సుఖంబుసుంతయు లేదుకదా! ఏ ముహూర్తమున రాముని తేజము నాజఠరమందు బ్రవేశించెనోకాని మరల నరణ్యావాసమే తటస్థమైనది. అక్కటా! మిన్నుముట్టు తరంగసంఘంబున నొప్పు మహాంభోధిలో జిన్ననావనైన నడపవచ్చును. గాని స్త్రీ తన జీవితమును నిష్కళంకముగ నడపజాలదుకదా!

చ. అనల సమానయై కలుష మంటకయుండ జరించుచుండినన్
వనజదళాక్షి పూర్వకృత పాపముచే జనలోకమంద కా
రణముగ నిట్టి నిందలు ప రాభవ హేతువులై జనించుగా
మనసతులాత్మ జీవితము బొల్పుగబుచ్చుట గష్ట మెంతయున్.

ఇంతయేల.

గీ. జగములనునెల్ల తలక్రిందు లుగ నొనర్ప
జాలు ననసూయబోలిన సాధ్వియొక తె
యొంటి బరునితో మాట్లాడు చుంట గనిన
యంత శంకింత్రు సత్యంబు నరయరెవరు.

కావున స్త్రీ జీవితము కడు భయావహమైనది.

గీ. అగ్నిలోఁ జొచ్చి విమలాత్మ | యనుచు యశము
గన్న నా కీవిధంబుగా | గలిగెనింద
యింక తక్కినవారల | కేమిదిక్కు
గలదు ప్రారబ్ధకర్మంబు | గాదె తలఁప.

ఇట్టి యపకీర్తిపాలయి సకలవిధముల బోషించు భర్తచే విడువబడి యరణ్యముల జీవించుట కంటె ప్రాణములబాయుట మేలు కదా? అయ్యో! నాకెట్లు మరణము లభించును. నాకర్మానుగత కష్టము నెవరనుభవింతురు. హా! సర్వేశ్వరా! అనుభవింపజాల. నాకు వేగ మరణమును బ్రసాదింపుము. ఓ క్రూరవ్యాఘ్రాదిమృగంబులార!

సీ. కరుణాసూతయు లేక | కరికుంభములఁ జీల్చు
హరులార ననుజంప | నరగరారె
కనినయంతనె కురం | గముల భక్షణసేయు
పులులార! ననుజంపి | పోరె మీరు
నిశ్వాసముల జీవ | నిచయంబు బరిమార్చు
సర్పంబులార నన్ | జంపరారె
ఓకిరాతకులార | యోవనచరులార
ననుజంపి మీరు పు | ణ్యమును గనరె

గీ. క్రూరభల్లూక ముఖజంతు | కులములార
భయద కంటక సూకర | ప్రతతులార
మరణమున కింత వెదకెడు | తరుణి నన్ను
మ్రింగి మీకుత్తు బాధను | మెలపుకొనరె.

అక్కటా! మీలో నెక్కరును నా ప్రాణముల దీయ నెంచలేదుగా! ఆ రామచంద్రునకుఁ బనికిరానటులే మీరు భక్షించుటకుఁగూడ బనికిరాకపోతినా? అయ్యో! ఎంత అదృష్టహీనురాలను, ఎంతటి మహా

పాపురాలను హా! హా! యీరామ విశ్లేషదుఃఖమును భరింపజాల. ఓసీ దుష్టవిధీ! అహల్యాశాప విమోచన ముఖకృత్యములచే గేవలము భగవంతుండనిపించుకొనిన శ్రీరామచంద్రునకు దేవేరినైన నన్నిట్లు కష్టముల పాలుసేయుట నీకుఁ దగదుసుమీ! నేనేమి పాపమును జేసితిని. సుఖము లీయకపోయిన మానె మరణమునైన నొసంగరాదా? హా రామచంద్రా! హా మహానుభావ! ఓ సంయమీంద్రులార! నాకు మరణం బొసంగుడు. హా ప్రాణేశ్వర! (మూర్ఛనొందును.)

[వాల్మీకి కృష్ణవేణి ప్రవేశించెదరు.]

వాల్మీ—కృష్ణా! యీయరణ్యమున నేదో స్త్రీ దిక్కులేక ప్రలాపించుచున్నది. పోయి రక్షింతము రమ్ము.

కృష్ణ—ప్రాచేతసమునీంద్రా! అల్లదే కురువకవృక్షము పొంత నెవ్వతెయో మూర్ఛిల్లినది. చూడుడీ.

వాల్మీ—(సమీపించి కమండలోదకమును జల్లి) ఓ సాధ్వీరత్నమా! లెమ్ము. ఊరడిల్లుము.

సీత—(లేచి) హా సంయమీంద్రా! మీకివే ప్రణామశతంబుల జేయుచున్న దాన. భగవతీ నమస్కారము. పుణ్యులార! భగవంతుని నుండి విడువబడి దిక్కులేక మరణమును గోరి మూర్ఛిల్లిన నన్నెందులకు బ్రబోధించిరి. అక్కటా! నాకు జావుకూడ కఱవైపోయినది కదా.

వాల్మీ—అమ్మా!

గీ. ఎవతెవో యమ్మ యొంటిగ నీవనమున
వడలుచున్నావు నీపేరు నుడువుమమ్మ
శ్రీసతీమణివో లేక శివుని సతివో
కాక వనలక్ష్మివో మహా కాంతవొక్కొ.

సీత—మునికులచంద్రమా! నేను దిక్కుమాలిన దానను. అంతకుమించి నాచరిత్రము చెప్పజాల.

వాల్మీ—నేనే తెలిసికొందునులే. (ధ్యాన మభినయించి) ఓహో! తెలిసినది. తల్లీ వైదేహీ! ఊరడిల్లు మూరడిల్లుము.

గీ. రవికులాంబుధి చంద్రుడౌ రాముసతివి
పంక్తిరథు కోడలివి నీవు భవ్యమతివి
జనకభూనాథు కూరిమి తనయ వీవు
వగవ వలదమ్మ ప్రారబ్ధ వశము సుమ్ము.

సీత—హా! రుసివర్యా! నాకెట్టిగతిపట్టినదో తిలకించితిరికదా. ఇట్టిదాననైన నాకీ జీవయాత్రతో నిమిత్తముండునా! కరుణించి నాకు మరణోపాయము నానతీయుడు.

వాల్మీ—అమ్మా జానకీ! నీదుఃఖకారణము నేనెఱుంగుదును. విచారింపకుము.

గీ. పలుగులారడిబెట్టసి ప్పగిది రామ
చంద్రు డోనరించెగాని నీ సాధ్వితనము
నెవ్వరెఱుంగరు జగముల నల్లనీవు
పావనము జేయజాలిన భవ్యమతివి.

కృష్ణ—తల్లీ విచారింపకుము. ఆపదలు కాపురములు సేయవు. భగవన్ వాల్మీకిమునీంద్ర! యీపూజ్యురాలుపై నేచెడుగు లేమినింద మోపిరి.

వాల్మీ—తాపసీ కృష్ణవేణీ! చెడుగులగు మూఢులు సత్యమెఱుంగక—

గీ. రక్కసుండు చెఱగొనిన భార్యను మరలను
రాముడేలెడునని యొక్క రవ్వపొడమె
అగ్నిజొచ్చుట దేవత లక్కజముగ
విరులగుజేయుట దలచిరే పిసనమైన.

కృష్ణ—ఔనౌను. లోకు లిదంతయు బరీక్షింతురా! కాని యీ జగత్పూజ్యురాలికి నింద పూర్వకర్మవశంబున బొడమినదికాని మరి యొకటి కాదు. తల్లీ జానకీ! విలపింపకుము. నావెంటరమ్ము. నిన్ను సర్వవిధముల బోషించెదను. యీమునీంద్రుండు వాల్మీకి నీకుదండ్రి వంటివాడు. నిన్నాదరించును.

వాల్మీ—బిడ్డా! నీకు సుంతయు గొంతంత లేకుండ గాపాడెదను. యీజలంబులచే నీకనుల గడగికొనుము. (జలముబోయును)

సీత—(కన్నుల దుడిచికొనును)

వాల్మీ—తల్లీ!

చ. జనకమహీశుడంచు నను ǂ స్వాంతమునందు దలంపుమమ్మ నీ
మనసునఁ దుఃఖమొందుటలు ǂ మానగదమ్మ వివేకశాలినుల్
మునిపతులెల్లరున్ నిరత ǂ ము న్నినుగొల్చుచు నుందురమ్మ పా
వనివికదమ్మ యీసడియు ǂ వాయును రాముడునిన్ను నేలెడున్.

సీత—

ఉ. ఓయనఘాత్మ! యేటికిటు ǂ లూరడిలన్వచియించి సర్వదా
కాయముబాయనున్న నను ǂ గ్రిమ్మర నీయడియూసలు గా
జేయుచునుంటివయ్య నిర ǂ సించిన యారఘురామమూర్తి వా
లాయము నన్ను నేలునె! క ǂ ళంకముమాయునె! మానిచంద్రిమా.

కృష్ణ—బిడ్డా! జానకి! ముమ్మాటికిని బ్రాచేతసుని యమోఘ వాక్యములు జరిగితీరును. చింతింపకుము.

వాల్మీ—అమ్మాయి! జానకీ!

గీ. రాముతేజంబు నీజఠ ǂ రంబునందు
వెల్గుచున్నది యద్దాన ǂ వెతలుదీరు
సంశయింపకుమమ్మ నీ ǂ స్వాంతమునను
రమ్ము ప్రసవింప మాయాశ్ర ǂ మమ్మునకును.

కృష్ణ—జానకీ! జగన్మాతవైన నీకు మేము సర్వోపచారములో నర్చుట యాశ్చర్యముకాదు. సందేహింపకుము.

సీత—భగవతీ! కృష్ణతాపసీ! మీారందరు నన్ను బిడ్డకంటె నెక్కుడుగ జూచెదరని యెఱుంగుదు. నైనను

చ. పలుగులచేత రవ్వబడి ౯ భర్త వనంబులపాలు సేయ నే
నలుగురిలోన రామ నర ౯ నాథుని భార్యనటంచు జెప్పుచున్
దలనెటులెత్తికొంచును జ ౯ నంబుల ౖమ్రోలజరింతునమ్మ యే
కలన నడంగునమ్మ పలు ౯ గాకులయారడి కృష్ణతాపసీ!

కృష్ణ—అమ్మా! జానకీ! ఆరవ్వయెట్లువచ్చినదో అటులేఅంత రించును. అసత్యము లెన్నటికిని సుస్థిరములుకావు.

సీత—అటులైన పూజ్యులమాట శిరసావహించెదను.

(అందరు నిష్క్రమించెదరు)

---

2 రంగము—రహస్యభవనోద్యానము.

రాము—హాప్రాణేశ్వరీ! జానకీ!

చ. ఉడుగని ప్రేమకల్గిన ప్రి ౯ యుండె మనంబునురాయిజేసికొం
చడవులపాలుచేసెనని ౯ యాత్మతపింపగ నేడ్చుచుంటివో
పుడమికుమారి! యేమయితి ౯ వో! వనభూముల దుష్టజంతు ప్రల్
వడినిను ౖమ్రింగ బైకుఱక ౯ బ్రాణము లెట్టుల తల్లడిల్లెనో.

అక్కటా! నిన్నిట్టి కష్టవారధిలో ముంచివేసితినని నన్నెంత దూరితివో కదా! కాదు. కాదు. నాపార బాటు మన్నించుము. నిన్ను నేనెంతకష్టపెట్టినను నీవునన్ను లేశమాత్రమును నిందింపవు. నీవుమహా సాధ్వివి. సుగుణభూషణివి. అట్టి మహాసాధ్విని నిన్నుదుఃఖపెట్టు నేన హంతకుడనుసుమి! అక్కటా కన్నుల నద్దుకొనుచు గాలక్షేపముచేయ దగిన నేను నీకపచారము చేసితినికదా! హా నామనోహరీ! ఆపలు

గులకూతలబట్టి నిన్ను ఘోరారణ్యముల పాలుచేసి నీకొఱకు బరితపించుచుంటినికదా ! దేవీ నాయవస్థ నేమందును.

చ. నినువిడనాడినందున ఘ । నీభవమయ్యె వియోగవహ్ని, చం
దనములు మేనికిన్ సహజ । తాపములయ్యెను శైత్యవస్తుసే
వనములు దుస్సహంబులుగ । బాల్పడె నన్నుమీఁదియిచ్ఛయున్
గనులకు నిద్రయు నీసుఖము । కల్గను లోకమెశూన్యమయ్యెడిన్.

హాజనకరాజభవనపతాకజానకీ !

చ. ఇరువుర యొక్కదేహముగ । నేకమనంబున సంచరింపగా
దరుణిరో ! యిర్వురందొకరు । దైవవశంబున నన్యసీమకై
యరిగిన నింటనున్నజను । డక్కట ! పొందెడుకష్టభారమె
వ్వరువచియింప నర్హులు ధృ । వంబుగ భోక్తలెచెప్పగావలెన్.

హా రామమయజీవితా ! సీతా ! రఘువంశము నుద్ధరింపదగిన పుత్రుని జఠరమందుంచికొనిన మంగళాంగి ఆహా నిన్ను ఘోరాటవులలో క్రూరమృగంబులు పురుడుపోయునని పంపితిననుకొంటివా? హా ! యెంతనిర్భాగ్యుఁడను దేవీ ! నీవు నాచేత విడువబడినను పుణ్యాత్మురాలవే. ఏమందువా కంటకబాధనందినపుడును పులులు మ్రింగవచ్చినపుడును యీవేళ నావేళ యననేల భర్తయను ప్రేమచేతనో లేక నీపాలిటికి గ్రూరకర్ముఁడనౌటచేతనో అనుక్షణమును హా రామ హా రామ యని తలంపకమానవు. అందువలన సంతతభర్తృధ్యానపరాయణవై మహాపతివ్రతలకు శిరోభూషణమవై యుత్కృష్టమైన ప్రతిభనుగాంచెదవు. కావున నీవు ధన్యురాలవే. నేనే సర్వవిధముల వ్యర్థుఁడను. దేవీ! జానకీ ! నాకన్నులకొక్కసారి దర్శనమిచ్చిపోవా ! సడికి నోర్వజాలక అట్లుచేసితినికాని నీకు నే బగవాడనా? హా రామప్రియ ! హా మనోహరి ! యీదురాత్ముని కజూడరాదని యెంచితివా? నాముద్దులగుమ్మా ! జానకీ ! (నిస్పృహాత్తో) ఆహా ! ఇక్కడికి నాతపముఫలించినది. అల్లదే.

జానకి (కొంతదూరము నడచి) అక్కటా వ్యర్థమనోరథుఁడనైతిని కదా!

ఉ. తీవయొకండుఁజూచి మెయి తీవయటంచును వ్రేలుచున్నయా
పూవులగుత్తిమోముగను పొల్పగు పైకరుతంబు పల్కఁగా
భావనఁజేసి సీతయని భ్రాంతిని బొందితినంతెకాని సీ
తా విభవంబుకాదిది యదార్థము నాదురదృష్టరేఖయే.

హావసుంధరాతనయా! నిరంతరసుఖంబొసంగిన నీవు నాకు మరపురావు కదా.

మ. శ్రమముంబొందిన నన్నుఁ జేరి హృదయేశా! సౌఖ్యతేయంచు గా
రిమింతోజేల చెలఁగున నిఁకసరి వారింపన్ బ్రయత్నింతువో
యమలస్వాంత! భవద్గుణాతిశయ హా మర్వఁగానౌనె దు
ర్భ్రమమేగాని యదృష్టహీనుఁడగు నీ రాముఁడు నిన్గాంచునే.

యీవిధమైన అనురాగముఁజూపిన నిన్ను ఘోరాటవుల పాల్జేసిన కృతఘ్నుఁడను. నీవిషయమై నేనొసరించిన యుపకారమును మరచి నన్ను నీవు హా రామ! హా రామయని నానామమే జపించుచున్నావు. కావున నీవు భగవంతుని కృపచే బుత్రులఁగాంచి రవ్వనుబాపి పవిత్రురాలనిపించుకొని నన్ను జేరఁగలవు. సుకృతంబులూరకపోవు హా! సాధ్వీశిరోరత్నమా!

[తెరలో]

మహాత్మా! రామచంద్రా! కాలకృత్యములకు వేళయైనది.

రామ—ఇదిగో వచ్చుచున్నాను. కాలకృత్యములయందు సీతాస్మరణవినా అన్యము లేదుకదా.

(నిష్క్రమించును)

3 రంగము—వాల్మీకాశ్రమము.

[వాల్మీకి అనుష్ఠానముతో బ్రవేశించును]

వాల్మీ—జనకరాజపుత్రికి బ్రసవచిహ్నము లగుపడినవట. ఈ ముహూర్తము మంచిదగునో కాదో కదా. పరిశీలించెదనుగాక (ఆకసము వంకజూచి) ఓహో! దివ్యమైన ముహూర్తము.

శిష్యు—(ప్రవేశించి) గురువర్యా! రామచంద్రునిల్లాలు సుఖప్రసవమై యిద్దరుమగపిల్లలను గాంచినది.

వాల్మీ—ఓరీ! సంతోషము. నీవీ కుశలవములతో నీయుదకము నాబాలకులకు రక్షోబాధకహరణ మంత్రంబులతో మార్జనజేయుము. వారు కుశలవనామములతో నొప్పుదురు. గ్రహసంపద బాగుగనున్నదని కృష్ణవేణితో జెప్పిరమ్ము.

శిష్యు—చిత్తము. (కుశలవములను జలకలశమును దీసికొని పోవును)

వాల్మీ—జగన్మాతకు నేను రక్షకుడనైనందుల కెంతయు సంతోషించుచున్నాను.

(నిష్క్రమించును.)

లవకుశ.

చతుర్థాంకము.

1 రంగము—అరణ్యము.

[చెట్టుమీద నొక బాలుడును చెట్టుక్రింద నొక బాలుడును ప్రవేశించెదరు]

కుశు—(చెట్టుక్రిందనుండి) తమ్ముడా! నామాటవినుము. చెట్టు దిగుము. నిన్ను ముట్టుకొనను లే.

లవు—(చెట్టుమీదనుండి) అన్నయ్యా! చెట్టుదిగిన నన్నేలము ట్టుకొనకుందువు.

రాము—(ప్రవేశించి) ఈబాలురెవ్వరుచెప్పుమా! వీరలజూడఁగనే నాకపూర్వప్రేమ జనించుచున్నది.

కుశు—తమ్ముడా! నిక్కము వచించితి. నిన్నంటను. నీచెట్టుకొమ్మలమీద దిరుగుచున్న గాలిజారిన నేలగూలెదవు.

లవు—నేనట్లు జారిపడువాడనుకాను.

కుశు—నేనే యీచెట్టెక్కిన నాకుజిక్కెదవా లేదా అప్పుడే మిచేసెదవురా.

లవు—చదువలేదా రామాయణమున మహేంద్రగిరినుండి లంకలోనికెట్లు హనుమంతుడు లంఘించెనో అట్లీచెట్టుమీదనుండి యీకనుపడు మఱ్ఱిచెట్టుమీదికి దాటెదను.

రాము—(తనలో) ఆహా! యీమునిబాలకులు రామాయణము సంపూర్ణముగ జదివినట్లు తోచుచున్నదే! రామాయణమును

లక్షణవంతముగ వాల్మీకి మునీంద్రుండు రచించినాడని వినియుంటిని వీరు ప్రాచేతసుని శిష్యులుకావచ్చును. వీరివలన నాప్రాణేశ్వరివృత్తాంతమును దెలిసికొందునుగాక. (సమీపించి) మునిబాలక మీతమ్ముడు నీవుముట్టెదవని చెట్టుమీద దిగుచున్నాడు. కాలుజారిన ప్రమాదము రాగలదు. వానిని ముట్టనని పల్కుమా.

కుశు—తమ్ముడా! యీతడెవడో మనకిరువురకు మధ్యవర్తియై వచ్చినాడు. వీని సమక్షమున నిన్నుముట్టనని బాసచేసితి. మెల్లనచెట్టు దిగిరమ్మా.

లవు—అటులే దిగివచ్చెదను. (దిగివచ్చును)

రాము—వత్సలార! మీరెవ్వరు మీపేరు లెయ్యవి.

కుశు—మేము మునిబాలకులము. నాపేరుకుశుడు. నాతమ్ముని పేరు లవుడు.

రాము—బిడ్డలార! మీతల్లిదండ్రులెవ్వరో చెప్పుడీ.

లవు—ఓహోహో! పాంథుడా మాప్రచారమునీకేల బంధుత్వము తెలిపెదవా?

రాము—వత్సా! త్వరపడకుము. నేనడిగినదాని కుత్తరమిమ్ము.

కుశు—అయ్యా నీవుమాకు గురుడవా! ఏమియట్లు పలుకుచున్నావు. నీవెవ్వడవవో మాకుదెలుపరాదా?

రాము—అనుంగులార! నేనొక వెర్రివాడను.

లవ—సరి. సరి. బాగున్నది. అట్లైన మేమొక పిచ్చివాని పిల్లలము.

రాము—పోనిమ్ము మీతల్లిపేరైన జెప్పుడు.

కుశు—మాతల్లిపేరుతో నీకునిమిత్తమేల ఆపుణ్యశీలపేరు నీవుచ్చరించుటకు దగవు.

లవు—అన్నయ్యా యీవెఱ్ఱివానికీ విమపుబ్రశ్నలేలరా!

రాము—వత్సలార! నాముద్దు చెల్లింపరా!

కుశు—ఏమందువు.

రాము—మీతల్లిపేరు చెప్పుము.

లవు—అయ్యా నీకేంపనులకు.

రాము—తలంచుటకు.

కుశు—స్మరించిన నీవుతలంచుమాటసత్యమే. యేమందువా! మహాపతివ్రతా శిరోమణియగుటచేత. అయిన మాయెఱిగినంతవఱకు జెప్పెదము వినుము.

మ. ఎవఁడో యొక్క జడుండు తప్ప మహిలో నెప్పొద్దు నీసర్వమా
నవులు న్మాజనయిత్రి గాంచుచు జగన్మాతా యటంచాడఁగా
జెవులన్వింటిమి కాని నామ మెదియో చెప్పంగలేమయ్య మం
త్రివిశేషంబుగ నెంచ బుణ్య! యనరాదా! ఆమెనో నెంచుచున్.

మరియు భావనియని కొందరు పిలచెదరు.

రాము—(తనలో) ఓహో! చిత్రమా! తత్తరమందకుము. నీకేదో యొక దారి కనుపట్టుచున్నది. (ప్రకాశము) బాలకులార! జననీ జనకుల నామముల జెప్పుట కింత చర్చకావలయునా? నిక్కమైన పేరు చెప్పరాదా?

లవు—అన్నయ్యా! యీతడు వెఱ్ఱివాడనని చెప్పుచు వీని కీ ప్రశ్నములేల?

కుశు—పాంథుడా! నీకు మేము చెప్పవలసిన అవసరములేదు. మమ్ముల విడువుము. మేము పోయెదము.

రాము—వారిపేరులు చెప్పకున్న పోనిండు. మీరెవరి చెంత జదువుకొనుచున్నారు.

కుశు—మేము వాల్మీకి మునీంద్రుని శిష్యులము.

రాము—ఆ యనఘుని మీరేమని పిలచెదరు.

లవు—తాతాయని యందుము.

రాము—మీతల్లి సురక్షితముగ నున్నదా?

కుశు—ఓస్వామీ! దయాస్వభావునివలె నగపడుచున్నావే.

రాము—బిడ్డలార! నేను దయారహితుడను కానుకదా?

లవు—అహహ హా! (నవ్వి) ఇంతమాత్రముననే దయగల వాడవని యెట్లు నమ్మెదము. నీ మొగమె నీ దయాశూన్యతను చెప్పు చున్నది.

రాము—వత్సా! నా మొగమెట్లున్నదో నిజము చెప్పుమా?

కుశు—వెఱ్ఱివాడ!

ఉ. చెప్పుట కేమి కాని చెవు లే చేతల ప్రాణధనంబు నూతిలో
జప్పున ద్రోచి యయ్యొ చెవు లే జారెగదా యని తెల్లమోముతో
ముప్పిరి గొన్న శోకమున బుద్ధి చలింపగ వెఱ్ఱియెత్తి న
ట్లొప్పుచు నున్నవాడ వది గోముఖవైఖరి యే వచించెదన్.

రాము—వత్సలారా! నిక్కమువచించితిరి. మిమ్ముల గాంచినది మొదలునా కధికానురాగము కలిగియున్నది. ఒక్కసారి నామోహము దీర కౌగలించుకొననిండు. (కౌగలించుకొని కన్నులనీరు పెట్టుకొని) ఆహా! యీకుమార పరిష్వంగసౌఖ్యము నాకుమిక్కిలి చల్లనైనదికదా!

మ. బళిరా! యీసుకుమారగాత్రుల పరిష్వంగోద్భవామేయ శీ
తలసౌఖ్యంబు మదీయమానసిక సంతాపంబుజల్లార్చె, గం
ధిలకృష్ణాగరు కర్పూరోల్లసిత పన్నీరంబు సౌగంధికా
కలపంబట్టుల; నేమికారణమొ నా కష్టంబులింకారునే.

(ఇద్దరినిముద్దుబెట్టుకొనుచు) ఆహా! యెంతమధురము.

కుశు—అయ్యా! ఇక నీవెఱ్ఱిపనులు చాలించుము. మేము పోవలయును.

లవు—అయ్యా! ఎందులకు మమ్మిట్లు ముద్దులాడి యానంద బాష్పము లొలికింతువు?

రాము—చిరంజీవులార! నాబిడ్డ లిట్లుందురు కదాయని,

కుశు—ఓహో! ఇక భవిష్యత్పుత్రుల నుద్దేశించియా! నీవంటి వెఱ్ఱివానికి బిడ్డలొకటి తక్కువయయ్యెనా. తమ్ముడా! రమ్ము. పోవుదము. మనయాటల జెడగొట్టినాడు.

కుశు & లవు—(ఇద్దరు నిష్క్రమించెదరు)

రాము—అక్కటా! నిండుచూలాలిని భయంకరాటవుల విడచివచ్చిన క్రూరాత్మునకిట్టి బిడ్డలు ప్రాప్తించుదురా! నాకొరకై విమానము వేచియున్నది. శంబూకవధార్థమే పోవలయును (నిష్క్రమించును)

---

2 రంగము:—పర్ణశాల. [సీత ప్రవేశించును.]

సీత—అక్కటా! ఆ శ్రీరామచంద్రుని ముఖమండల సందర్శనము నాకు గఱవై పోయినది కదా!

గీ. ఎన్ని నాళ్ళాయె ననుబాపి । యీవనులకు
తిరిగిచూడడు క్షేమంబు । తెలిసికొనడు
అపయశము బాపుకొనుటకె । యైన నన్ను
దలపకుండునె! నాథుడు । దయదలంచి.

కావున కేవల మపవాద బాపుకొనుటకే కాదు. నన్నడవులకు దోలుట నావిషయమై యామహానుభావున కేదో విముఖభావమే యున్నదని తలంచెదను.

గీ. నిండుచూలాలి దయమాలి । కొండలందు
విడచితిమి ప్రీతి కెనో లేదో । యడవులందు
ననుచు సుతయుదలపోయ । డక్కటకట
యేమిసేయుదు దుర్విధి । నేమనందు.

కృష్ణవేణి—(ప్రవేశించి) అమ్మా! జానకీ! మీరులైన కుమారుల గాంచియు నిట్లుపొగిలెద వేల యూరడిల్లుము.

సీత—భగవతీ! కృష్ణవేణీ! విచారముకాక యానందమెట్లు కలుగునమ్మా!

ఉ. సంతతి యెంతయొప్పినను | సంపదలన్ దులదూగుచుండినన్
గాంతకు దోడునీడగుచు | గాచెడు దైవముకాదె! భర్త నా
యంతటిదానినిన్ మగడ | నాదరవృత్తిజరింప జానకీ
వంత గృశించుచుంట దల | వంపులుకావొకో యెంచిచూచినన్.

కృష్ణ—జానకీ! లోకమందలి యపవాద మంతరించువఱకును రామచంద్రునికరుణ నీవిషయమై కనుపడదు. నీయూరడి యెప్పుడు చేరుదునా నిన్నెప్పుడు స్వీకరింతునా యని అరఘుూత్తముడును పరిపరి విధముల దపించుచుండును.

సీత—భగవతీ! అదినిశ్చయమేకాని!

ఉ. ఎన్నడు లోకనింద సమ | యించునో! జానకినిష్కళంకయే
యన్నవదంతి యాశ్రణి | యందున నెన్నడు ప్రాకునోకదా!
కన్నకుమారులన్గలసి | కాంతుని పీఠముపై సమస్తసం
పన్నతనెప్డు డందుదునొ! పల్మరుచిత్తము తల్లడిల్లెడున్.

(వాల్మీకి ప్రవేశించును)

సీత—తండ్రీ! ప్రాచేతసమునీంద్రా! నమస్కరించుచున్నదాన.

వాల్మీ—బిడ్డా! అచిరశుభప్రాప్తిరస్తు.

సీత—మహాత్మా!

చ. జనకుడు తండ్రికాడు ముని | సత్తమ! పుత్త్రిక నీవెసుమ్ముకా
ననముల దిక్కులేక మర | ణంబును బొందగనున్న నన్ను మీ
యనుపమ సత్కృపన్మనిచి | యాత్మజులన్ దయచేసినారు రా
ముని దయవచ్చుమార్గమును | బొల్పుగదెల్పి సముద్ధరింపవే.

వాల్మీ—అమ్మాయి జానకి !

ఉ. చింతిలబోకు మమ్మ కుల ॥ శేఖరులైనకుమారు లేగి నీ
వంత దొలంగ జేయు నప ॥ వాదము మాయును రామచంద్రు నీ
మంత్రినివై సతీ వితతి ॥ మండననై వెలుగొందు దీవు ర
వ్వంతమదిన్ సహించుము స ॥ మస్తసుఖంబులు నీకె చేకురున్.

సీత—స్వామి! పతినిరాకరించెనని కొఱంతవినా నాకితరచింత యేదియు లేదు. పుట్టినయింటికంటె మీ చెంతనా కెక్కుడు సుఖముగ నున్నది. మరియును,

గీ. కనుట నావంతుకాని నా ॥ కనినసుతుల
బెంచి యుపనీతులుగను గా ॥ వించినారు
వేదవిదులుగ దివ్యాస్త్ర ॥ వేత్తలుగను
సేయరే మీరు నాపైన ॥ మేయకరుణ.

వాల్మీ—అమ్మాయి! మీవంటి జగత్పితరులపై ప్రేమయుంచుట గొప్పకాదు. నీతనయులు దివ్యతేజస్సంభూతులు. సర్వకళలును స్వయముగవచ్చి యాకుమారుల వరించినవి. అంతియెకాక

గీ. నవ్యఛందస్సు నాదస ॥ నంబునుండి
వెడలి తొలుతనె శ్రీరామ ॥ విమలచరిత
కవితనొనరించునట్టి భా ॥ గ్యంబు నాకు
గలిగె నాపూర్వపుణ్యంబు ॥ గలిమివలన.

సీత—మహాత్మా! తమరు రచించిన రామాయణమును వత్సలుబఠించుచుండ రోమాంచములు కలిగి ప్రపంచమునే మఱచుచుండు దానను. స్వాతి వానచినుకులు శుక్తిలోబడి ముక్తాఫలములైనట్లు మా చరిత్రము మీజిహ్వనుండి వెలువడి విమలంబైనది. స్వామీ! మీ రెఱుంగని వృత్తములు లేవుకదా! నా నాధునకు నాయందు దయవచ్చు

నటుల నొక్కవ్రతము జేయించి నామనికితమూర్పుటకు దోసిలి యొగ్గి వేడుచున్నాను.

వాల్మీ—బిడ్డా! భర్తృసంయోగ వ్రతమొకటి కలదు. కాని యందులకై బంగారు తామరపువ్వులు కావలయును. అవి దొఱుకుట దుర్లభము.

సీత—అయ్యా! అవియెందులభించునో!

వాల్మీ—అవి శ్రీరాముని పుష్పోద్యానమున నున్నవి.

సీత—ఔను. స్మృతికి వచ్చినది. కాని,

గీ. రాముచే పీడబడిన నీ కె రామకకట!
పైడితామర లెట్లు సం కె ప్రాప్తమగును
అందులకు సర్వ రాల నే కె నైతినేని
స్వర్ణకమలంబు లేల యీా కె వ్రతమదేలా.

లవుడు—(ప్రవేశించి) తాతా! నమస్కారము తల్లీ! వందనములమ్మా!

వాల్మీ—చిరంజీవి వగుదువుగాక!

సీత—బిడ్డా! ఆయుష్మంతుడవుకమ్ము.

లవు—తల్లీ! నీముఖము నేడేమో విచారమును సూచించుచున్న దేమమ్మా!

సీత—వత్సా! నాబ్రతుకే విచారముకదా!

లవు—అదేమమ్మా! అట్లుపలుకుచున్నావు.

గీ. సర్వజగముల శాసించు కె శక్తికలుగు
పుత్రులిద్దర ముండంగ కె బాగుల నేల
తాతచెప్పినవిద్య వి కె ఖ్యాతిగాగ
మేము నీచింత నుడుపం కె గలేమె తల్లీ!

సీత—హా! కుమార! మీరుచేయలేకున్నను చేసినంతయానందముగ పల్కితి వంతియేచాలునోయి.

లవ—వెఱ్ఱితల్లీ! అదేమిమాట చేయలేకున్నను యని సందేహించి పలుకుచున్నావు. నీవు మాపరాభవమెఱుగవు. చెప్పెదవినుము.

కం. ఉరగేంద్రు కోరలైనను
బెఱికెద మంభోధినైన ◌ వెస హారియింపన్
బఱపెద మస్త్రంబుల భీ
కర యమగతినైన మాన్ప ◌ గలుగుదుమమ్మా.

సీత—నాయనా! (కౌగలించుకొని)

గీ. కన్నకొడుకులు తల్లుల కష్టములను
దీర్తు మమ్మరో! యనియెడి ◌ తేనెపల్కు
వినుటకంటెను భాగ్యంబు ◌ వేఱెకలదె
మాటచేతనె నావంత ◌ మాసిపోయె.

లవ—అమ్మా! మాటలకేమికాని నీవిచారమునకు గారణముజెప్పుమా!

సీత—కుమార! నాకేమి కావలసినను తెచ్చియిచ్చెదవా?

లవ—ఇంకను సందియమా! వేగచెప్పుము.

సీత—బిడ్డా! నేనొకవ్రతము చేయవలసియున్నది. అందులకై బంగారు తామరపూవులు కావలసియున్నవి.

లవ—అమ్మా! అవియెక్కడనుండును.

వాల్మీ—వత్సా! అవి శ్రీరామునిపుష్పోద్యానమున నున్నవి.

లవ—అట్లైన నేను తెచ్చుటకు సందియమేమి!

సీత—ఏమి! తస్కరించి తెచ్చెదవా!

లవ—తస్కరించుట కంత చేతకానివాడనుకాను. నేనెట్లు తెచ్చెదనో చెప్పెద. వినుము.

చం. అనుజులతోడ నా హనుమ దాదులతో రఘురాము డాహవం
బున కరుదెంచినన్ దృణ సమూహము వాయువు పారదోలు రీ
తిని నిముషంబులో శరహతిన్ భువిగూలిచి స్వర్ణపద్మముల్
బనివడి దెచ్చువాడ లవ పౌరుష మంబరవాసు లెన్నగన్.

వాల్మీ—(తనలో) నావిద్యలు సక్షేత్రమందు జల్లిన బీజముల వలె సఫలములగుగాక (ప్రకాశముగ) వత్సా! మేలు! మేలు!

సీత—ఆయుష్మంత! లవకుమార!

గీ. బాల్యచాపలమున నిట్లు పలుకుచుంటి
వన్న! శ్రీరాము విక్రమ మెన్నవశమె
సమర కర్కశుల సమాన శౌర్యనిధులు
సాహసము వల దారామ చంద్రుమీద.

లవ—తల్లి! వారట్టిశౌర్యనిధులైనను,

ఉ. ఎప్పుడు పౌరులాడుకొను నొగిలిమాటల నమ్మి సీతపై
దప్పుఘటించి గర్భవతి దారుణకానలపాలు చేసెనో
అప్పుడె రాము తేజము సమస్తము బగ్గునమండిపోయె న
న్నిప్పుడు జైత్రలక్ష్మి వరియించుట శంకయె నమ్ముమమ్మరో.

సీత—(తలవంచి యూరకొనును)

వాల్మీ—వత్సా! లవకుమార! నేను నీకు రామాయణమందలి యుత్తర కాండము చెప్పలేదే. సీతనడవులవిడచెనని నీవెట్లు తెలిసికొంటివి?

లవ—కొందరు చెప్పగా వినియున్నాను.

సీత—నాయనా! సీతయెందున్నదో యెఱుగుదువా! ఆమె నెన్నడైన జూచితివా!

లవ—పాప మామె గర్భవతియై యీయడవుల నిడుమలగుడుచుచు హా రామ! హా రామ! యని యెడలుచున్నదో నాకేమి తెలియదు. ఆమెను నేను చూడలేదు.

సీత—పోనిమ్మా! శ్రీరామచంద్రు నెన్నడైనచూచియుంటివా!

లవు—శ్రీరాముని చూడలేదు. కాని కేవలము శ్రీరాముని బోలిన నొక వెఱ్ఱివానిని జూచితిమి.

వాల్మీ—ఆ వెర్రివాడు శ్రీరాముని బోలినవాడని యెట్లు తెలిసికొంటివి.

లవు—తాతా! అట్లనెదవేల నీవురచించిన రామాయణము లో శ్రీరాముని లక్షణమును గుఱించి మేము చదువలేదా!

సీత—బిడ్డా! ఎట్లు చదివితివో చెప్పుమా!

లవు—శ్లో॥ రామంశ్యామల కోమలాభ్రవపుషం రాజీవపత్రాననం
లక్ష్మీస్థానవిశాలవక్షమమలం లావణ్య వారాన్నిధిం
ధాత్రీరక్షణ దీర్ఘబాహుయుగళం ధర్మప్రతిష్ఠాకరం
భక్తాభీష్ట వరప్రదానహృదయం భవ్యం సదాహంభజే.

అని చదివితిమి. ఇందలి లక్షణములకు సరిపోయిన నొక పిచ్చివానిని మేము క్రొత్తకొమ్మచ్చులాడుచు నన్నయు నేనును జూచితిమి.

వాల్మీ—వత్సా! అతడు వెర్రివాడని మీ రెట్లు తెలిసికొంటిరి.

లవు—తనపేరే వెర్రివాడటనుఖవైఖరియు గూడనట్లేయున్నది.

సీత—కుమారా! అతనితో మాట్లాడితిరా! అత డేమనినాడు.

లవు—అమ్మా! మమ్ముజూచి మీ రెవ్వరి పిల్లలు? ఎందు జను వుకున్నారు? మీతల్లిదండ్రులు సజీవులై యున్నారా! వారిపే రేమని యడుగుచు గన్నులనీరు తుడచికొనుచు మమ్మాలింగనముజేసి ముద్దు లాడి తనలో తా నేదియో పలవరించుచు బోయినాడు.

వాల్మీ—వత్సా! మీ రేమని ప్రత్యుత్తర మిచ్చిరి.

లవు—మీమనుమలమనియు మీకడనే జదివితిమనియు మా తల్లిపేరు పావని యనియు మాతండ్రి దేశాంతర గతుడయ్యెననియు జెప్పితిమి.

సీత—(తనలో) అక్కటా! ఇంతగుచ్చి గుచ్చి యడుగువాడు రామచంద్రుడుకాక యన్యుడుండునా! (ప్రకాశముగ) బిడ్డా! అతడింకే మైన నడిగెనా!

లవ—అమ్మా! వెర్రికి వేయి విధములన్నట్లు గద్గద కంఠుడై పలుమాటలు మమ్మడిగినాడు. సదుత్తరము జెప్పితిమి. వానిప్రశంసమ నకేల. కాని నేనిపుడే పోయి స్వర్ణకమలములదెచ్చెద. నెన్నికావలయునో చెప్పుడు.

వాల్మీ—పావనీ! నీవు బాలుని విషయమై సంకోచ పడక పోనిమ్ము. లవకుమార! ఆవ్రతము తొమ్మిది దినములు చేయవలసి యున్నది. మొదటి దినమున దొమ్మిది తమ్ములు. మఱిదినమున పదు నెనిమిది. ఇట్లే ఒకనాటికంటె మఱియొకనాడు తొమ్మిది చొప్పున హెచ్చుగా కావలయును.

లవ—తాతా! ఇదే నమస్కరించుచున్నాను. నన్నాశీర్వదించి యనుపుడు. అమ్మా! ఇదే నమస్కారము. వేగబూవులు దెచ్చెదను.

వాల్మీ—వత్సా! పోయినచోట విజయమునుగాంచి సుఖమున వచ్చెదవుగాక!

సీత—బిడ్డా! విజయలక్ష్మితో స్వర్ణకమలముల దెచ్చెదవుగాక!

లవ, వాల్మీకి, సీత—(నిష్క్రమించుదురు)

---

3 రంగము—పుష్పోద్యానము.

లవుడు—(ధనుష్పాణియై ప్రవేశించి)ఆహా! యేమీ యీయుద్యానవనరామణీయకము మిక్కిలి ఆహ్లాదకరముగనున్నదే!

చ. చదువులెకాని కావ్యముల ॥ జక్కగ గేళివన విలాసముల్
ముదముగ జూడలేదెపుడు ॥ ముచ్చటకగ్గెడు నీవనంబు సం
పద దిలకింపగా నడవి ॥ పల్లెలవారికి రాజభోగ్యముల్
గదియుటె యబ్బురంబు కద! ॥ కన్నులపండువయయ్యెనద్దిరా.

ఎన్నిదినంబులు విలోకించినను, యీపుష్పోద్యానశృంగారము తనివితీరదు. కదా! అల్లదే బాలభాస్కరకాంతులు. ప్రసరించుటచే మఱింతవన్నెకెక్కి తళతళలాడుచున్న రేకులుకలిగిన బంగారుతామరపూవులు లక్ష్మిని బంగరుతొట్టిలో బెట్టి మారుతసేవకుం డూచుచున్నాడో యనునట్లు గాలికిగదలుచు దుమ్మెదల కందక యాకొలనులో నెట్లొప్పుచున్నవో కోసికొనిపోయి మాతల్లిపావని కొసంగెదనుగాక. (నడచును)

భటుడు—(ప్రవేశించి) ఆ. ఆ. ఆగుమాగుము యెవ్వడవునీవు?

లవుడు—ఏమి నాపేరు నీకెందులకు.

భటు—ప్రవేశింపరాదు యీకొలనిలో బ్రవేశించుటచేత.

లవుడు—బంగారుతమ్ములకై దిగుచుంటిని.

భటు—నీవుస్పృశింపరాదు. వేగనావలకుబొమ్ము. ఇది శ్రీరామచంద్రుని యాజ్ఞలోనిది. చిన్నతనముచేత దస్కరింపవచ్చితివి. తెలిపితిని. కావున వేగబొమ్ము.

లవు—నేనుకమలములదీసికొనక పోవువాడనుకాను. శ్రీరాముడుకాదు. రాముని ముత్తాతవచ్చినను నన్నడ్డుకొనలేరు.

భటు—ఓహో! చూపులకు బిల్లడవైనను మాటలుపెద్దవే చెప్పుచుంటివే మునిబాలకా! ఆశ్రీరామచంద్రుని పరాక్రమ మెఱుంగక యట్లుపలుకుచున్నావు. చెప్పెదవినుము.

గీ. సకలరాక్షస నిచయంబు ఁ సంహరించి
మునులబాధల దీరిచి ఁ భూమినెల్ల
నిష్కళంకత నేలెడు ఁ ముష్కరుండు
రాముపై గత్తిగట్టగా ఁ రామనీకు.

మఱియునిన్ను జూచిన నాకుముచ్చటయగుచున్నది. నీయందునాకు బ్రిభుభక్తి పొడముచున్నది. నీవునావెంటవచ్చితివేని యీరామచం

డ్రిడు నిన్ను గౌగిటనాదరించి నీకుగావలసినన్ని పైడితమ్ములనొసంగును. కావున నీవుసాహసింపకుము.

లవు—ఓరీభటుడ!

గీ. గర్భభారాల సనుతన కాంత నడవి
విడచుపట్టున రాముని విక్రమంబు
పౌరుషంబెల్ల యుపయోగ పడెను కాని
నన్ను గెల్వగ దచ్ఛక్తి సున్నసుమ్మి.

భటు—అయ్యా! నిష్కారణము సమరమేల? యొక్కసారి రామచంద్రు నంతికమునకు రమ్ము. నీకు గావలసిన తామర లిప్పించెద నంటిని. కదా!

లవు—ఓరీవనరతుక!

గీ. యాచకుడగాను మీరాము నాశ్రయింప
పిరికివాడనుగాను సంగర మనంగ
రాముడేకాదు పురహర బ్రహ్మముఖులు
వచ్చినను గూల్చికొంపోదు బద్మవితతి.

భటు—అటులైనమానవా!

లవు—మానను.

భటు—నీవు చిరుతవాడవగుటచే నింతవఱకు జెప్పితిని. నీవువినకున్న నాగదచేనిన్నుమూర్ఛిల్లజేసి మాప్రభువుచెంతకు గొంపోదును. (గదయెత్తి మీాదికివచ్చును)

లవు—సరే! యీానాయవ్యాస్త్రమున నీవు రామునిపాదముల బడుదువుగాక. (శరము బ్రయోగింప వాడుకొట్టుకొనిపోవును.) ఇంతటితో నేను కమలములగొనిపోరాదు. వీనియవస్థగాంచి రాముడు మఱల గొందఱబంపును. వారినిగూడ నెగురగొట్టి సంపూర్ణజయమునుగాంచి తరువాత కృతకార్యుడనై ఆశ్రమమునకుబోవుదును. (ముందుజూచి)

అదుగో. మరలనొకదండు వచ్చుచున్నది. వారిని నాసమక్షమునకురాక మునుపే యీయస్త్రముచే దూలించెదనుగాక. (బాణము ప్రయోగించును) ఇకజయమందితిని. నేటికి గమలములగొంపోయెద. ఇట్లేప్రతి దినమునువచ్చి వచ్చినవారిఁదూలించి కొంపోవుదును. (కమలముల గోసికొనిపోవును)

లవకుశ.

పంచమాంకము.

రంగము:—వాల్మీక్యాశ్రమము. [వాల్మీకి సీతయు బ్రవేశించెదరు.]

వాల్మీకి—అమ్మా! పావని మన లవుం డింకనూ రాలేదని నీవు.
శంకింపకుము.

గీ. హరిహరాదులైన । నతనిజయించుట
కల్ల, నామమాట । పొల్లుకాదు
ఉల్లమందు నీవు । తల్లడ పడకమ్మ
పద్మములను గొంచు । వచ్చు నిపుడే.

సీత—తండ్రీ! మరేమియు లేదుకాని.

గీ. కుశుని సాయము లేక యా । కుఱ్ఱడొకడె
పద్మముల దేవపోవుట । భయముకలిగె
రామశాసనమును దాట । రా దెవరికి
గాన నేమయ్యెనోయని । కలగుచుంటి.

వాల్మీ—లవు డొక్కడేగినను భయము లేదు.

కుశు—(ప్రవేశించి) అమ్మా! తమ్ము డింకనూ రాలేదా!

సీత—బిడ్డా! రాలేదోయి నీవు సహాయమున్న నాకింతభయ-
ము లేకపోవునుకదా!

లవుడు—(ప్రవేశించి) తల్లీ! స్వర్ణపద్మంబులివే తెచ్చినాను.
(సమర్పించును)

కుశు—తమ్ముడా! రామసైన్యమును నిరోధించితివా?

లవు—నిరోధించి వారందర నెక్కకోలచే రాముని చరణముల మీఁదబడునట్లు గొట్టితిని.

కుశు—వారు రాముని గూర్చి నీతో నేమైన పల్కితిరా!

లవు—పలికినారు. ఈవిధముగ సమాధానమును జెప్పితిని.

గీ. గర్భభారాల సనుతన ॥ కాంతనడవి. (అనుపద్యమును మరల జదువును)

కుశు—బలే బలే తమ్ముడా! చక్కనియుత్తరమిచ్చినావోయి.

వాల్మీ—వత్సా! లవకుమార! అతనిభార్య నతఁడు విడచిన నీకంతకష్టమేల.

లవు—తాతా! ఎవరిభార్యయైన నేమి. దూరమాలోచింపక దయారసమూర్తియని ప్రఖ్యాతిని వడసియు నిట్లు కఠినమును వహించినాఁడని నాకు గోపము కాని వేఱొండు కాదు.

కుశు—తమ్ముని మాట సత్యము. సహజకఠినులట్లు చేసినారన్న నాగొడవ యెవరికి గావలయును.

సీత—(కుమాళ్ళను కౌగిలించుకొని) వత్సలార!

గీ. అనుపమవియోగ ॥ వహ్నిచే నడలుచున్న
నన్ను గావగ బుట్టిన ॥ చిన్నలార
వినత గరుడునిచే జెఱ ॥ విడచినట్లు
లేను మీకతమున గష్ట ॥ మీగుదాన.

కుశు—అమ్మా! దేశాంతరగతుఁడైన మా తండ్రిని గూడ నెట్లో కనుగొని తెచ్చెదము. విచారింపకుము.

పౌరవృద్ధు—(ప్రవేశించి) ప్రాచేతసమునీంద్ర! శ్రీరామచంద్రుం డశ్వమేధ యాగము సేయునట. తమరు వచ్చి సంకల్పము జేయింపుడని నన్ను బంపవచ్చితిని. మీరు మీశిష్యులతో రమ్మని నాముఖమున బ్రార్థించినారు.

వాల్మీ—పౌరవ్య! అట్లేవచ్చెదనని చెప్పుము. పొమ్ము.

పౌరవ్యు—చిత్తము (నిష్క్రమించును)

వాల్మీ—కుశలవులార! మీరునావెంటవచ్చి నాకవిత్వము సార్థకమగునట్లాసభలో రామాయణము గానముసేయవలెను.

కుశు—మహాభాగ్యముకదా!

లవు—తాతమాట శిరసావహించినాను.

వాల్మీ—యీవ్రతమును సాంగముజేయుదము రండు.

(అందరు నిష్క్రమించెదరు)

---

2 రంగము—సభాభవనము

[రామవశిష్ఠులు మఱికొందరు ప్రవేశింతురు]

రాము—గురువర్యా! వశిష్ఠమునీంద్ర!

చ. ధరణి ప్రశాంతము న్గలిగె ఽ దానవవంశములంతరించె బా
మరకులమున్ హరించె ముని ఽ మండలి భీతియొకింత లేకసం
చరణముసేయుచుండె ఋషి ఽ సత్తమ! సంతతశంకరార్చనా
పరులవధించుటన్ గలుగు ఽ పాతక మింకహరించు టెట్లొకో

వశిష్ఠు—రఘుకులతిలకా!

గీ. దుష్టసంహారణంబును ఽ శిష్టజనుల
బ్రోచుటకుగాదె! నృపులు ప్ర ఽ భూతులగుట
కాన నీకిందు నుంతయు ఽ గలుగ దఘము
క్షితిని నీజన్మమది జగ ఽ ద్ధితముకాదె.

కావుననీవందులకై యోజింపనవసరములేదు.

రాము—గురువర్యా! మీరానతిచ్చినది సత్యమేకాని ఆరావణాదులు శంకరపూజాతత్పరులు. వారలవధించిన పాతకముపోవుటకైయుపాయము నానతీయుడు.

వశిష్ఠు—యుపాయమున కేమున్నది. నీతలచినట్లశ్వమేధయాగమును సేయుటయే. కాని,

గీ. జానకీదేవి లేకుండ జన్నమెట్లు
పరిసమాప్తిని బొందునో పార్థివేంద్ర!
కానవాల్మీకిముని సన్నిధానము నను
వెలయు జానకినిటకు తప్పింపుమయ్య.

రాము—గురువర్యా! అదెట్లుపొసగును. అపయశమింకను నంతరించినట్లగపడదుకదా!

మ. పలుగాకుల్ సడిచేసిరన్న త్రపచే బద్మాక్షి వైదేహి కా
నలలో డింపగబంపి నేనిటను సన్న్యాసిస్థితిన్ గట్టనై
కలుషం బార్చుకొనంగ నెంచి యొక యజ్ఞం బాచరింపంగ నే
కలనన్ బిల్వగబొతు నారడియు లోకంబందుజల్లారదే.

స్వామి! పురాకృత దోషవశంబునం జేసి భార్యనుకలిగియు లేనివాడనైతినికదా! ఆమెను బిలువకుండ మఱియొకసాధనంబును యోజింపుడు.

వశిష్ఠు—భార్య యప్రత్యక్షమైనపుడు సువర్ణముతో భార్యావిగ్రహమును జేయించి ప్రక్కనుంచికొని కార్యమును గడపుకొందురు.

రాము—అటులైనసరియె. లక్ష్మణా! నీవుపోయిబంగారుసీతను రచించి తెప్పించుము.

లక్ష్మ—చిత్తము (నిష్క్రమించును)

[వాల్మీకి కుశలవులతో బ్రవేశించును]

రాము—(లేచి)స్వామి! ప్రాచేతసమునీంద్ర! అభివందనముల సేయుచున్నాను. యీయుచితాసనము నలంకరింపుడు.

వాల్మీ—రామచంద్ర! యాగఫలప్రాప్తిరస్తు.

వశి—వాల్మీకి సంయమీంద్ర! యీబాలకులెవ్వరు.

వాల్మీ—మీరు నాశిష్యులు. రామభద్రా!

గీ. యజ్ఞభోక్తవు కర్తవు యజ్ఞమూర్తి
వీవు సచరాచరంబుల సృష్టి సేయు
గావ సంహారమొనరింప గర్తవీవు
నిన్ను దీవింప మేమెంత సన్నుతాంగ.

రాము—మహాత్ముల యాశీర్వచనఫలము. ప్రాచేతసమునీంద్రా! భవాదృశుల యాగమనంబునం జేసి పవిత్రితుఁడనైతిని. మీరు సమక్షమునను౦డి నాయొనరించు హయమేధంబునకు సంకల్పము జేయించెదర నిప్రార్థించుచున్నవాఁడను.

వాల్మీకి—అటులే చేయించెదను.

వశిష్ఠు—ఆర్యా!

గీ. అజునిముఖమున వేదము లట్లు మీము
ఖంబునను గ్రొత్త ఛందస్సు కలిగెనంట
యిట్టిసభ మీరు చేసిన యట్టికృతిని
వినగఁజేయవె! యానంద విభవమలర.

వాల్మీ—వశిష్ఠ మునీంద్రా! అటులే పాడించెదను. వత్సలార యీ రామచంద్రునిచరిత్రమును నారదునివలన నేర్చినగాన ఫణితితోఁ బాడుఁడు.

కుశు—మహాప్రసాదము.

రాము—(తనలో) ఈ బాలకులను నేను మున్నొకనాఁడు శంబూకవధార్థ మరుగునప్పుడు చూచి సంభాషించియుంటిని. అక్కటా! నా యర్థాంగి జానకి బిడ్డలవలె దోఁచుచున్నారు. నిక్కమే యయినయెడల నెంతయు గృతార్థుఁడనుకదా!

గీ. నాదరూపమె పుణికికొన్నారు మీరు
లీలఁజూడఁగ రాగాబ్ధి వేలదాఁటె

గొడుకులని కౌగలింతునా ? దుఃఖముచేత
నన్నుఁ జూచిన వీ రెల్ల ? నవ్వకున్నె.

అంతియేకాక సీతాముఖలక్షణములు కూడ వీరియందచ్చున గుద్దిన ట్లగపడుచున్నవి. మాతల్లి పేరేమన జగన్మాతయనియు బుణ్యాయనియు పావనియనియు జెప్పినారు. ఆనామములు విశేషణములుకాని నిజమైన నామము తెలియదయ్యె. అన్నన్నా ! ఈయదృష్టహీనున కింతటికొడుకులు కలుగుదురా!

భటుడు—(రామునితో జనాంతికముగ) మహాప్రభో! బంగారు తామరలకై వచ్చి మమ్ము మీచరణముల బడునట్లు కొట్టిన బాలుడీ రెండవవాడుసుడీ !

రాము—ఓయీ! అప్రశంస నిప్పుడేల ? యూరకుండుము.

లవు—అన్నయ్యా ! రామాయణమును బాడుద మారంభించుము.

లక్ష్మ—(ప్రవేశించును)

కుశుడు—(జనాంతికముగా లవునితో) తమ్ముడా ! నాడు మన కడవిలో గనుపించి వెర్రివాడనని చెప్పి కన్నీరువెట్టుకొని మనల ముద్దాడినవాని చిహ్నాము లీశ్రీరామమూర్తియందు పొడకట్టుచున్నవి సుమీ!

లవు—అవును. మనలగాంచి యిప్పుడును తనలో దానేదియో యుస్విలులూరుచున్నవాడు.

వాల్మీ—వత్సలార ! ఇక రామాయణమును బాడుట కారంభించుడు.

కుశు—చిత్తము. ఓమహాప్రభో సభ్యులారా! ముందు మా గురువైన వాల్మీకిమహర్షి ముఖమునుండి వెలువడిన నవ్యఛందోరూపకమైన కవితా సారస్వతము బాడెదము వినుడు.

శ్లో॥ మానిషాదప్రతిష్ఠాంత్వ మగమశ్శాశ్వతీస్సమాః
యత్క్రౌంచమిథునాదేక మవధీః కామమోహితమ్.

లవు—ఇదే రామాయణ పుణ్యచరిత్రమును బాడెదము.

పాట కాంభోజిరాగము ఆదితాళము.

శ్రీరామునిచరితామృతము జేకొత్రాగ రేమీరు. (శ్రీరాము)

1 తరణి కుల చంద్రుడైన దశరథభూమీపాలునకు
నిరవొంద రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు జనియించిరి. (శ్రీ)

2 తాటకీసుబాహుముఖుల గీటడచి కౌశికుజన్నము బా
హాటముగా నేలి పాదరజమున మోటురాతినహల్య జేసిన. (శ్రీ)

3 శివునిచాపమును విరచి సీతనుకళ్యాణమయి, భా
ర్గవుని గర్వమునుహరించి క్రమ్మరనయోధ్య కేగిన. (శ్రీ)

4 గురునియానతి రాజ్యము భరతునకొసగి లక్ష్మణు
తరుణిసీతా! గొనుచు వనుల దిరుగవ్రతియై పోయినట్టి. (శ్రీ)

5 పంచవటియందుసీత వంచకుడై రావణుడుహరి
యించ హాసీతా హాసీతా యంచుగానలెల్ల కోసిన. (శ్రీ)

6 శోకమునదిరిగి ఋష్య మూకమున సుగ్రీవాహనుమం
తాకపులతో స్నేహముజేసి లీకవాలినినురుమాడిన. (శ్రీ)

7 వానరసేనలతోడ వారిరాశిని బంధించి
దానవసేనలతోడ దశకంఠునిరూపుమాపిన. (శ్రీ)

8 అలంకాసామ్రాజ్యమునకు అవిభీషణునిలిపి పుడమి
పట్టి సీత నేలియయోధ్య పట్టాభిషిక్తుడైనట్టి. (శ్రీ)

వశి—బళిబళీ! ప్రాచేతసమునీంద్రా! వానచినుకులు శుక్తి లోబడి ముత్యములైనట్లు మీకవితారసబిందువు లీయర్భకుల హృదయమునబడి యమృతబిందువు లైనవి.

లక్ష్మ——(తనలో) అహా! యీకుమారుల రూపురేఖావిలాస విద్యల నెంతనికొనియాడుదును. కేవలము మాయన్నగారిని బోలియున్నారు. అంతియెకాక జానకీదేవి ముఖలక్షణముల సొంపు వీరివదనముల గన్పట్టుచున్నది. నాడుమావదినగారిని దోడ్కొనిపోయి వాల్మీకి మున్యాశ్రమారణ్యమునగదా! విడచివచ్చినది ఆమె యీపుత్రులగాంచి యుండదుకదా! అక్కటా! అట్టియదృష్టము మాకుగలుగునా! (రాముని వైపుజూచును)

రాముడు——లక్ష్మణా! మనకట్టియదృష్టము కలుగదు. ఈబాలురకు బది వేలవరాల బహుమతి నొసంగి పంపించుము. ప్రాచేతస మునీంద్ర! మీకరుణ నామీదప్రసరించినందులకు మీకువందనముల సేయుచున్న వాడను. మఱియు నీచిరం——(ఆగి) జీవుల గానవిద్యకుసంతసించితిని.

వాల్మీ——ఇపుడుకదా నాకృతికి సార్థకమును నాశిష్యులజన్మకు సఫలతయును గంటిని.

లక్ష్మ——ఓప్రాచేతసశిష్యులార! ఒకసారి నాచెంతకువచ్చెదరా!

కుశు——ఎందులకు?

లక్ష్మ——మిమ్ముల నాలింగనముజేసికొని బహూకరించుటకు.

లవు——చాలుజాలు. మీపుత్రులమనుకొంటిరా యేమి!

లక్ష్మ——మిమ్ముబుత్రులట్లు చూచుకొని ముద్దాడ దప్పా!

కుశు——తప్పా! తప్పున్నరా! యెన్నడును కఠినము నెఱుంగక దయారసమునసొప్పు పవిత్రులమైన మమ్ము మీబోటి మహాపాలు రంటరాదు.

లక్ష్మ——మీగానవిద్యకు మెచ్చితిమికదా!

లవు——మెచ్చెదరుకాక ముచ్చటలతో నేమిప్రయోజనము.

లక్ష్మ——శ్రీరాముని యానతిచేమిమ్ము వరాలచేబహూకరించుటకు.

కుశు—మీరు మెచ్చుకొనుటకు బాధలేదు. మాగురువుగారి సత్కవితకు గథానాయకులు శ్రీరాముండగుటచేత నాచార్యునానతిని వారిచరిత్రమును వారికి వినుపించితిమి. అంతియెకాదు.

ఉ. కానల దుంపలాకులును ♦ గాయలమెక్కుచు విద్య నేర్చుచున్
మానులమైన మాకుబహు ♦ మానము మీపది వేల్వరాలు కా
పీనము మాంజయో గొడుగో! ♦ వేలహితంబగుజన్నిదంబొ! ప్రి
జ్ఞానిధి కేల మీధనము ♦ చాలిక మేమది యొల్ల మెప్పుడున్.

శ్రీరామభూపాలుని ప్రమోదమే మాకు బహుమానము చాలును.

రాము—మహాత్మా! ప్రాచేతసమునీంద్ర! మీశిష్యులు సమానవిజ్ఞానులు. ఇక హయమేధమునకు సంకల్పమును జేయించుము.

వాల్మీ—వత్సలార! మీరిక మన యాశ్రమమునకు బొండు.

కుశు—మహాప్రసాదము. (కుశలవులు నిష్క్రమించెదరు)

వాల్మీ—రామచంద్ర! యజ్ఞమునకు సంకల్పమును జేసి యశ్వమును విడువవలెను. రండుపోవుదము.

(అందరు నిష్క్రమించెదరు)

లవకుశ.

షష్ఠాంకము.

రంగము—అరణ్యము.

[లవుడు రుచికుడు ప్రవేశించెదరు.]

రుచిక—లవకుమార ! అట్లైన నీవృక్షము పేరేదియో చెప్పుమా !

లవ—రుచికా ! చెప్పెదవినుము.

గీ. సకలమునులకు గట్టు వస్త్రంబులైన
భూర్జపత్రంబులొసగెడి భూమిరుహము
కాదె ! రామాయణమున వల్కలములంచు
జదువవే నీకు సుంత యోచనలు లేవే.

రుచి—ఓహో ! అలాగునా ! జ్ఞాపకమువచ్చినది.

లవ—ఈవనస్పతియేదో నీకుదెలియునా ! చెప్పెదవినుము.

గీ. జానకిని గొంచు లక్ష్మణ సహితుఁడగుచు
రాముఁ డడవికి జనుచు మార్గమున శృంగి
జేర పురిచెంతను తమాల విటపినీడ
నిలచినారని చదువమే చెలిమికాఁడ.

కావున నిది తమాలవృక్షము.

రుచి—నాకంటె నీవు చిరుతవాఁడవైయును నీకు జ్ఞాపకము మెండు.

లవ—అందులకే నీచదువ ధ్వాన్నమగుచున్నది.

రుచి—లవకుమార! అదేదో వింతమృగము వచ్చుచున్నది. చూడుమా!

లవు—ఓరీ! పిచ్చివాడా! అది తురంగముకాదా!

చ. చదువగలేదె మున్ను పశు శాస్త్రమునందున రెండుకర్ణముల్
పదములునాల్గు చామరపు వాలము కంఠముమీఁదజూలున్
సదునగు వీపునుంగలిగి చక్కనికన్నులనొప్పు జంతువున్
విదులు తురంగమంచు బుధు లిస్థలివాడుదురంచు మిత్రుఁడా.

(తురంగము ప్రవేశించును)

రుచి—సఖుడా! దాని మొగమున నేదియో లిఖితపత్రము కట్టబడియున్నదే కారణమేమోయి!

లవు—ఏదీ చూచెదను. (చదువును)

కం. వీరపతివ్రత కౌస
ల్యారమణీసుతుడు రాము డధ్వరవాజిన్
శూరతవిడచెను పట్టుడు
పౌరుష ముండినను లేక వందన మిడుఁడీ.

ఔరా! ఏమిది! ఎంతసాహసము.

కం. తనజననియే పతివ్రత
యని మనమున గర్వమంద నగునే! సాధ్వీ
మణులకు బుట్టినతనయులు
ఘనపౌరుషనిధులు భూమి గలుగరె! యూహూ.

రుచికా! ఇట్టిగర్వోక్తిని వ్రాసికొన్న రాముని పౌరుష మేమో చూచెదనుగాక! దీనినిగట్టివైచెదను. (కట్టును)

రుచి—వద్దు వద్దు లవకుమారా! దీని వెంటన సహాయశూరులు వచ్చియుందురు. ప్రమాదము సంభవించునుసుమీ! రామునితో పోరాటబెట్టుకొనరాదు.

లవు—ఛీ! భీరుడా! నన్నువారింపకుము.

గీ. తురగరక్షకులేకాదు \ హరిహరాదు
లైన నెదిరించి తద్గర్వ \ మణచివైతు
పౌరుషము రామునకెకాక \ పరులయెడల
గలదొ లేదొ పరీక్షింప \ గలరు మీరు.

రుచి—అయ్యయ్యో! నామాటవిని దానిజోలిపోకుము. ఆ రవి వంశప్రదీపకుల పరాక్రమము నీవెఱుంగవు.

గీ. ప్రళయకాలాగ్ని దృటికి నా \ ర్పంగవచ్చు
విషఫణీంద్రుని కోఱల \ బెఱుకవచ్చు
జలధి నింకింపవచ్చును \ జలముపట్టి
కాని రామునకెదురాడ \ గలుగ రెవరు.

లవు—మతేమియు భయములేక. నీవుజడియకుము.

రుచి—చెట్టుగొట్టి మీదవైచికొనుచున్నావుసుమి!

లవు—అగుగాక.

భటుడు—(ప్రవేశించి) మునిబాలకులార! ఇది శ్రీరామ చంద్రుని యశ్వమేధతురంగము దీనినిమీరుపట్టుకొనరాదు. విడువుడు.

లవు—ఔను. యెఱింగియుండియే కట్టినాము.

భటు—దానిమొగమున బట్టమును. జదివితివా!

లవు—ఆ

భటు—అర్థమయ్యెనా!

లవు—అర్థమెఱింగియే పట్టినానోయి. నిరర్థకుడా!

భటు—(తనలో) ఈబాలు డెవ్వడు? చెప్పుమా! రాముని నోట నుండియూడిపడినట్లున్నవాడు. (ప్రకాశముగ) అయ్యా! బాల్యపౌరుషముచేత బల్లిదుడైన రాముని పరాక్రమమెఱుంగకకట్టినాడవు. దీని వెంట లక్ష్మణసుతుండు చంద్రసేనుడు మొదలగు మహాపరాక్రమవంతులు

వచ్చియున్నారు నీవుమునివృత్తిలోనివాడవు బ్రాహ్మణుడవు వారితో జెలగాటము పనికిరాదుసుమి!

లవు.—ఓరీ మూఢుడ! నీవతిచావస్తముగ మాటలాడకుము నేనుగుఱ్ఱమును కట్టినానని నీయబ్బతో జెప్పుకొనుము మఱియొకసారి నోరెత్తితి వేని తన్నులుతిని పోయెదవు.

భటు.—ఓరబ్బ! ఈతడు సింగపుబిల్లవలెనున్నవాడే! మాచంద్రసేనునితోడ నేజెప్పి యంపెదను. (నిష్క్రమించును)

చంద్రసేనుడు.—(ప్రవేశించి చూచితనలో) ఓహో! యీబాలకుండు మాఅన్నగారిసభాస్థలమున రామాయణమును గానముచేసిన ప్రాచేతసుని శిష్యులలో నొకడుకదా! ఓహో! విద్యలయందేకాక యీయర్భకునకు రణమునందు గూడ సమర్థతకలదే. (ప్రకాశముగ) ఓమునిబాలక! యీసవనాశ్వము నేలబంధించితివి?

లవు.—దీనిముఖమున నీవ్రాతగలపట్టము నేలబంధించితిరి?

చంద్రి.—రామచంద్రునిఁమించిన పరాక్రమధను లున్నబట్టుడని.

లవు.—అంముచేత నేఁపట్టితిని.

చంద్రి.—అట్లయిన రాముని గెలువగలవా!

లవు.—ఒక్కశరమున.

చంద్రి.—మాటలుకావు సుమీ!

లవు.—కాదు. పోటరితనమే.

చంద్రి.—నీసోదరుడు మఱియొకఁడుండెనే?

లవు.—ఉన్నవాడు.

చంద్రి.—నీపేరేమి?

లవు.—ఎందులకీ సందెబేరములు? గుఱ్ఱముకావలసినఁ యెడ నన్నుగెల్చి కొంపొమ్ము.

చంద్ర—అదెంత సేపు క్షణమాత్రమున గెల్చెదను. నీవు బాలుడవని కొట్టుటకు జేతులాడక సామవాక్యముల జెప్పుచున్నాను.

లవు—ఓహో! అలాగునా! కడు గరుణాశాలివే! నీపేరేమి? యెవనిపుత్రుడవు?

చంద్ర—నేనులక్ష్మణుని కుమారుడను. చంద్రకేతుడందురు.

లవు—నీవు వేయిచెప్పినను నన్ను సమరమున గెల్చినగాని గుర్రము గొంపోవజాలవు.

లక్ష్మ—

ఉ. కారణమేమొ యీతనిని గాంచినయంతనె భ్రాతృభావమే
మీరుచునుండె నామదిని మిక్కిలి శౌర్యముపుట్టునయ్యె నో
కూరిమి తమ్ముడా! సవన ఘోటకము న్విడనాడిపొమ్ము ని
ష్కారణ మేలప్రాణముల గాసిల జేసికొనంగ వెర్రివై

లవు—చంద్రసేన!

గీ. భ్రాతృభావమేల బవరంబునకువచ్చి
సరగ వింటగూర్పు శస్త్రచయము.

చంద్ర—కుర్రవాడవనుచు గొంకుచునున్నాడ
నీదు పీచ మడతు నిక్కమిపుడే.

లవు—అట్లయిన నీపరాక్రమమును జూపుము.

ఇద్దరు—(బాణములను బ్రయోగింప చంద్రసేను పారిపోవును)

లవు—రుచికా! అల్లదే చంద్రసేనుడు మూర్ఛనొందినాడు. చూచితివా!

రుచి—ఇంతమాత్రమున సంతసింపకుము.

భటుడు—ఓరిబాబు! చంద్రసేనుడు మూర్ఛిల్లినాడని శత్రుఘ్నునితో జెప్పివచ్చెదను. (నిష్క్రమించును)

శత్రుఘ్నుడు—(ప్రవేశించి) ఓయీ మునికుమార! చంద్రసే

నుసిమూర్ఛిల్ల జేసితినని గర్వపడకుము. ఈశత్రుఘ్నుని గెల్చితివేని నీపస కనుపడును.

లవు—ఓహో! శత్రుఘ్నుడవా! నీవు మాటకేల రమ్ము రణమునకు.

శత్రు—

ఉ. ఓరికుమార! నాయెదుట నోడకనిల్వుము జన్యమందు నా
కూరిమిచంద్రసేను భువిఁ గూల్చితినంచును గర్వమేల దో
స్సారముగల్గియున్నను జయ్యన గెల్వుము నాశిలీముఖా
సారముచే నడంచెదను శత్రువిదారణు నన్నెఱుంగుమా.

లవు—శత్రుఘ్నా! నీనామము నేతిబీరకాయవంటిది సుమి!

గీ. ఒక్కలవణాసురునిఁబట్టి చక్కడంచి
నంత మాత్రాన మది గర్వమందదగునె
మీభుజబలము మించిన మేటిమగలు
లేకపోలేదు వసుధపై రాకుమార!

శత్రు—మునిబాలక! నన్నుమించిన మేటిమగలితరులున్నను నీవుమాత్రము నామ్రోలనిలువజాలవు.

లవు—ఇప్పుడే నీపస కనుపడును. నావాయువాస్త్రమున నిన్ను గూల్చెదఁగాచికొనుము. (బాణమువదలును. శత్రుఘ్నుడు పారిపోవును).

భటు—అక్కటా! శత్రుఘ్నుడు కూడా కూలెనే భరతుని దోడ్కొనివచ్చెదను. (నిష్క్రమించి భరతునితో బ్రవేశించును)

భరతు—ద్విజబాలక! శ్రీరామచంద్రుని హయమేధతురంగమును గట్టి, యాపదను దెచ్చికొనుచున్నావు సుమి!

లవు—అట్టిపట్టమునుగట్టి మీరేయాపద పాలగుచున్నారు.

భరతు—ఈభరతుని క్రూరనిరీక్షణ మాత్రమున ప్రాణముల గోలుపోవనేల? అశ్వమును విడచి నావెంటవచ్చితివేని శ్రీరామచం-

మ్రిడు నీకుగావలసిన మఱియొక యుత్తమాశ్వము నీయగలను. రమ్ము. నా వెంట.

లవు — ఇతరాశ్వములు నాకవసరము లేదు. కాని నీవు సంగ్రామమునకు వచ్చినావన్న నవ్వు వచ్చుచున్నది. యేమందువా?

గీ. ఇంటనుండి చిత్త ౯ మెఱుగక సతతము
రామ! రామచంద్ర! ౯ రామయనుచు
భజనసేయుచుండు ౯ వాడవు నీకేల
పోరుగోడవ లేచి ౯ పొమ్ము భరత.

భరత — లవకుమార! అందువలన నాకుగోపము రాదు. వాత్సల్యమె పొడమచున్నది. నామాటవిని నీకోరికదీర్చెదను. ఈతురంగమును విడువుము.

లవు — అభిమానహీనునకు గోప మేలవచ్చును.

భర — అక్కటా! యీ బాలు నిజూడగనే నాకు స్నేహభావమే కాని శత్రుభావ ముదయించుట లేదుకదా.

గీ. సమరమునకు మన్న ౯ సమ్మతింపను, వాజి
నొసగుమన్న నీయ ౯ డుక్కుమిగిలి
కొట్టజేతులాడ ౯ వెట్టుపోరొనరింతు
ప్రాణసంకటంబు ౯ వచ్చెనకటా.

లవు — రామాగ్నినాశరాసారమున ధృటిలోనార్పవై చెదను పలుమాటలాడక బవరమును సేయుము.

భర — అట్లులైన గాచికొనుము.

ఇద్దరు — (యుద్ధము సేయ భరతుడు పారిపోవును)

రుచి — వహవ్వా! భరతుడు కూడా కూలినాడు.

లవు — ఇప్పుడు నీకుగొంచెము ధైర్యముకలిగినదా! రుచికా!

[హనుమదాది కపులుప్రవేశించెదరు.]

హనుమం—లవకుమార! భక్తిపూర్వకమైన నానమస్కారమును స్వీకరింపుము. (చేతులు మోడ్చును)

లవు—ఓయి వలీముఖ! నీపేరేమి?

హను—స్వామి! నేను హనుమంతుండను. ఈతడుసుగ్రీవుడు. ఈతడుతారుడు.

లవు—రణమునకువచ్చి శత్రువునకు నమస్కరించుట పౌరుషమా!

హను—నీవు నాప్రభువవలె గనుబడుటచే నమస్కరించితిని.

లవు—అట్లైన నీకుశుభముకలుగును. రామసైన్యమును విడచి నాపక్షముననుండి నాశత్రువులతో రణమొనర్పుము.

హను—కుమార! కంఠీరవ! నీకుశత్రువుడుకూడ గలడా! జగములన్నియు నీయధీనములే! రాముడునీవాడే! యీయశ్వమును విడువుము. నిన్ను నీయన్నను నాభుజములమీద నెక్కించికొని శ్రీరాముని యంకపీఠమున గూర్చుండబెట్టెద. ఆమహాత్ముడు మిమ్ము బుత్రులగాజూచికొని సర్వసంపదలు మీకొసంగగలడు.

లవు—హనుమంత! ఇదేటి వెర్రిమాటలాడెదవు.

కం. నూరామడ పరిమితగల
వారాశిని దాటినట్టి కి బలమేమయ్యెన్
క్రూరుల దునుమాడిన దో
స్సారమువిడి వందనముల కి సల్పగ మేలా.

హను—అయ్యా! నా దోస్సారము మాసిపోయెనని కాదు. మీయందు నాకుబ్రభుభక్తి ప్రేమముచే నిట్లన్నవాడను. కావున నాప్రార్థనసంగీకరించి యశ్వమునువిడువుడు.

లవు—ఇటులైన దీనిముఖపట్టమును జించిపార వేయుము. లేకున్న దీనిని విడచువాడనుకాను.

హను—ప్రార్థించుచుంటినికదా!

లవు—నీమర్కటపు ప్రార్థన నాచెంత బనికిరాదుకదా!

హను—ఓయీపిచ్చిపిల్లవాడ!

మ. శతకోట్యర్కమరీచికా సహిత వి శ్వద్భీకరాటోప లం
ఘితపాథోధి మదీయ రూపమును నీ వీక్షింపఁగనైనన్ సమ
ర్థత నీకింతయులేదు చూడ ఘన సం గ్రామంబు నాతోడ నే
గతిసేయంగలవీవు పాపడవు నీ కార్యంబు జల్లాప్పుమా.

లవు—ఓహో! హనుమంత! నీరూపము జగద్భీకరమే యగుగాక! నాపట్ల నీప్రతాపమేమియు బనికిరాదు.

హను—వద్దుసుమా! చెడిపోయెదవు.

లవు—నన్ను నీవు బాగుచేయనక్కరలేదు.

ఉ. పాపుల రాక్షసాధముల బట్టి పలార్చితినంచు భీమమౌ
రూపముదాల్చి వారధిని రూఢిగదాటితినంచుగర్వమే
ప్రాపుగబల్కినంత నెను రంబునకు న్వానుదీయజుమ్మి నీ
యేపుసడంచివైతు నిలు మీ! పవనాత్మజ! యొక్కకోలచే.

(బాణమును బ్రయోగింప బారిపోవుదురు)

లవు—రుచికా! యిక్కడికి వానరమూక కూడ మూర్ఛిల్లినది. చూచితివా! అదిగో లక్ష్మణుడు కాబోలు వచ్చుచున్నాడు.

లక్ష్మ—(ప్రవేశించి) ఔరా! ఎంత యాశ్చర్యము.

చ. జగములదల్లడిల్లునటు సల్పగజాలు ప్లవంగపుంగవుల్
జగడములోన సోదరులు జయ్యనగూలిరి బాలుచేత మా
యగ గనుపట్టె నీబుడుత డా రఘురాముని యాత్మసంభవుం
డగుటకు సందియంబు కల దా! క్షితినన్యులకింతయొప్పునే.

ఓయి లవకుమార! నీవుదూరమాలోచింపక శ్రీరామచంద్రుని సవనాశ్వమును బట్టుటపాడికాదు. నీవీగుఱ్ఱమును విడచితివేని రాముని తోఁజెప్పి యింతకంటె మంచి యశ్వములఁ బది వేలిప్పించెదనురమ్ము.

లవు—లక్ష్మణ! నేనుదూర మాలోచింపలేదని నీవునాకునీతు లగరపుచుంటివా! చాలుజాలు! నింతవాఁడ వెప్పుడయినాఁడవు?

చ. అనయము భర్తబ్రోవ జనుసీ మా! యన నిష్ఠురవాక్యముల్ వచిం
చినదని ముక్కుమూ రెఱుఁగ ౹ జేసి ధరాసుతనొంటి కాననం
బున విడనాడి రావణుని ౹ మోమునకర్పణజేసినట్టి ల
క్ష్మణునకు నేఁడుజ్ఞాన మహి ౹ మంబులభించెనె! యేమి చిత్రమో.

కావున నీవు నాకు సుద్దులుచెప్పక వచ్చినపని జూచుకొనుము.

లక్ష్మ—లవకుమార! అది నావలన దోషమే. యెట్టివాఁడైన ను స్వాపరాధము నొప్పుకొనదగినదే. అది యటుండుము. రామచంద్రుని పరాక్రమమునైన గణింతువా లేదా?

లవు—ఎట్లు గణింతును. ఆరాముని పరాక్రమము నెఱుఁగని వారు గణింతు రేమో!

లక్ష్మ—(తనలో) అన్నన్నా! యీబాలుఁడు తప్పక మాజానకీ దేవి సుతుఁడగుటకు సందియములేదు. కాని యీతనికీ రహస్యమును నేను వెల్లడింపరాదు. సమరము మానుడు నన్న యజ్ఞఘోటకమును విడువడు. సర్వసేనలును మూర్ఛాసముద్రమున మునింగినవి. నోరెత్తకుండ బ్రత్యుత్తరముల నిచ్చుచున్నాఁడు.

ఉ. అంకమునందు జేర్చికొని ౹ హాయిగ ముద్దులనాడకుండ నీ
వంకను భ్రాతృపుత్రుని వి ౹ వాదమెర్పగ బోర గూల్పగా
జంకక వచ్చినాఁడను నృ ౹ శంసుడ మానుమనన్న నెల్లరన్
శంకదొఱంగి కూర్చె నెటు ౹ సల్పుదు దైవమ! తోచదేమియున్.

(ప్రకాశముగ) వత్సా! లవకుమార! నామాట విని యీ యశ్వమును విడువుము.

లవు—లక్ష్మణా! తప్పక నీ కీయశ్వమే కావలశిన యెడల నేను చెప్పినట్లు చేయుడు.

లక్ష్మ—ఎట్లు?

లవు—గీ. వాజి ముఖపత్రమును జించి వైవవలయు
నెప్పు డీ విధమున లిఖి యింపవలదు
నీకు నోడితినని వలె లోకమెఱుగ
నట్లు చేసిన గొంపోవు డశ్వమిపుడు.

లక్ష్మ—ఇక సమరము తప్పదు. దయారససమునకు బాత్రుడవు కావు. ఓ క్రూరా! ఆ శౌర్యనిధియైన రామునితో నీకు వైరము తగదుసుమి!

లవు—ఆ రాముని శౌర్య మేపాటిదో యనునదో చెప్పెద వినుము.

గీ. రాము పౌరుషంబు రాముడా సీతను
వనులకనుప బనికి వచ్చుగాని
సంగరమున నన్ను సమయింపజాలడు
నిశ్చయముగ నమ్ము నెమ్మనమున.

లక్ష్మ—ఓరీ! అర్భక! నిన్ను గెల్చుటకు రాముడు కూడ గావలయునా?

గీ. పసుల దోలినరీతి సు పర్వకోటి
జెలగి చెండాడిన మ హేంద్రుజిత్తుగూల్చి
నట్టి లక్ష్మణుడను నన్ను నాహవమున
గెలిచి యుండినకద! రాము గలనగనుట.

లవు—ఓయీ లక్ష్మణా!

గీ. శూర్పణఖ ముక్కు గోయుగ శూరవరుడ
వీవు, రావణుశక్తి ని న్నావిధమున

మూర్ఛమునొందగ మారుతి । మూలమునను
బ్రతికితివి లేకయున్న నీ । పాట్లు తెలియు.

లక్ష్మ—ఇట్లుఇనే గాచికొనుము. (బాణముల విడచును.)

లవు—(బాణమును వేయ లక్ష్మణుఁడు మూర్ఛిల్లును.) రుచికా! యీ లక్ష్మణుఁడుకూడ మూర్ఛిల్లినాఁడు. రాముఁడు వచ్చువఱకు మనము కొంత విశ్రాంతి నొందవచ్చును.

లక్ష్మ—(లేచి) ఓహో! లవకుమారా! పారిపోకుము. రమ్ము యుద్ధమునకు.

లవు—ఓయీ లక్ష్మణ! మరల బ్రతికితివా? అటులైన రమ్ము.

లక్ష్మ—(తనలో) ఈశౌర్యరాశి బ్రహ్మాస్త్రమునగాని లొంగడు.

[బ్రహ్మాస్త్రము విడచును.]

లవు—(మూర్ఛిల్లును.)

రుచి—అయ్యో! కొంప మునిఁగినది. యీవార్త మాపావనీదేవితోఁ జెప్పెదనుగాక. (నిష్క్రమించును.)

లక్ష్మ—హా కుమార! (సమీపించి)

గీ. ముంకుపట్టు పట్టి । మామాట వినవైతి
వకట! పుత్రి! మూర్ఛ । నందినావె
నిన్ను గన్నతల్లి । నీపాటు దిలకించి
యెంత యేడ్వగలదొ । వంతచేత.

హా! వీరకేసరికిశోరమ! నీయట్టి ముద్దుగల పసికూనతో నావంటివానికి రణమా. హా! అన్యాయము కదా! ఓ సైనికులార! నేనీకుమారున కిట్టి పాటొనరించితినని మా యన్నగారికి దెలుపుడు. నేనీ వీరకుమారుని గనిపెట్టుకొని యుండెదను. (తెరపడును)

---

2 వ రంగము—వాల్మీకాశ్రమము.

సీత—అక్కటా! నాయెడమ కన్నదరుచున్నది. అడవిలో నా నాథుండు రామచంద్రుడు విడిచిన హయమేధవాజిని నాకుమారుడు లవుడు గట్టివేసి వారి సైన్యములనెల్ల మూర్ఛలో ముంచివేసినాడట. అయ్యయ్యో! ప్రచేతసుండు సమీపమున నుండకపోవుటచే నెంత యవస్థ సంభవించినది. హా దైవమా! యికేదిదిక్కు! కుశకుమారుం డెందఱగెనో కదా?

కుశుడు—(హఠాత్తుగ బ్రవేశించి) అమ్మా! ధనువు. ధనువు.

సీత—అదేమిరా నాయనా!

గీ. సవనహయమును బంధించి శౌర్యమునను
రామసేనల లవుడు సంగ్రామమునను
మూర్ఛనొందించెననుకోపమునను లక్ష్మ
ణుడు తమ్ముని మూర్ఛిల్ల నొంచెనంట

సీత—హా లవకుమార! (మూర్ఛిల్లును.)

కుశు—తల్లీ! భయములేదు లెమ్ము లెమ్ము. నామాట వినుము.

సీత—(లేచి) ఏమి చెప్పెదవురా నాయనా!

కుశు—చ. జగములు మూడునుంగలసి సంగరరంగమునందు నిల్చినన్
బెగడుపడంగ లోకములు భీకరశస్త్ర చటచ్ఛటాగ్నిచే
దగులు వడంగ జేసెదను తమ్ముని దెచ్చెద నింతలోననే
పొగలకుమమ్మ సద్గురుని పూజలు విద్యలు రిత్త వోనే

సీత—నాయనా! అట్లు దండనోపాయమును మాని ప్రశాంత చిత్తుడవై నాతమ్ము డెఱుంగక యిట్లు చేసినాడని లక్ష్మణాదులతో జెప్పి వారి గుఱ్ఱమును విడచి తమ్ముని దోడ్కొని రమ్ము. ఇది ప్రమాద రహితమైన మార్గము నామాట వినుము.

కుశు—అమ్మా! యీ కుశలవు లంతపరాక్రమ హీనులను

కొంటివా! వారికి దోసిలియొగ్గుటకు నేను వీరపక్షమున నే యవలంబించి వారలనెల్ల నోడించి హయముతో దమ్ముని తోడితెచ్చెదను.

సీత—నాయనా! నాముద్దు చెల్లింపవోయి. ఆరామచంద్రుని పై హరిహరాదులైన గత్తి కట్టలేరు కదా!

కుశ—ఇపుడు సనసహాయముతో దమ్ముని తోడితెచ్చెదను.

ఉ. అప్పుడు రామచంద్రుడు నిజ । జ్యేష్ఠ సహోదరవర్గ మాజిలో
ముప్పున జిక్కఁజూచి మము । ముట్టడి వేయగ నీదుచేతకున్
జప్పునవచ్చు నీవు కృప । నల్పి తురంగ మొసంగుమమ్మ మే
మొప్పకయున్న దండనకు । నోర్తుము నన్నిపుడంపు మమ్మరో.

మఱియు నీవొక యుంగరక్ష దయచేసితివేని దానిని నాతమ్మునకుఁగట్టి మూర్ఛనుండి మరలించెదను.

సీత—బిడ్డా! అటులే యిచ్చెద. (రక్ష ఘటించి) కుశకుమార నేనే నిష్కలుషమైన పతివ్రతనైతినేని యీ రక్షను స్పృశించినంతనే లవకుమారుడు మూర్ఛనుండి తొలంగుగాక! (ఇచ్చును.)

కుశ—అమ్మా! నాకు శలవొసంగుము. దీవించుము.

సీత—వత్సా! విజయమును పొందుదువుగాక.

కుశ—(నిష్క్రమించును.)

సీత—అక్కటా! ఎంతపని పుట్టెను.

గీ. లక్ష్మణుడు తానె ననుకాన । లనుద్యజించె
నన్నుపోలికనున్న యీ । చిన్నికుఱ్ఱ
గాంచి నాపుత్రుడనుచు రూ । పించలేదొ
యెఱిగియే యిట్లు చేసెనో । కరుణలేక.

హా వనదేవతములారా!

సీ. విపినదేవతలార । వేవచ్చి బ్రోవరే
లలిత శౌర్యోదారు । లవకుమారు

దయజూపి మనుపరే ॥ తాపసేంద్రములార !
లలితశౌర్యోదారు ॥ లవకుమారు
ఆదరింపరె మీర ॥ లందరు తరులార
లలితశౌర్యోదారు ॥ లవకుమారు
బ్రతికింపరే నాసు ॥ కృత సంచయములార
లలితశౌర్యోదారు ॥ లవకుమారు

గీ. పంచభూతములార ! ర ॥ క్షించలేరె !
లలితశౌర్యవిలాసు నా ॥ లవకుమారు
రక్షణముసేయరే నవ ॥ గ్రహములార !
లలితశౌర్యవిలాసు నా ॥ లవకుమారు.

ఓ త్రింశత్కోటి దేవతలార నాశపథ మిదే యాలింపుఁడు.

గీ. ఏనె నిజమా పతివ్రత ॥ నేని రామ
చంద్రు పదభక్తిగలిగిన ॥ సాధ్వినేని
రహినొసంగిన నాయంగ ॥ రక్షవలన
మా లవుఁడు మూర్ఛ మునుగక ॥ మసలుగాక

అయినను తండ్రులతో గొడుకులకగు రణవార్తను బ్రాచేతస మునీంద్రులకు నంపించెదను. (నిష్క్రమించును.)

---

3 వ రంగము—అడవి.

[మూర్ఛిల్లిన లవునితో లక్ష్మణుఁ ప్రవేశించును.]

లక్ష్మ—అక్కటా ! దైవనిర్ణయమెట్లు పరిణమించినదో.

గీ. వినసహింపని నడిచేత ॥ జనకజాత
నడవి విడనాడినందున ॥ నామెసుతుని
గారవించెడు భాగ్యంబు ॥ కలుగదయ్యె
మొదినై పుత్రకునిమూర్ఛ ॥ ముంపవలసె.

ఏమిసేయుదును జన్మంపు గుఱ్ఱమును విడువుమని యెంత బ్రతిమాలినను విడువడయ్యె హా ! ఎట్లు విడచుదు.

గీ. శౌర్యసాగరుడౌ రామ ♦ చంద్రసుతుడు
జనకజా గర్భవారిధి ♦ చంద్రుడితడు
పరుల వీరోక్తిసైచనే పరుషమాలి
పోటువడి సింగపుంబిల్ల ♦ బాబ్బలిడదే.

(తెరలో) హా దురాత్మ ! లక్ష్మణ !

లక్ష్మ—(అదరిపడిలేచి) అల్లదే కుశకుమారుడు కాబోలు బ్రళయకాల భైరవానుకారియై వచ్చుచున్నాడు.

కుశు—(ప్రవేశించి)

ఉ. పోకుము పోకుమెచ్చటికి ♦ బోయెదవో రఘురాముతమ్ముడా
యీకుసుమాంగు నీ లవుని ♦ నేడ్తెర మూర్ఛిలజేసినంతనే
చేకురునే జయంబు జయ ♦ శీలత మీకులమెల్ల నేడు చీ
కాకుపడంగ జేయుటకు ♦ గా ! కుశు దుండెనటం బెరుంగవే ?

లక్ష్మ—కుశకుమార ? ఏల యాగ్రహించెదవు. నీతమ్మునిపాటు చూచికొనుము.

కుశు—నాతమ్ముని పాటున కేమికాని నీపాటిప్పుడు చూచికొనుము. (తమ్మునిజేరి)

కం. మాతల్లి యేపతివ్రత
యై తనరిన నంగరక్ష ♦ నంటినకతనన్
మ్మాతమ్ము డిపుడు లేచెడు
గాత మహామూర్ఛనుండి ♦ కడిమిమెఱయగన్.

(అంగరక్ష లవునికి గట్టును. లవుడులేచి ధనువుబట్టికొని)

గీ. పారిపోకుము లక్ష్మణా ♦ భండనమున
మూర్ఛనొందితినని నీకు ♦ ముద మదేల

యపుడె నీదగు దోశ్శక్తి నెల్లమాయ
జేసి మీవారిఁద్రోడ మూ । ర్ఛిల్లజేతు.

కుశు—తమ్ముడా ! లేచితివా !

లవు—అన్నయ్యా ! వచ్చితివా ! (కౌగలించుకొందురు)

కుశు—తమ్ముడా ! నీరిత్తో నీకు వైరమేలకలిగెనురా.

లవు—అన్నయ్యా ! యీయశ్వఫాలమునందలి పత్రమును జూచిన నెవ్వరైన నూరకుందురా !

గీ. రాముడే శూరుడంట యీ । భూమియందు
అతనితల్లియె ధర పతి । వ్రతయగునట
యెవని జనయిత్రిసాధ్వియై । యెసగలేదు
యిట్టిమాటల సహియించు । టెట్టులన్న.

అందుచే నీసవనాశ్వమునుబట్టితి.

కుశు—తమ్ముడా ! మంచిపనిచేసితివోయి.

లక్ష్మ—కుశకుమార! కొంచెము పెద్దవైనందులకు బాగుగ యోజించుము. మీకునుబౌరుషముండవచ్చునుగాని యుక్తాయుక్తమునరయుము.

గీ. అసురులనుజంపి భూభార । మడపివేయ
నవతరించిన శ్రీహరి । యనగబరగు
రామచంద్రుని విపుల ప । రాక్రమాగ్ని
రగులుకొనజేసి బ్రతుకుదు । రా ధరిత్రి.

కుశు—లక్ష్మణస్వామి ! రామాయణమెల్ల నామూలాగ్రముగ చదివిన మాకు రామునిప్రభావము దెలియకపోలేదు.

సీ. పడతిచావగనున్న । బడుగుదాటక నొక్క
శరమునగూల్చిన । సాహసంబు
పాత్రమై చివికిన । భర్గునిచాపంబు
బొడిచేసి మించిన । భుజబలంబు

పరునితో బోరెను । తరిఁ జెట్టుచాటున
బొంచి వాలినిఁగూల్చె । మింతశక్తి.
తెలిసికోలేక కో । తులచెల్మిచే సీత
జాడనుగనుఁగొన్న । జాణతనము.

గీ. నాగపాశమునను మేను । నవయుచుండ
నిజముగ ఖగేంద్రుఁడే కరు । ణింపకున్న
రాములక్ష్మణ వీర వి । క్రమ మదెల్ల
లోకము లెఱుఁగకుండునే । రాకుమార.

లక్ష్మ—(తనలో) అక్కటా! యీపసునిమాటలకు బ్రత్యుత్తర మీయఁజాలకున్నానుగదా! చెలికారమునకై యెంతప్రయత్నించినను సాగదయ్యె. (ప్రకాశముగ) వత్సలార! ఆయాకార్యములకు గొన్ని కారణములుంటచే నట్లు జరిగినవి కాని యామహాత్ముని పరాక్రమము నీవు విమర్శింపలేవు.

కుశ—విమర్శింపక పోలేను.

గీ. రాము డసమానమైన । పరాక్రమమున
బరఁగువాఁడని యెఱుఁగుదు । బరమసాధ్వి
సీతకుఁ ఖాఁగ్ని దగ్గమై । చివరకామె
యశ్రుధారలహోపఁకి । యాతరించె.

లక్ష్మ—(తనలో) యీమాటలచే నాకు శోకము హెచ్చుచున్నది.

కుశ—తమ్ముఁడా! లవకుమార! లక్ష్మణుఁడు శేషాంశచే జనించినవాఁడుకదా! మనము రామాయణములో చదివినాము.

లవ—అవును నిజమే.

కుశ—అందుచే నీలక్ష్మణుని గారుడాస్త్రముచే గూల్చెదను.

లక్ష్మ—వత్సా! ఇక సమరము తప్పదా?

కుశు—తప్పదు.

లక్ష్మ—ఈ నామాట నెక్కడాలింపుము.

ఉ. రామునియంకపీఠిక నిరంతరమున్ మిమ్ముబాదుకొల్పి స
ప్రేమను మీయభీష్టము లభింపగజేసెద నిశ్చయంబు సం
గ్రామ మదేల యజ్ఞతురగంబదియేల సమస్తరాజ్య ల
క్ష్మీమకుటంబు మీవశము జేసెద నావెను వెంటరాదగున్.

కుశు—మాకేమియు నవసరములేదు. మాకీ యజ్ఞఘోటమే కావలయును.

లక్ష్మ—అటులైన సమరమే కర్తవ్యమా!

లవు—ఆ సందియములేదు.

లక్ష్మ—అట్లయిన గాచికొనుడు.

కుశు—ఇదిగో (గారుడాస్త్రము బ్రయోగించును)

లక్ష్మ—హా! రామచంద్ర! (మూర్ఛనందును)

లవు—అన్నయ్యా! ఊర్మిళాజాని మూర్ఛిల్లినవాడు, రాముడీ తతు డిక రావలసియున్నది.

కుశు—అదిగో దీక్షితులువారు వచ్చుచున్నారు.

రాము—(ప్రవేశించి) అక్కటా! యీ బాలురచేత మః కుః మున కకాలప్రళయము సంప్రాప్తమైనది కదా!

చ. సమరధురీణులైన యను జన్ములు మువ్వురు సర్వసేనలున్
గ్రిమముగ నీకుమారుల ప రాక్రమవృత్తికి మూర్ఛనందె యా
గమునకు దీక్షితుండనయి క్రన్ననసేన రణంబుసేయగా
సమయముదారసిల్లె విధి చైదము లేమనవచ్చు నీశ్వరా!

యీకుమారుల నైఖరిచూడ నాప్రాణేశ్వరి వైదేహీబిడ్డలని తోచుచున్నది. నాబిడ్డ లేకాకపోయిన వీరికట్టి ప్రతాపముకలుగునా! పుత్రులేయగుగాక! స్థిరపడువరకును,

సీ. సుతులార రమ్మని { యతిమోదమున గౌఁగ
లించి ప్రేముడిని లా { లించరాదు
గాదిలిబిడ్డలా { రా దరిరమ్మని
అతిప్రేమమున ముద్దు { లాడరాదు
అంకపీఠికఁ జేర్చి { యలకలనువ్వుచు
శిరములాఘ్రాణము { సేయరాదు
బాలఖేలనముల { బలుమారు చూచుచు
నానందమున నోల { లాడరాదు
గీ. పుత్త్రుల విలాసములఁజూచి { పొంగకుండ
గటకటా! చెడ్డరవ్వ యొ { క్కటి జనించె
నేమి సేయుదు పైపెచ్చు { హితములేక
కన్నబిడ్డలపై గత్తి { కట్టవలసె.

(ప్రకాశముగ) ఓ వీరకుమారులార! ధర్మాధికారమున మహారాణులచే నియోగింపబడిన నాతోఁ గత్తికట్టుట మీవంటి ద్విజబాలురకుధర్మమా?

కుశు—ఆర్యా! పౌరుషముకల్గినవారేని యీసవనాశ్వమును బట్టుకొని పట్టమువ్రాసి తురంగముఖమునఁగట్టుట మీకు ధర్మమా?

రాము—ధర్మమే! యిది యజ్ఞాశ్వము.

కుశు—పౌరుషవంతులము కనుక నే పట్టితిమి.

రాము—మీరుమాయెడల సాపరాధులైనారు యేమందురా!

గీ. తొలుత బాగారుతమ్ముల { దొంగిలుటయు
బిదప సవనాశ్వమునుబట్టి { వదలకుంట
తాపసులవృత్తి జరియించు { ధర్మపరుల
కెంతయును నింద్యములుకావె { యోచిమాడ.

కుశు—పూజ్యుడ! అయ్యది నింద్యముకాదు.

గీ. భుజబలిమిఁజూపి బంగారు పూలఁగొనిరె
శౌర్యమున యజ్ఞతురగంబు సరగఁబట్టె
కానిమీవానిఁ దెక్కలి కానికరణి
చాటుపనిసేయ మీచేత జనువవలయు.

రాము—నేను చెట్టుచాటుననుండి వాలినిఁగూల్చుట నుపాలంభించుచున్నాఁడు (ప్రకాశముగ) వత్సలార! నావద్దనటులే చదువుకొనవచ్చును. గుఱ్ఱమును విడువుఁడు.

లవు—విడువము.

రాము—మీరు పసిబాలురగుటచే మిక్కిలి చెప్పుచున్నాను. నాపౌరుషప్రభావమును మీరెఱుంగరు తురగమును విడువుఁడు.

కుశు—ఓ మాయానాటక సూత్రధారీ!

గీ. ఆడువారిఁబట్టి యడవులకంపెడు
పట్ల మీమనశ్శక్తి పనికివచ్చె
నట్టినీపాపతాప మవనిజ దుఃఖాగ్ని
దగులువడి హరించె ధరణినాథ.

రాము—హా పరమేశ్వర! (మూర్ఛిల్లును)

లవు—అన్నయ్యా! మహారాజు మూలముదెగిన మందారవృక్షమువలె మాటచేతనే కూలినాఁడుగా!

కుశ—తమ్ముఁడా! స్వయంకృతాపరాధము పశ్చాత్తాపకరము కాదా! మహారాజా! శ్రీరామమూర్తి లెమ్ము లెమ్ము. వీరరస సమయమున కరుణారసము జూపరాదు.

రాము—(లేచి) హా వీరకుమారులార! నేను సర్వవిధముల వ్యర్థుఁడను.

కుశు—మావలన సార్థక్యమును బొందెదవులే.

రాము—సత్యము సత్యము. మీవలనే నేను సార్థక్యమును బొందఁగలను.

లవు—అట్లయిన సమరోన్ముఖుడు కమ్ము.

రాము—అక్కటా!

ఉ. చేతులు రావు పిల్లలను ౯ జెండగ భీకర శస్త్రసంహతిన్
భ్రాతలు మిత్రులాఁగలిని ౯ భండనరంగమునందుఁగూలె నా
చేతము మండఁజొచ్చె రణ ౯ సీమను నెట్టులసిద్ధమౌదు న
య్యో తలవ్రాత నీగతి న ౯ యోగ్యునిగా లిఖియించితే విధీ.

కుశు—మహారాజ! సవనాశ్వ ముఖపట్టమున నీరపతివ్రతయైన కౌశల్యాదేవి పుత్రుడననీ పౌరుషముగలిగినవారైన జెట్టుడనియు వ్రాసితిరే!

క. మీతల్లియేపతివ్రత
యై తనరెనె! ధాత్రిలోన ౯ నన్యలు లేరే
మాతల్లి పతివ్రతయై
భూతలమున వెలయలేదె! ౯ భూమీశమణీ.

రాము—వత్సలార! మీతల్లిపతివ్రతయని త్రికరణశుద్ధిగ నేనుజెప్పగలను. కాని లోకమున కాదుకాదు యీపాపపులోకమున నట్టి సత్కీర్తి వెలయుటకు నేను దైవమును బ్రార్థించుచున్నాను.

కుశు—మాతల్లిని నీరపతివ్రతకాదనిన యీపాడులోకములను భస్మీపటలముగ జేయక యూరకుందుమా!

రాము—తథాస్తు. మీమనోరథము లీడేరుగాక!

లవు—ఈయాశీర్వచనముల కేమిగాని యిక రణమున కుద్యమించుము.

రాము—బాలకులార మిమ్ముల ముందుగఁగొట్టగ నాచేతులాడవు. మీరే ముందుగ నన్నుగొట్టుడు.

కుశు—అట్లయిన నిదే కాచికొనుము.

(బాణముల ప్రయోగించును)

రాము—అక్కటా! యీబాణము లెంతచురుకుగ నాటినవి. (బాణమును విడచును కుశుని కంఠమునకు బూలమాలిక యగును.)

లవు—వహవ్వా! రామచంద్రా! నీవు జయించితివని మాయ న్నకు గంఠమున బుష్పమాలికను వేసితివా!

రాము—లవకుమార! నిన్నును ఆ విధముగనే బహూకరించెదను. (బాణమును విడువ బుష్పమాల యగును.)

లవ—బలే. రామచంద్రా! మమ్మిరువుర నీ సామ్రాజ్యమునకు బట్టభద్రుల జేసితివా!

రాము—వత్సలార! నాకంత యదృష్టము కలుగునా?

కుశు—మహారాజ! మొదలకీ చప్పిడి కోలలు తీవ్రమైన మహాస్త్రమేదో ప్రయోగింపుము.

రాము—(తనలో)

గీ. జగముల వడంకజేయగా జాలు నాదు
బాణములోపిల్లల కుసుమ బాధమయ్యె
గాన నాపుత్రులగుట ని క్కంబువీరు
బయలుపడి కౌగలింప భా వ్యంబుకాదు.

వైపెచ్చు మహాస్త్రమును బ్రయోగింపుమని హెచ్చరించుచున్నారు. అట్లు సేయుటకు మనసొప్పదు. అక్కటా! ఏమి సేయుదును. అయిన ని మహాస్త్రము విడచెదను. (బాణమును విడచును.)

కుశు—తమ్ముడా! యీ మహారాజు ప్రేమ లతాబద్ధుడై మనల నొప్పింపలేకున్నవాడు. నేనే యొక్క మహాస్త్రమును బ్రయోగించి మూర్ఛపుచ్చెదను. (బాణమును సంధించి) ఓ మహారాజ! రామచంద్రా! మీతల్లి నీరపతివ్రత యని లోకము పొగడవలెనని కదా! నన్నింతకుమున్ను పల్కితివి. ఇదిగో యిపుడు నాతల్లియొక్క పతివ్రతామాహాత్మ్యము నొక్కబాణమును బ్రయోగించి నీకు జూపెదనుగాక!

గీ. నాజనని సాధ్వియగునేని ¦ నాశరంబు
శ్రీరఘూత్తము మూర్ఛిల్ల ¦ జేయుగాత!

వాల్మీకి—(ప్రవేశించి) ఆ తాళుము. తాళుము. (కుశుని చేయి పట్టుకొని)

గీ. ఓ కుశకుమార! నీకిది ¦ యుచితమగునె
రాముపైన ప్రతిహతశ ¦ రంబుసేయ.

కుశు—తాతా! నమస్కారము.

రాము—మహాత్మా! అభివాదనము.

వాల్మీ—రామచంద్ర!

క. ఈపిల్లలు నీపిల్లలు
కోపింపదగునె! నీకు ¦ గొమరుల మీదన్

కుశలవులార!

యీపురుషుడు మీపితరుడు
చాపంబెత్తుటలు తగునె ¦ జనకునిమీదన్.

వత్సలార! రామచంద్రునకు నమస్కరింపుడు.

కుశులవు—జనకా! వందనములు.

రాము—వత్సలార! చిరంజీవులై కీర్తికాములై వర్ధిల్లుడు.

వాల్మీ—రామచంద్ర!

గీ. తులవలాడినట్టి ¦ పలుగుమాటలచేత
భువనమాత సీత ¦ బుణ్యచరిత
నడవులందు విడువ ¦ నర్హమె రఘురామ
యేలుకొనుము పెంచి ¦ యింతవరకు.

(తెరలో) ఓహో! రామచంద్ర! నీభార్య జానకియెడ యేదోషమును లేదు. ఆమె మహాపతివ్రత. తొల్లి నీవు శరణార్థిని యైన భృగుపత్నిని వధించుటచే సతీవియోగదుఃఖ మనుభవించుమని

భృగుమహర్షి శాపకారణముచే నీకీభార్యావియోగదుఃఖము సంభవించినది. కావున జానకి నేలుకొనుము.

వాల్మీ—ఎల్లదే వింటివికదా! గగనవాణి యెట్లు సాక్ష్యమిచ్చినదో! అమ్మాయి జానకీ! యిటువచ్చి నీనాథునకు నమస్కరింపుము.

సీత—(ప్రవేశించి) ప్రాణేశ్వర! నమస్కారము.

రాము—భద్రములు కలుగుగాక! ప్రాచేతసమునీంద్ర! యీ తమాశ్రమున లోకమున నపయశము తొలగినదని నమ్మజాల. పౌరజానపదుల సమక్షమున మరల శపథము జేయించిన బాగుండును.

సీత—హా రామచంద్ర!

గీ. లంకలో నగ్నిబడ నిష్క ళంకసీత
యనుచు ననుగొని హుతవహుం డరుగుదెంచి
యేలుకొమ్మని యొసగడే యెల్లసురలు
గురియరే హర్ష మొందుచు విరులవాన ?

అయినను నామీదింకను లోకమునకు విశ్వాసము లేదందురేని యిదే శపథోక్తి నాలింపుడు. ఓ సకల దేవతలార! ఓ పంచభూతములార! గ్రహములార! నేను నిజముగ పతివ్రతనైతినేని నామాట చెల్లింపుడు. లేకున్న నన్ను దగ్ధముసేయుడు. ఓ వసుంధరా దేవి!

గీ. ఏమిదోషంబు నెఱుగని దాననేని
నామనంబున ననిశంబు రామభక్తి
గలిగియుండితినేని యో కన్నతల్లి!
నన్ను నీలోనికి గొను మన్ననమున.

(పెద్ద చప్పుడుతో భూమిపగిలి సీత అంతరించును.)

రాము—హా ప్రాణేశ్వరీ! (మూర్ఛిల్లును.)

కుశ&లవు—హా తల్లీ! (మూర్ఛిల్లుదు.)

వాల్మీ—ఆహా! ఎట్టి అద్భుతము. రామచంద్ర! లెమ్ము.

లెమ్ము. వత్సలారా! లెండు లెండు.

రాము — హా మనోహారిణీ! రామమయజీవితా సీతా!

సీ. బాహుబలంబున భవుని కోదండంబు
విరచుటయెల్ల నీ కొరకుగాదె
కపిరాజుతో జెలిమి గావించుకొన్నది
కువలయనేత్రి నీ కొరకుగాదె
చెట్టుచాటునను బొంచి కపీంద్రువాలిని
గోలగూల్చుటయు నీ కొరకుగాదె
కడలి క్షోభింపగ గట్టుకట్టుటయెల్ల
సరసిజనేత్రి నీ కొరకుగాదె.

గీ. దశవదనుజంపి బ్రహ్మహత్యకునుసిద్ధ
పడుట నీకొరకగుగాదె! పుడమిపట్టి
యీ కృతులనెల్ల దలపక యేనొచిన్న
తప్పుచేసితినని బాయ దగునె! సీతా.

అయ్యో యీ వియోగ వైక్లబ్యము నే నెట్లు భరింపగలను. (ఆకసమువంక జూచి) ఆ యేమి! యింకను నాభార్యను నాకనుల బెట్టుకున్నది కదా! యీ వసుంధర! కాని సముద్రబంధనముజేసి రావణాదుల సంహరించిన నాకేది దుర్ఘటమో చూచెదనుగాక!

ఉ. నాదగు భాగ్యలక్ష్మిని సనంతగుణాలయ సీతదెచ్చి మ
ర్యాదగ ధాత్రి నాపదమునందు సమర్పణసేయకున్న గ్రి
వ్యాదకులంబు మాడ్చినక్రియన్ నిశితాశుగ పంక్తిగాల్చి, నే
బూదినొనర్తు నీభువనముల్ వడి తల్లడమొందు నట్లుగాన్.

బాణము నెక్కువెట్టెను.

[బ్రహ్మ యీశ్వరుడు ప్రవేశించెదరు.]

యీశ్వ — రామచంద్రా! శాంతింపుము శాంతింపుము. అల్ల దే

వసుంధరాదేవి నీభార్యను సీతనుదెచ్చి సమర్పించుచున్నది.

(సీత గారల బైటకువచ్చును.)

బ్రహ్మ—రామచంద్రా! నీవు నారాయణాంశ సంభూతుడవు. యీసీత భువనపావని లక్ష్మి నీవు తొల్లి భృగుపత్నిని వధించుటచే మీకిరువురకు నీవియోగము సంప్రాప్తమైనది అందులకు గారణమై యీ యపవాద పొడమినది కాని యీమె యెడల నేదోషమును లేని, యేలుకొనుము.

రాము—ఓహర బ్రహ్మలారా! వందనములు సేయుచున్నాడను. దేవీ! జానకీ నీశోకమును మానుము. దివ్యుల యనుమతిని స్వీకరించితిని.

సీత—మహాప్రసాదము. (నమస్కరించును.)

కుశ&లవు—జనకా! అభివందనము లాచరించుచున్నాము. దివ్యులార! నమస్కారములు.

రాము—వత్సలార! రవికుల పరాక్రమము నిల్పిన మీరు చిరంజీవులై వర్ధిల్లుదురుగాక.

యీశ్వ—రామచంద్రా! నీకింక నేమి కావలయును.

రాము—మహాత్ములార! మీకృపవలన ధరిత్రిమీద నపవాద తొలంగిననాభార్యను నాపుత్రులనుచేకొనగల్గితిని. అయిన నిట్లగుగాక!

గీ. లేమలపవాద లేశంబు లేకయుండ
క్షితి బతివ్రతవాచను చెలగుగాత
సత్కవి విధేయ మాణిక్య శర్మకృతులు
విపుల ధర్మాంచితంబులై వెలయుగాక

ఇది శ్రీకాశ్యపసగోత్ర సంభవ నారసింహార్య తనూభవ నర్సమాంబా
గర్భశుక్తిముక్తాఫల కాశీచయనుల రామకవి గురుకరు
ణాలబ్ధ సాహిత్యమాణిక్యశర్మ ప్రణీతంబైన
లవకుశ నాటకము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ

కుశలవలోని సాంగ్సు.

(1) సాంగు—సీతారాముల ప్రణయవాదము. భైరవి॥ ఏక॥

రాము—ఇంతకే యింతకోపమటే
కాంతరో యేలుకోరాదటే॥ ఇంత॥

సీత— చాలుచాలింక మీస్నేహము రామ
చంద్ర! తెల్లమయ్యెగా॥ చాలు॥

రాము—మాటలలో నుప। మానించినందుకే
బోటీ కోపాగింపబోలూనె యేలు॥ యింత॥

సీత— తలపరానట్టి ఆ। దశకంఠుని పేరు
తలచి నన్నుడికింప। దగునే నాథా! చాలు॥

రాము—సకియ! ఎట్లో నోరు। జారితి క్షమియింపు
గికురింపకే నాదు। కేల్గొని యేలు॥ యింతకేయింత॥

(2) సాంగు—రాముడు సీతాపవాదకై తపియించుట.

వసంతరాగము, రూపకము.

1. కాలగతివక్రమై। క్రాలదాటగనౌనె॥ కాల॥
యేలీలసహియింతు। నీవియోగభరంబు॥ కాల॥

2. సురలు పూవులవాన। గురియ నగ్నినిజోచ్చి
పరిశుద్ధిగనినట్టి భవ్యాత్మ సీతకును
ధరణిలో నపవాద దారసిల్లగ నన్య
తరుణుల కికేదారి। దైవమా నేడు॥ కాల॥

3. కలుషాత్మురాలనుచు నిలలోన నపవాద
మలయ నేనెల్లలవలయు నీజానకిని
కలుషంబడగుదాక। గానలకుబంపింతు
కటకటావిరహాగ్ని। గనలిచావనొకో॥ కాల॥

(3) సాంగు—లక్ష్మణుడు రాముని విచారకారణ మడుగుట.

శహనా, ఆట.

లక్ష్మ— అన్నా విన్నదనమదేలయన్నా । తెల్పుమన్నా
అఖిలదనుజ విరామ గుణసంపన్నా.

రాము—జనకసుత రావ । ముని సన్నిధిని బెక్కు-
దినములు వసియించెనంట । అందున పాపియంట
విడువక యేలితినంట కీర్తికిభంగమంట
నేనెట్లుసైచెద నీవెనుమంట । యేమియునుదోచక యె పిలిచితి॥
అయ్యా యేమాని చెప్పుదునయ్యా । వినుమయ్యా
గిరిశిఖరమూడి తలపైబడెనయ్యా॥

లక్ష్మ— అనలమున్ద్రోసి పరిశుద్ధ । యనిపింపలేదా!
సురలుపొగడలేదా! సుమములుగురియలేదా!
దిక్కులుపొగడలేదా! పలుగులువినగలేదా
కూళపలుకులుధర్మవాక్కులె॥అన్నా॥

(4) సాంగు— లక్ష్మణుడు సీతను విడువలేననుట డైలాగు

నవరోజు, ఆది.

లక్ష్మ—విడువాజాలా । పుడమిాపట్టీ
అడవులందూ । అన్నా వినుమా॥ విడు॥

రాము—తమ్ముడా శో । కమ్మామాను
కొమ్మావిడచీ । రమ్మా వేగా॥ తమ్మా॥

లక్ష్మ—పూతాచరితా । సీతావిడువా
ఖ్యాతియేనా ! భూతాలేశా॥ విడు॥

రాము—అపవాదామూ । అడగుదాకా
తప్పాదయ్యా । తరుణిన్ విడువా॥ తమ్మా॥

(5) సాంగు—సీతను విడుచుటకై లక్ష్మణుడు తపించుట.

పీలురాగము, రూపకము.

1. అకట లోకమాత సీత। నడవినెట్లు విడచువాడ
అయ్యో నాప్రారబ్ధమెు। అవనిజాతపావమో॥ అక॥

2. పాడులోక మూడుకూతల। పాడిచేసిపుణ్యచరిత
కీడెంచక నడవుల విడ। నాడ నన్నుబంపుచుండె॥ అక॥

3. రావణుచే జావకుండ। జీవించితి నిందుకొరకె
దైవమా యీలోకమాత। దారుణగతి శిక్షింతునె॥ అక॥

(6) సాంగు—సీత లక్ష్మణుని విచారకార్యణమడుగుట దైలాగు.

కాంభోజిరాగము, ఆట.

సీత—అన్నా లక్ష్మణ! యిదియేమన్నా!
చింతిల్లెద। వన్నా సంగతిదెల్పుమా!
అదియేమోకాని బ। యలుదేరినది మొద
లపశకునము లేయయ్యో। గుండెలుద్రవయ్యో॥
చయ్యనన్ రథశీలవిరిగెను సత్పథంబాపురులుకొలిస్సారు
నెయ్యమింతయు దోపదక్కట। నీమోగమునందేమి పాపమెు॥
అన్నా॥

లక్ష్మ—ప్రారబ్ధకర్మతప్పగనేరితరమని। భావమందున నెంచితిదక్కెంచితి॥
అంచితమ్ముగజీవకోటిక్రప। పంచసౌఖ్యమె నిత్యమని భా
వించి రాగలకష్టములమది। నెంచకుందురుతల్లి! యజ్ఞత॥ ప్రా॥

(7) సాంగు—సీత నిజాపవాదనుగురించి లక్ష్మణునితో జెప్పుట.

భైరవిరాగము, త్రిపుట.

1. ఎరుగవేలక్ష్మణా। నావృత్తాంతమెల్ల॥ మెరు॥
మెరుగాదే యీలోకామెల్ల। సురులువొగడ శిఖిజొచ్చువెల్లను
నాడు॥ మెరు॥

2. సీతచే పవిత్రుడానైతినని యా। పీతిహోత్రుడె పల్కా-లేదే॥
పాతకీనంచు బల్గూలాడ। సీతియేసన్విడనాడావనములను॥ యెరు

(8) సాంగు—సీత లక్ష్మణుని విడచిపొమ్మనుట ఝైలాగు.

సీత—నాతండ్రిలక్ష్మణ! న్యావాతయిటులుండె
నీ వేమిచేసెద। విక విడచిపొమ్మా॥ నా॥
లక్ష్మ—అమ్మరోనిన్ను నీ। యడవిపాలొనరించి
యెమ్మొయిబోవుదు। నెంతపాపుడనో॥ అమ్మ॥
సీత—రామాజ్ఞమీరాగా। రాదూకదాయన్నా
నావిూద దయయుంచి। ననుదలపుమయ్యా॥ నా॥
లక్ష్మ—తల్లిరోయపవాద। తలగి పుత్రునిగని
వల్ల భుడరి సౌఖ్యపడెదవోయమ్మా॥ అమ్మ॥

(9) సాంగు—సీతయడవిలో విలపించుట- హిందుస్తానీతోడి.

1. హావనదేవతలార। ఆదరింపరా॥ హావ॥
ఆరడిపాలయి। ఆవిభుచే విడి
ఘోరవిపినముల గుమ్మరుచుంటిని॥ హావన దేవత
2. మును నేచేసిన। ఘనపాపంబున
ప్రాణసమానుని బతినెడబాసితి॥ హావన॥
3. క్రూరమృగములార। గొబ్బున నన్మ్రింగి
నాపరితాపము బాపరేమీరు॥ హావన॥

(10) సాంగ్సు—రాముడు సీతకై శోకించుట
యమునాకళ్యాణి రూపకము.

1. ఎంతటిపాపుడనైతిని। యింతిబాసితి అపయశముస॥ నెంత॥
కాంత సీతగఘనసీమ। నెంతని విలపించెనొకో॥ యెంత॥

2. మున్నే సతిపతుల బాపి । ముచ్చటించితో గర్వమునను॥ నెంత॥
పన్నుగ నిపుడట్టి దుర్గతి । ప్రాప్తమయ్యె ద్రోయనగునె॥ నెంత॥
3. రాముడు కఠినుండటంచు । రవ్వచేసితో జానకి
ఆమెయిగప్పింప లేక । అసులవిడచితో దిక్కు లేక॥ నెంత॥

(11) సాంగు—సీతవాల్మీకాశ్రమమున ఆత్మగతవిచారము.

బిళహరి రాగము, రూపకము.

1. దైవమ! నాకీయెడ నే । దారిచూపదలచినావో
దైవమా॥ దైవమా॥
కడతునె నేనెన్నడైన । గాంతుని విరహాగ్నిశిఖల
బుడుతలతో నారాముని । పొంత జేరి సుఖియింతునె॥ దైవ॥
2. ఎట్టిదో వాల్మీకికరుణ । నట్టడవిని బావకుండ
బట్టులగాంచితిని రాముని । చెట్టబట్ట జేయవే॥ దైవ॥
3. ఏనె మహాసాధ్వినేని । యీనిసుప్రలప్రాపుచేత
మానితనై యపయశంబు । మాసి పతిని జేరుదాన॥ దైవ॥

(12) సాంగు—లవుడు సీతతో విచారమేమనుట.

హాటాణా రాగము, రూపకము.

లవు—

1. మదివిచారమేమమ్మా । మానకె తెల్పుగదమ్మా॥ మది॥
యెదిదుర్ఘటకార్యమైన । నిపుడే నేనొనరించెద॥ మది॥
2. భువనమ్ములను జయించియొ । దివిదోచియొ దేనినైన
శ్రమయనకను దెచ్చి కోర్కె । సఫలముగా జేతునమ్మ॥ మది॥
3. భువనంబుల గెల్వజాలు । పుత్రులమిద్దర ముండగ
అవిరళచింతాబ్ధిమున్గ । నర్హమె! వినుపింపుమమ్మ॥ మది॥

(13) సాంగు—లవుడు సీతతో రాముని జెయించుటతని పలుకుట.

సురట, రూపకము.

లవు—1. ఇంతమాత్రమునకె నీమది । చింతనొందదగునెతల్లీ
వంతమానుము పైడితమ్ముల । నంతముగాదెచ్చియిచ్చెద॥ ఇంత॥

సీత—2. పలుకొక్కటియేచాలురా । పట్టీ వేయివరాలగు
అలఘుని రాముని నోర్వగ । హరిహరాదులకువశమే॥

లవు—3. ఎరుగవు నాశక్తి రాము । డెంత నాదు మ్రోలకలన
హరిహరులనుగూడిననే । నడచివైతురాముదృటిలో॥ ఇంత॥

సీత—4. నామాటలవినుమా రఘు । నాథునితో జలగాటమ!
యీమెయిత్వరపడియేగకు । వీరారామునితోడ ననిక॥

లవు—5. రాముని విక్రమము జనక । రాజతనయ కన్నిళ్ళచె
క్షీణించెను వానిగలిచి । చెచ్చెరకంజములదెత్తు॥ ఇంత॥

(14) సాంగు—రాముడు కుశలవులగాంచి తనలో-దర్బారు, ఆట.

1. దైవమా చేర్తువె! దరికినన్నెపుడైన॥ దైవమా॥
యిటువంటికొడుకుల । నెపుడైనగాంచెదనె
కటకట చూలాలిని । కానలపాల్జేసితి॥ దైవ॥

2. సుతుల వీరినిజూడ । జోద్యమదేమోకాని
మదిలోనదోచె నాకు । మూరులవలె నదేమొ॥ దైవ॥

3. అంతటిభాగ్యమున । కర్హుడానే రాముడు
హంతకుడనై సతి । నడవినిగల్పినాడ॥ దైవమా॥

(15) సాంగు—లవుడు గుర్రమునుజూచి- కాంభోజి, ఆట.

1. పట్టుడీ మఘఘోటకంబును గట్టుడీ నెచ్చెలులార॥ పట్టుడీ॥
రాముడే ముజ్జగంబులను ప । రాక్రముండట శౌర్యనిధియట
యీమహ[illegible]గాక వేగమ॥ పట్టుడి